సమావేశము - V
వాల్యూం - I
నెం. 1

వెల : రూ. 95-00
13 మార్చి, 2025
గురువారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా సమక్షంలో పెట్టే పత్రం :	...	1
సభా నాయకులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి. 2025, మార్చి 12వ తేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో గైకొన్న నిర్ణయాలపై నివేదిక ప్రతిని సభా సమక్షంలో పెడతారు.	...	1
2. సభా సమక్షంలోఉంచే పత్రాలు	...	1
3. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన	...	2

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – మొదటి రోజు)

గురువారం, మార్చి 13, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(The House met at 10-00 A.M. The Hon'ble Speaker in the Chair)

* * *

MR.SPEAKER:- All the papers are deemed to have been placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE :

"A copy of the Report on the 'Decisions of the Business Advisory Committee' taken at its meeting held on 12th March, 2025."

PAPERS LAID ON THE TABLE :

MR.SPEAKER:- All the papers listed in the Agenda are laid on the Table of the House.

1. A copy in each of the 5th, 6th and 7th Annual Reports & Accounts of the Telangana Drinking Water Supply Corporation Limited, for the Years ended 31st March, 2020, 31st March, 2021 and 31st March, 2022 respectively, as required under Section 394 (2) of the Companies Act, 2013.

2. A copy of the Gazette Notifications published in Extraordinary Gazette No.13, dated 21.02.2025 issued vide G.O.Ms.No.13, Panchayat Raj & Rural Development (MPP & ZPP Admn.) Department, dated 21.02.2025, as required under Section 294 (2) of the Telangana Panchayat Raj Act, 2018.

I have to acquaint the House that on 12th March, 2025 the Governor was pleased to Address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House.

I have to announce to the House that the amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature up to 11-00 A.M today i.e. on 13th March, 2025.

Now, I will take up Motion of Thanks on Address by the Governor. I request Sri Aadi Srinivas to propose the Motion of Thanks on Address by the Governor.

SRI AADI SRINIVAS (GOVERNMENT WHIP):- Speaker Sir, I beg to move:

That an Address be presented to the Governor are as follows:

"That the Members of Telangana Legislative Assembly assembled at this Fifth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Third Telangana Legislative Assembly on 12-03-2025."

MR.SPEAKER:- Motion moved. Now, I request Sri Vemula Veeresham to second the

Motion of Thanks on Address by the Governor moved by Sri Aadi Srinivas.

SRI VEMULA VEERESHAM:- Speaker Sir, I beg to second the Motion of Thanks on Address delivered by the Governor as proposed by Sri Aadi Srinivas.

MR.SPEAKER:- Motion moved. Now, discussion on the Motion of Thanks on Address by the Governor. I request Sri Aadi Srinivas to initiate discussion.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, గౌరవ తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు కూడా అవకాశం కల్పించినందుకు మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత 15 నెలలుగా గౌరవ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని గవర్నర్ గారు తన ప్రసంగంలో చక్కగా చెప్పినందుకు వారికి నా వైపు నుండి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో అడుగులు వేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసినప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పులతో ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప రాష్ట్రంగా మార్చినప్పటికీ, ఆరోజు తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో నియంతృత్వ పరిపాలన సాగించిన ఆపార్టీకి ప్రజలు తగిన సమయంలో సరైనటువంటి తీర్పునిచ్చారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ రాజ్యం వస్తోందని, పేదల ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వం వస్తోందన్న భావనతో ప్రజలిచ్చిన అవకాశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం కొలువుతీరింది.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన జరుగుతూ ఉంది. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తూ, ముందుకు వెళుతున్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఏ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతి నిత్యం 18 గంటలు కష్టపడుతూ ఈ ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్న తీరును మనందరం చూస్తున్నాము అధ్యక్షా.

ఈ 15 నెలల కాలంలో ఆర్థికంగా అనేక కష్టనష్టాలు కలిగినప్పటికీ ఈ గ్యారెంటీల అమలు కోసం అన్ని వర్గాల అభివృద్ధి సమ్మిళితం కోసం ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా మేము చేస్తున్న కృషి ఫలితంగా అభివృద్ధి వైపు తెలంగాణ అడుగులు వేస్తోంది. ఒక సాహసోపేత నిర్ణయం, ఒక చారిత్రాత్మక నిర్ణయం ఎవరి ఊహకు అందని అంశంలో గౌరవనీయులు లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీగారు ఈ దేశంలో కులగణన జరిగితీరాల్సిందే, ఎవరి వాటా ఎంతో తేలాల్సిందే, వారికంతా ఈరోజు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో వారి వాటాను వారికి అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఇదే సభలో తెలంగాణలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గారి ద్వారా బీసీ కులగణనకు తీర్మానం ప్రవేశపెట్టి సుమారు ఒక లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులతో శాస్త్రీయ పద్ధతుల్లో కులగణన జరిపిన తీరు ఆదర్శనీయమై, ఈ దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచింది.

ఈ దేశంలో 2011లో దేశ జనాభా లెక్కించిన తదుపరి, దేశ జనాభా లెక్కల్లోకి రాని సందర్భంలో 2020లో కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల సర్వే జరిపినప్పుడు, తెలంగాణలో జరిపిన బీసీ కులగణనకు సంబంధించిన దానిని మోడల్‌గా తీసుకొని దేశ వ్యాప్తంగా కులగణన చేయవలసిన అవసరం ఉందన్న విషయాన్ని ఈ సందర్భంలో చెప్తున్నాను. ఈనాడు క్యాబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో కూడా చర్చకు తీసుకొని వచ్చి, ఆనాడు ఎన్నికల కంటే ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాతం ఇస్తామన్న మాటకు అనుగుణంగా రాజకీయ, విద్య, ఉద్యోగపరంగా 42 శాతం బీసీలకు ఇవ్వాలని చెప్పి ఒక సాహసోపేత నిర్ణయం, ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ముందుకు పోతున్న అంశాన్ని ఈ సందర్భాన్ని ఇక్కడ చెప్పడానికి గర్వపడుతున్నాము.

ఈరోజు ఈ అంశంలో కూడా కొన్ని విమర్శలు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు లెక్క ఎక్కడ కూడా పక్కాగా లేని సందర్భంలో బీసీల కులగణన ద్వారా 56.33 శాతం ఈరోజు

లెక్క తేలిన సందర్భంలో దానికి అనుగుణంగా భవిష్యత్తులో ఆ వర్గాల వారికి ప్రభుత్వ పక్షాన వచ్చేటటువంటి రాయితీల్లో, వచ్చేటటువంటి ఉపాధి, న్యాయం చేసే కార్యక్రమాలకు సహకారం అందించాల్సింది పోయి ప్రతిపక్షపార్టీలైన బీఆర్ఎస్, బీజేపి వారు అక్కడక్కడ విమర్శించిన తీరును సరికాదన్న మాటను తెలియజేస్తున్నాను.

ఒకవైపు బీసీ కులగణన జరుపుతున్న సందర్భంలో బాధ్యత గల ప్రతిపక్ష నేత కేసీఆర్‌గారు, ఈ సభలో ప్రతి నిత్యం మాట్లాడే పెద్దలు హరీష్‌రావు గారు, కేటీఆర్‌గారు బీసీ కులగణనలో పాల్గొనకపోవడాన్ని ఏం అనాలి అధ్యక్షా? ఈరోజు బలహీన వర్గాలవారు అంటే ఇంత చిన్నచూపా అని అడుగుతున్నాను. ఒకవైపు బీసీ కులగణన సర్వే జరుగుతున్నప్పుడు వారు దానిలో చేరి, వారి వివరాలు తెలిపి ఊతం ఇవ్వవలసిన వీరు అందులో పాల్గొనకుండా ప్రతి నిత్యం విమర్శలు చేస్తూ, ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని బద్నాం చేసే కార్యక్రమాల్ని చేస్తున్నారు. ఇది సరికాదన్న మాటను అనేక సందర్భాల్లో చెప్పాము.

ఈ సభ ద్వారా ఈ కులగణన జరగడం అనేది చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయం అని, బలహీన వర్గాల వారందరూ కూడా ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న అంశంలో తెలంగాణలో వచ్చి దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా మారడం మా అదృష్టంగా భావిస్తున్నాము అధ్యక్షా.

10.10 ఉ. అదేవిధంగా మేము చిత్తశుద్ధితో ఇవ్వాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్‌ను బీజేపీకి సంబంధించిన మిత్రులు కేంద్ర ప్రభుత్వంను ఒప్పించి మెప్పించి సహకారం అందించి 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని తమ ద్వారా తెలుపుతున్నాను. బలహీన వర్గాల వారికి అన్ని విధాలుగా న్యాయం జరగాలని ఈ ప్రభుత్వం ముందుకెళు తోంది. ఈ సందర్భంగా బలహీన వర్గాల వారికి సంబంధించిన వాడిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సర్వదా రుణపడి ఉంటామనే మాటను ఈ సందర్భంగా తమ ద్వారా తెలుపుతూ, రెండోసారి సర్వే 10 రోజులపాటు నిర్వహించి మరొక్కసారి అవకాశం ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉంది. లోక్‌సభలో రాహుల్ గాంధీ గారు.. తెలంగాణలో బీసీ కులగణన జరిగింది, ఇంచుమించు 90 శాతం వరకు పూర్తయింది, దాదాపు 85 శాతం వరకు వచ్చినట్లు తేలిందన్నారు. ఈ విధంగా ముందుకెళు తుంటే ఈ ప్రభుత్వాన్ని అభినందించకుండా విమర్శలు చేస్తున్న వారికి ప్రభుత్వాన్ని అభినందించాలని నేను సూచిస్తున్నాను. బలహీన వర్గాలకు మేలు చేసే కార్యక్రమాన్ని స్వాగతిద్దాము. బీసీ కులగణనకు సంబంధించిన విషయాన్ని అందరం కలిసి భవిష్యత్తులో ఆయా వర్గాలకు ప్రభుత్వ పక్షాన ఇచ్చేటువంటి రాయితీ ఫలాలు అందే విధంగా కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగంలో ఒక్కొక్క అంశం గురించి చెబుతున్నపుడు వ్యవసాయానికి సంబంధించి అంశం గురించి చెప్పడం జరిగింది. ఈ రోజు రైతు అనబడే వారు రాజుగా ఉండాలని, రైతు అనబడే వారు పై చేయిగా ఉండాలని, రైతుకి అన్ని రకాలుగా చేయూతనివ్వాలి, ఈ దేశానికి, ప్రపంచానికి పట్టెడు అన్నం పెట్టే రైతును రాజుగా చూడాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు కొరకు అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్తు ఇవ్వాలని ఈ రోజు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్తుని ప్రారంభం చేసింది. అంతేగాకుండా రైతు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో మహిళా తల్లులను లక్షాధికారులుగా మార్చాలనే ఉద్దేశంతో ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ముందుకు తీసుకెళ్ళడం జరుగుతోంది. ఆనాడు జలయజ్ఞం ప్రాజెక్టును ప్రారంభం చేసింది కూడా మీ అందరికి తెలుసు. రైతులకు సంబంధించి మేలైన కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకున్న అంశాలపై నిన్న గవర్నర్ గారు ప్రసంగించినందుకు వారికి తమ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత ప్రభుత్వం వారు కేవలం రైతుబంధు మాత్రమే ఇచ్చి, రైతులకు అన్ని బంద్ చేశారు. గతంలో సబ్సిడీలు, పనిముట్లు ఇతరత్రా వంటివి ఇస్తే వాటన్నింటినీ ఇవ్వకుండా కేవలం రైతుబంధు మాత్రమే ఇచ్చేవారు. గతంలో ఏ రోగం వచ్చినా కూడా జిందాతిలిస్మాత్ ఇచ్చేవారు. ఈ విధంగా గత ప్రభుత్వం వారు రైతుబంధు మాత్రమే ఇచ్చి మిగతా విషయంలో ఆదుకునే ప్రయత్నం చేయలేదనే అంశాన్ని గమనించాలని తమద్వారా కోరుతున్నాను.

ఈనాడు ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల కోసం అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. 25 లక్షల పైచిలుకు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్న వారికి దాదాపు రూ. 21 వేల కోట్లు రైతురుణ మాఫీ చేసి రైతులను ఆదుకోవడం జరిగింది. గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 2014-18 వరకు లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ అని చెప్పి పావలా, పావలా, పావలా .. అవి వడ్డీకే సరిపోయిన సందర్భం ఉంది. మరొకసారి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు 2018లో ఆనాడు లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ ఏదని అంటే, కేవలం రూ. 11 వేల కోట్లు విడుదల చేస్తే అందులో వడ్డీకే రూ. 8 వేల కోట్లు వెళ్ళింది. రూ. 4 వేల కోట్లు మాత్రమే రైతులకు అందిన సందర్భమని తెలుపుతున్నాను. కానీ, ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2 లక్షల వరకు రుణం తీసుకున్న వారికి దాదాపు రూ. 21 వేల కోట్లు రైతురుణ మాఫీ చేసి, కొత్తగా తిరిగి రుణం పొందేటువంటి అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఆనాడు మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రుణమాఫీ చేసి వారి పాస్ పుస్తకాలు రైతుల చేతికి రావడం జరిగింది. మళ్ళీ ఇప్పుడే రేవంత్ రెడ్డి గారి సర్కార్‌లో, ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు పాస్ పుస్తకాలు తిరిగివచ్చి కొత్తగా రుణం పొందారు. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు చేయూతనిచ్చే కార్యక్రమం, నాణ్యమైన విత్తనాలు అందించే కార్యక్రమంతోపాటు వాళ్ళు పండించిన వరి పంటను కానీ, ఇతర పంటలను కానీ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసే కార్యక్రమం. గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల సంచికీ 3 నుంచి 4 కిలోలు అధికంగా జోకిన సందర్భం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అధిక తూకం 40 కిలోల సంచికి 4 కిలోకు జోకి అదనంగా రైతులకు నష్టం జరిగిన సందర్భం అయితే గౌరవ ముఖ్యమంత్రి గారు పదవి బాధ్యతలు స్వీకరించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తప్ప, తాలు పేరిట జోకే సవాలు లేకుండా రైతుకు న్యాయం చేసే సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను.

గతంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మధ్యలో వదిలేశారు. లక్ష కోట్లతో కట్టిన కార్యక్రమం ఈరోజు కమీషన్‌తో బలైన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ రోజు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అంశాలు ఒకటి రెండు కాదు, అనేకం. రైతులు వ్యతిరేకంగా ఉన్న సందర్భం. ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమిలేని రైతు కూలీలకు కూడా రూ. 12,000 ఇవ్వాలని, అంటే అటు రైతుల సంక్షేమం, ఇటు కూలీల సంక్షేమం చూడాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్న తరుణంలో రైతుకు సాగునీరు అందించాలని అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకుపోతునప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే అనేక ప్రాజెక్టులు కూడా శరవేగంగా ముందుకు పోతున్నాయి. ఉదాహరణకు నా వేములవాడ నియోజకవర్గం లోనే పడావుపడ్డ సాగునీటి రంగాన్ని మళ్ళీ కొత్త పుంతలు తొక్కించే విధంగా ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు, పెద్దలు శ్రీధర్ బాబు గారి తండ్రి గారు, అజాత శత్రువుగా ఉన్న శ్రీపాద రావు గారి పేరు మీద శ్రీపాద సాగర్ ప్రాజెక్టును నిర్మాణం చేసుకొని, రూ. 1,735కోట్లను 2005వసంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మంజూరు చేస్తే, నా నియోజకవర్గంలో ఒక్క ప్రాజెక్టు కూడా..., 2009 కంటే ముందు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అయిన ప్రాజెక్టులు తప్ప, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక ప్రాజెక్ట్ కూడా కాలేదు. మా ప్రభుత్వం వచ్చిన 14 మాసాల్లో మరిపల్లి రిజర్వాయర్ గానీ, మాదగ్గర కలిగోడు సూరం ప్రాజెక్టు గానీ, లచ్చంపేట తండ దగ్గర కాలువల పనులు గానీ... అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇరిగేషన్ పనులు వేగవంత మవుతున్నాయని చెప్పడం కోసం ఒక ఉదాహరణగా ప్రయత్నం చేస్తున్నాను. అదే విధంగా సన్న ఒడ్లు పండించేవారికి ఈ ఏడాది నుండి రూ.500 బోనస్‌గా ఇస్తున్నాము. దాదాపు రూ. 1206 కోట్లు రైతుల ఖాతాలో వేయడం జరిగింది. బీఆర్ఎస్ సర్కార్ ఏనాడు కూడా బోనస్ గురించి ఆలోచించిన సందర్భం లేదు. కనీసం మద్దతు ధర కూడా ఇవ్వలేకపోయిందనే విషయాన్ని కూడా గమనించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ రోజు రైతు వేదికల ద్వారా నిరుపేదలు వ్యవసాయ అధికారులతో మాట్లాడడం కోసం వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, అధునాతన పద్ధతిలో వ్యవసాయం చేయడం కోసం కార్యక్రమాన్ని తమ

ద్వారా గుర్తుచేస్తున్నాను. వ్యవసాయ రంగాన్ని పటిష్ఠపరచడానికి ఈ రోజు ఒక కమిషన్‌ను వేయడం జరిగింది. కోదండరెడ్డి గారు రైతు కోసం అనేక ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తించి, వారి ఆధ్వర్యంలో ఒక కమిషన్‌ను వేయడం జరిగింది. రైతులపట్ల ఉన్నటువంటి చిత్తశుద్ధి, రైతు కమిషన్ ద్వారా రైతుకు న్యాయం చేసే కార్యక్రమాన్ని కూడా ఈ సభ ద్వారా గుర్తుచేస్తున్నాను. నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు అద్దంపట్టేలా వారు మాట్లాడిన మాటలు...., ఈ రోజు సంక్షేమ కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు ఆ సంక్షేమ కార్యక్రమానికి కట్టుబడి అమలు చేస్తూ ముందుకు పోతున్న తీరును కూడా ఈరోజు కళ్ళకు కట్టినట్టు వారు చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు రోజులకే ఈ ప్రభుత్వం కూలి పోవాలని చూసిన వారు వారైతే, ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన మూడు రోజుల్లో మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఆడతల్లులు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించాలని ఈ పథకాన్ని అమలు చేసి 15 మాసాలు అవుతున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ఇంకా ఇన్ని రోజులు ఉందా, మూడు రోజులకే కూలగొడదామని అనుకుంటే మూడు నెలలు, ఆరు నెలలు 15 నెలలై ఇంకా బలపడుతోంది. ప్రజాబాహుళ్యం లోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వెళ్ళి ప్రజల ప్రేమాభిమానాలు చూస్తున్న ఉద్దేశంతో..., ఈరోజు అక్కడక్కడ విమర్శలు చేస్తున్నారు తప్ప, అది ఈర్ష భావంతో కూడిన విమర్శ తప్పితే.., ఈ రోజు మా ముఖ్యమంత్రి గారిపై వ్యక్తిగత కోపంతో విమర్శ తప్ప మరొకటి కాదని, మేము అధికారంలోకి వచ్చిన 3 రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే, నిన్నటి వరకు గవర్నర్ గారి ప్రసంగం వరకు చూసినట్లైతే, 149.63 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయి. మహిళలకు సంబంధించి ఈరోజు 149.63 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయంటే, ఇది మామూలు అంశం కాదు. ఆడతల్లులకు మనం ఇచ్చిన గౌరవం.., ఈ రోజు దీనితో ఆడపిల్లలకు ఆదా అయిన డబ్బు రూ.5005.95 కోట్లు. అదే విధంగా ఆర్టీసీని సంరక్షించుకున్న వారమయ్యాము. ఇది ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. ఆడతల్లులకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా అనేక దేవాలయాలకు వెళ్ళినా, రాత్రి సమయంలో బిడ్డ దగ్గరికి వెళ్ళానుకున్నా, లేకపోతే కొడుకు హైదరాబాద్‌లో చదువుకుంటున్నాడు వెళ్ళానుకున్నా బయలుదేరి వెళ్ళగలుగుతున్నారు. దీని వల్ల చిరువ్యాపారులు కూడా ఈ రోజు ఆర్థికంగా దేవాలయాల దగ్గర ఉన్న బిజినెస్ కూడా పెరుగుతోంది.

10.20 ఉ. దీని వల్ల దేవాలయాల వద్ద బిజినెస్ కూడా పెరిగి లాభ పడుతున్నారు. అదే విధంగా, ఇందిరా మహిళా శక్తి కమిషన్ ద్వారా కూడా ఈ రోజు..., ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళా తల్లులను లక్షాధికారులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోయాము. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే సంకల్పంతో మొదటి సంవత్సరం బడ్జెట్‌లో రూ. 20వేల కోట్లు పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ లింకేజ్ ద్వారా, శ్రీనిధి ద్వారా మహిళా తల్లులకు ఇచ్చే కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రూ.20వేల కోట్లు కాదు ఇంకా అదనంగా రూ.1000 కోట్లు ఇప్పించి 21వేల కోట్ల రూపాయలతో మహిళా తల్లులు భవిష్యత్తులో ఇంకా వ్యాపార పరంగా ముందుకు పోవడానికి మండల కేంద్రాల్లో రైస్ మిల్లులను ఏర్పాటు చేయడానికి అవకాశమిస్తామని ఉప ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

ఇంచుమించు వెయ్యి బస్సులకు మహిళా తల్లులను ఓనర్లను చేసి ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నం చేస్తామని ఆ సభ ద్వారా చెప్పిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. దానితోపాటు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నటువంటి వారి సేవలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రయత్నం చేసే కార్యక్రమం కూడా ఈ రోజు ఈ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా చెబుతున్నాను.

మరో పథకం గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్లు కాల్చుకునే వారికి ఇంటికి, గృహానికి సంబంధించి ఉచిత కరెంటును అందిస్తున్నాము. గ్రామాల్లో దాదాపు 95% నుండి 98% వరకు కరెంటు బిల్లు కట్టడం లేదు. గ్రామాల్లో దాదాపు 10 నుంచి 20 తేదీల్లో పంచాయతీలకు వెళ్ళి క్యూలో ఉండి కరెంటు బిల్లులు చెల్లించే స్థితి నుంచి వారి పేరు మీదే ఈ రోజు ప్రభుత్వం బిల్లు కట్టే గృహజ్యోతి కార్యక్రమం

బ్రహ్మాండంగా ముందుకు పోతుంది. ఈ మధ్య నా నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ప్రారంభించిన సిరిసిల్ల, అంబారిపేట్, సిరికొండ, మేడిపల్లి, చందుర్తి వంటి ప్రాంతాల్లో నా సొంత నియోజకవర్గం ఉదయగిరిలో తిరిగినప్పుడు మహిళా తల్లులు మాకు చాలా చాలా మేలు చేసిన పథకాల్లో గృహజ్యోతి కూడా ఉందని తెలిపారు. నెల కాగానే అప్పటి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచిన సందర్భం ఉంది. మీరేమో ఉచితంగా మా ఇంటికి కరెంటు ఇస్తున్నారు అని అన్నారు. రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చింది మనమే అధ్యక్షా. ఈ రోజు ఈ ప్రభుత్వం మళ్ళీ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కూడా ఇంటికి ఉచితంగా కరెంటు ఇచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్న మాట ఈ సందర్భంగా మీ ద్వారా ఈ ప్రజానికానికీ కూడా తెలియజేస్తున్నాను.

దానితోపాటు మహిళా తల్లులకు ప్రతి నిత్యం వాడే ఈ సిలిండర్ వ్యవస్థను కూడా తీసుకువచ్చింది మా కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరా గాంధీ గారు. ఆనాడు కట్టెల పొయ్యి మీద ఊదు గొట్టం ద్వారా ఏదైతే వంట చేస్తున్నప్పుడు టి.బి వచ్చి ఆనారోగ్యం పాలౌతున్నారని కట్టెల పొయ్యి పైన కాకుండా సిలిండర్ ద్వారానే మనం చేయాలని ఆనాడు సిలిండర్ వ్యవస్థను తీసుకువచ్చింది మా ఇందిరమ్మ. ఆ తల్లి పేరు మీద ఇందిరమ్మ రాజ్యం అంటున్నాము. అలాంటి ఆ సిలిండర్‌ని సబ్సిడీ ద్వారా రూ. 500 ఇచ్చే కార్యక్రమం ఇప్పటి వరకు ప్రతి నెల 433 కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద చెల్లిస్తున్న అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

దేశంలో పేదలకు ఉపయోగపడే ఏ కార్యక్రమాన్ని చూసుకున్నా ఆనాడు 'గరీభీ హటావో' నినాదం నుంచి 'కూడు, గూడు, గుడ్డ' నినాదం నుంచి ఈ రోజు బ్యాంకులను జాతీయకరణ చేయడం కానీ, రాజాభరణాలను రద్దు చేయడం కానీ పేదలకు పోడు భూములు పంపిణీ చేసే మేలైన కార్యక్రమం, ఇళ్ళు లేని వారికి ఇళ్లు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం .. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఏ సంక్షేమ కార్యక్రమమైనా అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అధ్యక్షా.

అదే విధంగా ఆరోగ్యశ్రీ అనే కార్యక్రమాన్ని కూడా పేద వాడికి ప్రాణాంతక వ్యాధి వస్తే, ఏదైనా పేద వాడికి ఒకవేళ యాక్సిడెంట్ జరిగి ఆసుపత్రికి పోతే అప్పులు చేసి ఆ వ్యాధిని నయం చేసుకునే పరిస్థితి ఉండేది. అప్పు పుట్టకపోతే మరణానికే దారి తీసే సందర్భంలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు.. బాగా గుర్తు అధ్యక్షా, 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' రెండు లక్షలకు తీసుకొనివచ్చాము. ఈ మధ్యలో దానికి సంబంధించి పది లక్షల వరకు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదలకు ఎక్కడ ఇబ్బంది వచ్చినా రాజీవ్ ఆరోగ్యశ్రీని పది లక్షలకు చేసుకున్నాము. అంతే కాకుండా ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి సిఎంఆర్ఎఫ్ గత ప్రభుత్వం ఆఖరి సంవత్సరం రూ. 400 కోట్లు పైచిలుకు వాళ్లు ఇస్తే, ఈ ప్రభుత్వం మొదటి సంవత్సరమే ఆరోగ్య శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ గారు రూ. 800 కోట్ల పైచిలుకు ముఖ్యమంత్రి గారి సహాయనిధి ద్వారా పేదలకు వైద్య సహాయాన్ని ఆపన్న హస్తంగా కాంగ్రెస్ అందించిన విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

విద్యా రంగానికి సంబంధించి.. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధీనంలో విద్యా శాఖ ఉన్న సందర్భంలో విద్యా శాఖలో కూడా సమూల మార్పులు తీసుకురావాలని, విద్యా రంగంలో పెను మార్పులు తీసుకురావాలని కార్పోరేట్ రంగంలో ఉన్న స్కూల్స్, కాలేజీలకు ధీటుగా మన స్కూల్స్ కూడా ఉండాలని ముందుకుపోతున్న పరిస్థితిని గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. గత పది సంవత్సరాల నుంచి అసలు గురుకులాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక వేళ గురుకులాలు మంజూరు చేసినా రెంటు భవనాల్లో ఉన్నాయే తప్ప సొంత భవనాలు కట్టాలనే ఆలోచనే లేదు అధ్యక్షా. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గురుకులాల్లో ఉన్నటువంటి డైట్, కాస్మెటిక్ ఛార్జీలు కానీ ఎవరి ఊహకు అందని విషయం అధ్యక్షా. పెరిగిపోతున్న నిత్యావసరాల దృష్ట్యా, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అక్కడ ఉన్న వారికి బిల్స్ పోవడం లేదని 40% డైట్ ఛార్జీలు, 200% కాస్మెటిక్ ఛార్జీలు పెంచడం జరిగింది అధ్యక్షా. ఈ హౌస్‌లో ఉన్న ఎమ్మెల్యేలందరూ, నాయకులందరూ కూడా ఒక్క రోజు గురుకులాలకు వెళ్ళి ఈ మెనూ, పెంచిన ఛార్జీలకు సంబంధించి చెబితే విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు అధ్యక్షా. మా బిడ్డలను ఈ ప్రభుత్వం తమ కన్న బిడ్డల్లా చూసుకుంటుంది, నాణ్యమైన భోజనం, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తూ ఈ రోజు గురుకులాలను పటిష్ఠం చేస్తుందని పేద ప్రజలకు సంబంధించిన ఆ కుటుంబాల వాళ్ళు, ప్రజలు అభినందిస్తున్నారు.

వేములవాడ, సిరిసిల్ల వంటి అనేక ప్రాంతాలకు వెళితే ప్రతి ఒక్కరు ఆనందభాష్పాలు రాల్చిన పేద కుటుంబాల తల్లిదండ్రులను మేము దగ్గరుండి చూశాము. ఈ విధంగా ఆలోచించి మన మూడు మాసాలకు సరిపడ ఏ ఏ రోజు ఏ నాణ్యమైన ఫుడ్ ఇవ్వాలనే చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లలకు సంబంధించి ఇంకా మరింత ముందుకు తీసుకుపోవాలని మూడు రోజుల క్రితమే గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కూడా మనకు చెప్పడం జరిగింది. ఈ రోజు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ను ముందుకు తీసుకుపోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీకి సంబంధించిన వారికి యాభై ఐదు నియోజకవర్గాల్లో అధ్యక్షా, ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూల్‌కు రెండువందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ సుమారు పదకొండు వేల కోట్ల రూపాయలతో మొదటి దశలో ఇరవై రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మాణం చేసే కార్యక్రమం చేస్తున్నాము. విద్యా వ్యవస్థలో ఒక విప్లవాన్ని తీసుకురాబోతున్నామని చెప్పడానికి మేము చేసే ప్రయత్నం, మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన, మా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆలోచన అని చెబుతున్నాను అధ్యక్షా.

అంతే కాకుండా ఈ రోజు మా ముఖ్యమంత్రి గారి కలల ప్రాజెక్టు అయిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ని తీసుకువస్తున్నాము. ఈ రోజు స్కిల్స్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీని తీసుకువచ్చి, గతంలో ఉన్న ఐటిఐల పేరును అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చి ఏటిసిని తీసుకొచ్చిన ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలు ఒక్కసారి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ గానీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ కానీ, ఏటీసీలు కానీ ఏదైతే ఉన్నదో వాటిని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నామని గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నాను.

అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడానికి అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద అనేక నిధులు కూడా వెచ్చిస్తున్నాను. ఒకవైపు స్పోర్ట్స్ యూనివర్శిటీ గానీ, స్కిల్స్ యూనివర్శిటీ కానీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను చేస్తూపోతే, దుబాయ్ కేంద్రంగా బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు విద్వేషపు వాట్సప్ యూనివర్శిటీని పెట్టి మా ప్రభుత్వాన్ని బద్నాం చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించండి. ఈ విష ప్రచారాన్ని ఆపాలని చేస్తున్న కార్యక్రమానికి వారంతా మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ అంశాలు కూడా చక్కగా గవర్నరు ప్రసంగంలో విద్యకు సంబంధించి విద్యా రంగంలో పెను మార్పులు తీసుకువస్తూ ముందుకు పోతున్న అంశాన్ని కూడా గవర్నరు గారు చక్కగా విడమర్చి చెప్పారు. గవర్నరు గారంటే గౌరవం లేదు అధ్యక్షా, స్పీకర్ గారి ఛైర్ అంటే గౌరవం లేదు అధ్యక్షా. నిన్నటి రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. చక్కటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తోందంటే, వారి ఇష్టానుసారంగా వారు మాట్లాడిన మాటలు కూడా మనం గమనించాము అధ్యక్షా. అంతే కాకుండా ఇంతకు ముందు మనం అనుకున్నట్లుగా 'నీళ్ళు, నిధులు, నియామకాలు' అని చెప్పి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల్లో కూడా ఉద్యోగ నియమాకాలకు సంబంధించి ఇతరత్రా పట్టించుకున్న పాపాన పోని సందర్భం అదైతే, ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంచుమించు అరవై వేలకు పైగా ఉద్యోగాలు కూడా... నిన్నటికి నిన్న రవీంద్రభారతిలో 1292 జూనియర్ లెక్చరర్సుకు, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ కూడా మనం ఉద్యోగాలు ఇచ్చిన సందర్భాన్ని కూడా గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. 'నీళ్ళు, నిధులు, నియామకాలు' అని చెప్పి అని అధికారంలోకి వచ్చి నేను అడుగుతున్నాను అధ్యక్షా...,

10.30 ఉ. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డి.ఎస్.సి వస్తే తెలంగాణ వచ్చిన తరువాత డిఎస్‌సి రాలేదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వ టీచర్లను నియమించిన సందర్భాలు లేవు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో విద్యాశాఖ ఏర్పాటు చేసుకొని డిఎస్‌సి ఏర్పాటు చేసుకున్నాము. గ్రూప్-1 నోటిఫికేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వస్తే ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత ఈ పదేండ్లల్లో ఒక్కసారి కూడా రాలేదు. మేము ఇచ్చిన నోటిఫికేషన్‌లకు మీరు ఉద్యోగాలు ఇస్తున్నారని అంటున్నారు. గతంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షా పత్రాలు లీక్ చేసిన సందర్భం ఉంది. ఆ పరీక్ష పత్రాలకు సంబంధించి కంప్యూటర్ బటన్‌లు కూడా పని చేయని సందర్భాలున్నాయి. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్‌లు

ఇవ్వడమే కాకుండా ఇచ్చిన నోటిఫికేషన్‌లకు సంబంధించిన ఉద్యోగాలకు ఒత్తిడి తెచ్చి గ్రూప్1కు సంబంధించి ఎట్టి పరిస్థితులలో పరీక్షలు రాయకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎంత ముమ్మరంగా ప్రయత్నం చేసినా ఈ రోజు వారిని ఒప్పించి, మెప్పించి గ్రూప్-1 పరీక్షలు కూడా రాసిన సందర్భం మీ అందరికీ తెలిసిన విషయమే. ఈ రోజు ప్రభుత్వం ఏర్పాటైన మొదటి సంవత్సరంలోనే 55వేల పైచిలుకు ఉద్యోగాలను ప్రభుత్వం ఇచ్చింది. దేశంలో ఒక రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇది ఒక చరిత్ర. గ్రూప్-1 పరీక్షలు కూడా పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా మా ప్రభుత్వం నిర్వహించింది. TGPSC ను ప్రక్షాళన చేసి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను మూడు నెలల్లో విడుదల చేసి మా ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే విధంగా రెండు లక్షలకు సంబంధించి జాబ్ కాలెండర్ కూడా విడుదల చేశాము. గౌరవ ఉపముఖ్యమంత్రి గారు రెండు లక్షలకు ఉద్యోగాలకు సంబంధించి ఇదే సభలో విడుదల చేసిన సందర్భాన్ని మీ ద్వారా గుర్తు చేస్తున్నాను.

దానితోబాటు ఈ రోజు చేనేత రంగం ఏదైతే ఉందో దయచేసి అది గమనంలోకి తీసుకోవాలి. నా రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే చేనేత కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అటువంటి జిల్లాలో చేనేత కార్మికులను విస్మరించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే ఈ రోజు చేనేత రంగాన్ని ముందుకు తీసుకుపోతున్నది మా కాంగ్రెస్ ప్రభుత్వం. ఆనాడు కేసీఆర్ గారు ఇదే సభలో అన్నారు, సూరత్ నుండి చీరలు తీసుకొని వచ్చామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం బకాయిలు పెట్టిపోయిన 275 కోట్ల రూపాయల పైచిలుకు గౌరవ ముఖ్యమంత్రి గారు, మా జిల్లాకు సంబంధించిన మంత్రి శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు మేమందరం గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి మాట్లాడి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు కూడా వారికి తప్పకుండా ఇవ్వాల్సిందే అని చెప్పగా, చేనేత రంగానికి గత ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలు ఇచ్చి, ఈ రోజు 64 లక్షల 70వేల మంది మహిళలకు, స్వయం సహాయక మహిళలకు రెండు చీరలందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెద్దలు మంత్రి సీతక్క గారు ఇక్కడే ఉన్నారు వారు ఆ చీరలకు డిజైన్‌కు సంబంధించి మహిళలతో మాట్లాడి ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాము. ఇంచుమించు ఎనిమిది మాసాలు ఈ చేనేత రంగానికి పని కల్పించే కార్యక్రమం కూడా చేపడుతున్నాము. ఆనాడు చేనేత బ్రాండ్ అంబాసిడర్ అని ఉత్త ప్రచారం చేసుకున్నది గత బీఆర్ఎస్ ప్రభుత్వమైతే ఈ రోజు మేము వారికి పని కల్పించడంతోబాటు మహిళా తల్లులకు మంచి చీరలు అందించే కార్యక్రమం కూడా చేస్తున్నాము. దానికోసం మా ప్రాంతంలో యార్న్ డిపో గత ముప్పై సంవత్సరాలుగా దాని కోసం ఎదురు చూస్తున్నాము. దీన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. వేములవాడలో 50 కోట్ల రూపాయలతో యార్న్ డిపో ప్రారంభం చేసి ముందుకు తీసుకొనిపోతున్నాము. ఇది మా కమిట్‌మెంట్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా గతంలో తెలంగాణ ఉద్యమంలో నాకు బాగా గుర్తు వచ్చే మాట.. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే బొంబాయి, బొగ్గు బాయి, కార్మికుల వంటి జీవితాలు మారుస్తామని, గల్ఫ్ దేశాలలో ఎవరైనా మరణిస్తే వారికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తరువాత గల్ఫ్ కార్మికులను గురించి పట్టించుకున్న పాపాన పోలేదనే విషయాన్ని మీరు గమనించాలని కోరుతున్నాను. గల్ఫ్ వెళ్లిన కార్మికులందరూ కూడ యోగక్షేమాలతో ఇంటికి చేరుకోవాలని మనమందరం ఆ భగవంతున్ని కోరుకుందాము. కానీ ఒకవేళ అక్కడ ఏమైనా జరిగి ఆ కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితులు చేద్దామని అంటే పట్టించుకున్న పాపాన పోలేదు. దానికంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారుంటే, నేను వేములవాడ దేవాలయ ఛైర్మన్ గా ఉన్నాను. నేను ఎమ్మెల్యే కాకున్నప్పటికి నా ప్రాంతంలో ఎవరైనా చనిపోయారని చెబితే ఆ కుటుంబానికి ఆ సమయంలో ఒక లక్ష ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గల్ఫ్ దేశాలలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్క అణాపైసా ఇవ్వలేదు. ఈ రోజు శంషాబాద్ ఎయిర్‌పోర్టు లెక్కల ప్రకారం రెండువేల మూడొందల పైచిలుకు పార్థివదేహాలు శవపేటికల రూపంలో వస్తే వారి కుటుంబాలకు ఒక్క అణా పైసా ఇవ్వని ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం. ఈ రోజు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత ఆనాడు శ్రీధర్

బాబు గారు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఇచ్చిన మాటకు కట్టుబడి వంద రోజుల లోగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. వేములవాడలో దురదృష్టవశాత్తు ఇద్దరు మరణించి శవపేటికల రూపంలో వస్తే ఆ విషయాన్ని చెప్పగానే వందరోజులు లోపు ఆ కుటుంబాలకు 5 లక్షల రూపాయలను ఇచ్చినటువంటి సందర్భం ఉంది.

అదేవిధంగా ఎవరికైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే ప్రజా భవన్‌లో వారికి మాట్లాడే అవకాశం, వారి సమస్యలు వినే అవకాశం కూడా కల్పించింది. దానితోబాటు గల్ఫ్‌లో ఉన్న వారి పిల్లలు చదువుకోవడానికి తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్టుబడుల కోసం ప్రత్యేకంగా పెద్దలు పరిశ్రమల శాఖ మంత్రి, ఐటి మంత్రి శ్రీధర్‌బాబు గారు, ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అధికారుల బృందం వెళ్లి రెండుసార్లు MOUలు చేసుకున్న సందర్భం చూస్తే ఒక లక్షా డెబ్బైఎనిమిదివేల మూడొందల యాభై కోట్ల రూపాయలు, 49 వేల 500 కోట్ల రూపాయలు న్యూయార్క్, టోక్యో, సింగపూర్ లాంటి నగరాలతో పోటి పడే విధంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేలా చేసుకొని వస్తే ఈ అంశాన్ని కూడా సూటు బూటువేసుకొని గతంలో దావోస్ వెళ్లి వచ్చిన వారు ఈర్ష్య పడుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న పరిస్థితి ఉందని తెలియజేస్తూ,మీరు అది గమనించాలని కోరుతూ, ఖచ్చితత్వమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకుపోతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుంది. పెట్టుబడులను కూడా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది.

హోంశాఖలో కూడా సీఎం గారి సూచన మేరకు అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చాలని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని ఈ ప్రభుత్వం ముందుకుపోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పోలీసు శాఖకు సంబంధించి రాష్ట్రంలో ఏదైనా ప్రకృతి విపత్తు వస్తే కేంద్రం వైపు చూడవలసి వస్తుందనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రతిస్పందన దళాన్ని ఏర్పాటు చేసి అగ్ని మాపక శాఖ నుంచి ఒక వెయ్యి మందిని తెలంగాణ ప్రత్యేక బెటాలియన్ నుంచి వెయ్యి మందిని తీసుకొని ఎస్‌డిఆర్‌ఎఫ్ ఫండ్‌కు ఏర్పాటు చేశాము. దీనివల్ల ఏమైనా విపత్తు వస్తే మన రాష్ట్రంలో మనకు సహాయక చర్యలు చేసే విధంగా ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో పోలీసుల పిల్లలకు కూడా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేసుకున్నాము. ఈ విధంగా ప్రభుత్వం ముందుకు పోతున్న అంశాన్ని చెప్పడానికి ప్రయత్నం చేస్తూ, ఆఖరుగా మరో ఐదు నిమిషాలలో నేను నా ప్రసంగాన్ని ముగిస్తాను.

మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పదేండ్ల విధ్వంస గాయాల నుండి తెలంగాణ రాష్ట్రం మెల్ల మెల్లగా తేరుకుంటుంది. పదేండ్ల విధ్వంసం, నిర్బంధ చీకటిలు క్రమక్రమంగా తొలగిపోతున్నాయి. పదిహేను నెలలుగా తెలంగాణలో ప్రజాపాలన సాగుతోంది. ఇప్పుడు ప్రజలేకేంద్రంగా పరిపాలన సాగుతుంది. పదేండ్ల పాలనలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అప్పుల కుప్పగా చేసిపెట్టింది. మా ప్రజాప్రభుత్వంలో ప్రతినెలా మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నాము. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం. ప్రాజెక్టులను కట్టేటప్పుడు వేల కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి శనేశ్వరునిలా మారింది. నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన అసైన్డ్ భూములు ధరణి పోర్టల్ పేరు మీదుగా పేదలకు దక్కకుండా చేశారు. అందుకే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చే ఆలోచన కూడా చేస్తున్నాము. భూ బకాసురుల అవతారం ఎత్తి పేద ప్రజల భూములను మాయం చేసిన సందర్భం కూడా మీఅందరికి తెలుసు. సిరిసిల్లలో ఏం జరిగిందో మీ అందరికి తెలుసు... వేల ఎకరాలు అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం తిరిగి తీసుకుంటున్న సందర్భం గుర్తు చేస్తున్నాను. రైతులు, రైతు కూలీలు, మహిళలు, యువతీ యువకులు, అన్ని వర్గాలకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకునే గ్యారంటీని మా ప్రభుత్వం అమలు చేసి చూపించింది. మా ప్రభుత్వం రైతుల రుణమాఫీ, పెట్టుబడి సాయం, రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్, రైతులకు ఉచిత విద్యుత్తు, రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసు బస్సు ప్రయాణం, ఐదొందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్తు, మహిళా సాధికారతకు ఇరవైకోట్ల రూపాయల బ్యాంకెజి , లింకేజి రుణాలు, యువతీ యువకులకు 60 వేల పైగా ఉద్యోగాలు

ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అర్హులైన అన్ని కుటుంబాలకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తెలంగాణ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచాము. గల్ఫ్ బాధిత కుటుంబాలను అక్కున చేర్చుకొన్నాము, దేశానికి ఆదర్శంగా కులగణ సర్వే చేపడుతున్నాము, ఎస్సీల చిరకాల కోరిక అయిన కుల వర్గీకరణ చేపడుతున్నాము. తొలి ఏడాదిలో మా ప్రభుత్వం సాధించిన విజయాలలో ఇవి. మచ్చుకు కొన్ని అందుకే మా ప్రభుత్వం ప్రజాప్రభుత్వం సగౌరవంగా విజయోత్సవాలను చేస్తుంది. అన్ని రంగాలలో తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానానికి చేరుకుంది. ఇప్పుడు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది. ఈ అంశాన్ని రాష్ట్ర గవర్నర్ గారు కూడా నిన్న ప్రసంగంలో చెప్పినటువంటి సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను.

10.40 ఉ. గత పదిహేను మాసాలుగా ప్రతిపక్షానికి పరిమితం అయినప్పటికీ కూడా, వాళ్లు ఊహాలోకంలో తేలిపోతూ కొన్ని మాటలు మాట్లాడుతున్నారు. అందులో ముఖ్యంగా స్టేచర్ అనే మాట మాట్లాడుతున్నారు. స్థాయి, హోదా ముఖ్యమంత్రి పదవికి ఉన్న స్టేచర్ మరి దేనికి ఉంటుంది అధ్యక్షా? అక్కడ స్టేచర్ లేదని మాట్లాడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు మాకు స్టేచర్ ఇస్తే, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆ స్థానంలో కూర్చుంటే, వారిని వ్యక్తిగతంగా నిందారోపణతో స్టేచర్ అనే మాటతో ఏదైతే విమర్శిస్తున్నారో దానిని ఈరోజు తప్పు పడుతున్నాను.

స్టేచర్ అనే దానిని ప్రజలు ఇవ్వాలి, ప్రజలు నిర్ణయించాలి. అందుకే ప్రజలు ఇచ్చిన అధికారం శ్రీ రేవంత్ రెడ్డి గారికి వచ్చింది. అందుకే ఇందిరమ్మ రాజ్యం అనే మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. బాదుషా సినిమాలో బ్రహ్మానందం గారు ఊహాలోకంలో తేలిపోతారు. ఇంకా మేమే ప్రభుత్వంలో ఉన్నట్టు, మాదే అధికారం, ముఖ్యమంత్రి మేమే అని వాళ్లు ఊహించుకుంటే మేమేమి చేయలేము అధ్యక్షా.

ఇంతకు ముందు రాష్ట్రం అనేక ఇబ్బందులు పడ్డది ఆ ఫోర్ మెంబర్స్ ఫ్యామిలీ వల్లనే కదా! అలాంటిది వారు ఈరోజు మాకు నీతులు నేర్పుతున్నారు. వారు ఒకటి అంటే, మేము రెండు అనేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. ఏమంటే, కమీషన్ అని అంటున్నారు. కమీషన్ కాకతీయ, కమీషన్ కాళేశ్వరం, కమీషన్ మిషన్ భగీరథ, కమీషన్ చేపలు, బర్లు, గేదెలు, కమీషన్ ఈ-కార్ రేసింగ్, కమీషన్ కరెంట్, కమీషన్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం.. ఈరోజు ఇంకో మాట కూడా అనవలసి వస్తుంది అధ్యక్షా. కమీషన్ కల్వకుంట్ల కుటుంబం అని కూడా మేము అనవలసి వస్తుంది. ఫోర్ మెంబర్స్ ఫ్యామిలీ వల్ల ఇబ్బంది అయిందని చెప్పడం కోసం మేము వెనక్కి రాము. మా ముఖ్యమంత్రి గారిని వ్యక్తిగతంగా నిందిస్తే మేము కూడా కమీషన్ ఫోర్ మెంబర్స్ కల్వకుంట్ల ఫ్యామిలీ అని చెప్పి కూడా అనవలసి వస్తుంది. ఆ నలుగురి అవినీతి అక్రమాల వల్ల ఏడు లక్షల కోట్ల అప్పు అనే అంశాన్ని కూడా మీద్వారా తీసుకుపోతాం.

అదే పదేండ్లలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టరు. పదేండ్లలో జయ జయహే పాటను అధికారికంగా తీసుకొని రారు. కానీ, తెలంగాణ పేరిట మాత్రం అధికారంలోకి వచ్చి, టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చుకున్నారు. తెలంగాణ పేరిట అధికారంలోకి వచ్చి ఈరోజు బీఆర్ఎస్‌గా మాట్లాడిన రోజే తెలంగాణ ప్రాంత ప్రజల పేగుబంధం తెగిపోయింది. అందుకే ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఏమి జరిగిందో మీ అందరికీ తెలుసు.

దళిత ముఖ్యమంత్రి అనే మాట వారు మాట్లాడారు. మెడ నరుక్కుంటామన్నారు, నరుక్కున్నారా అధ్యక్షా? మూడెకరాల భూమి ఇవ్వలేదు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. పదేండ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్‌రూంలు ఇవ్వలేదు. మేము అధికారంలోకి వచ్చి పదిహేను మాసాలు కాలేదు. ఏమాయే, ఏమాయే అని చెప్పి బద్నాం చేసే కార్యక్రమాలు మానుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా దగ్గర వేములవాడ దేవాలయం ఉంది. దానిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. బడ్జెట్‌లో ఏటా రూ. 100 కోట్లని చెప్పారు. ఎక్కడ కూడా కేటాయించలేదు. అప్పుడు రంగు రంగుల బ్రోచర్‌లతో, రంగు రంగుల వీడియోలు చూపించారు. మా దగ్గర మూడో బ్రిడ్జి లేకున్నా, మూడో బ్రిడ్జి ఉన్నట్లు, దానిపైన కార్లు రయ్యిన వచ్చినట్లు చూపించిన అంశాన్ని కూడా ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

తొలి పదేండ్లల్లో తెలంగాణకి చీకటి యుగం. అప్పుల్లో నెంబర్ వన్, అవినీతిలో నెంబర్ వన్, అక్రమాల్లో నెంబర్ వన్, అడ్డదారుల్లో నెంబర్ వన్, రాజకీయ అరాచకాలకు నెంబర్ వన్ ఆ కాలం. ఇప్పుడు మార్పు వచ్చింది. మా ప్రభుత్వం మార్పు తెచ్చి చూపించింది. ఇప్పుడు తెలంగాణ వ్యవసాయంలో నెంబర్ వన్. రైతుల సంక్షేమంలో నెంబర్ వన్. ఉద్యోగ నియామకాల్లో, పరిశ్రమల పెట్టుబడిలో నెంబర్ వన్. ఉత్పత్తి రంగం, సేవా రంగం అన్నింట్లో నెంబర్ వన్. రైజింగ్ తెలంగాణ. మా ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ తెలంగాణ ముందుకు పోతోంది. మళ్లీ వచ్చే ఎన్నికల్లో కూడా ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. ఇదే ప్రభుత్వం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటువంటి అవకాశాన్ని ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యుల వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్:- శ్రీ వేముల వీరేశం.

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- ధన్యవాదాలు అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యావత్ తెలంగాణ సమాజం నిన్న గవర్నర్ గారు చెప్పినటువంటి మాటల్ని ఒక ఉత్కంఠతతో చూశారు. గడచిన పది సంవత్సరాల్లో గవర్నర్లను అవమానించిన తీరు, గవర్నర్ ప్రసంగమే లేకుండా బడ్జెట్ సమావేశాలు నడిపిన తీరును చూసిన తరువాత .. ఈరోజు నేను అత్యంత గౌరవంతో, స్థిరమైన నిబద్ధతతో ప్రతిష్ఠాత్మకమైనటువంటి సభాసమక్షంలో నిలబడ్డాను అని గర్వంగా నిన్న గవర్నర్ గారు చెప్పారని నేను భావిస్తున్నాను.

గవర్నర్ గారు అంత నిండు మనస్సుతోని, 14 మాసాలుగా ఈ ప్రభుత్వం అందించినటువంటి సుపరిపాలనను ప్రస్తావిస్తుంటే అక్కడ అరుపులు, కేకలు చూసి బయట ప్రజలు నవ్వుకున్నారు. మేము బయటకు వెళ్లిన తరువాత అంటున్నారు. గవర్నర్ స్పీచ్‌ను వినేటువంటి ఓపిక లేని ప్రతిపక్షం తెలంగాణకు అవసరమా అని చెప్పి ప్రజలు మాట్లాడుతున్నారు. ప్రతిపక్షం అంటే, గవర్నర్ గారు ఏమి చెబుతున్నారు, గవర్నర్ గారి ప్రసంగంలో ఏమి వచ్చింది, ఇంకా ఏమి రాలేదు, ఏమి మార్పులు, ఏమి చేర్పులు, ప్రభుత్వానికి ఏమి సూచనలు చేయాలని చెప్పి విన్న తరువాత మాట్లాడేటువంటి అవకాశం ఉంటుందని చెప్పి సమాజానికి తెలుసు. దానికి భిన్నంగా నిన్న వాళ్లు వ్యవహరించిన తీరు చూస్తే నిజంగా వాళ్లు ఎంత భావదారిద్ర్యంలో ఉన్నారో, ఎంత గందరగోళంలో ఉన్నారో, అధికారం కోల్పోయి పదవులు కోల్పోయిన తరువాత ఎంత దీనమైన స్థితిలో ఉన్నారనేది ప్రజలు అర్థం చేసుకున్నారు.

గవర్నర్ గారి ప్రసంగంలో గడచిన 14 మాసాల్లో ఈ ప్రభుత్వం, మా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో సంక్షేమ రంగానికి ఇచ్చినటువంటి ప్రాధాన్యతను సంక్షేమ రంగానికి వేసినటువంటి పెద్దపీటను గడచిన పది సంవత్సరాల్లో ఈ రాష్ట్రాన్ని విధ్వంసం చేసి తీవ్ర మైనటువంటి ఆర్థిక సంక్షోభంలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టివేస్తే ఈ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేసి ప్రజలకు సంక్షేమాన్ని ఇవ్వడానికి మా ముఖ్యమంత్రి గారు జరిగిన నష్టానికి రిపేరు చేస్తున్నటువంటి తీరును, జరిగిన నష్టాన్ని పూడ్చడానికి చేస్తున్న ఒక ప్రయత్నాన్ని, ఆర్థిక సంక్షోభం నుండి ఈ రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందించడం కోసం చేస్తున్నటువంటి కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.

ప్రభుత్వం రాగానే, వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు, ఐదు లక్షలుగా ఉన్నటువంటి ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచి పది లక్షలుగా చేసి పేదవాడికి వైద్యం అందించేటువంటి గురుతరమైనటువంటి బాధ్యతతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంటే, ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు ఉన్నటువంటి విజన్‌ను ప్రజలు గమనిస్తున్నారు.

ఈరోజు ప్రజలు ఒకటే భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చినం, తెచ్చినం, తెలంగాణ రాష్ట్రం రావడానికి పేటెంట్ మాదే అని చెబుతున్నటువంటి వాళ్లు..... వాళ్లు చేసింది ఏమిటనేది ఈరోజు ప్రజలు ఆలోచిస్తున్నారు. నిన్న అసెంబ్లీ నుండి బయటకు పోగానే నాకు ఒక పెద్దాయన చెప్పారు.

తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టిందే కాంగ్రెస్ పార్టీ. సందర్భం వచ్చినప్పుడల్లా కొవ్వొత్తుల్లాగా కరిగిపోతూ కాంగ్రెస్ పార్టీ స్వపక్షంలోనే విపక్షం లాగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టి విజయ తీరాలకు చేర్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పి చాలామంది పెద్దలు సగర్వంగా ఈరోజు ప్రకటిస్తున్నారు.

సకలజనుల సమ్మె అయిపోయిన తరువాత తెలంగాణ ఉద్యమానికి విరామం వస్తుందన్న సందర్భంలో మా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మంత్రి పదవిని త్యాగం చేసి మళ్లీ తెలంగాణ ఉద్యమానికి జీవం పోశారని మా జిల్లా ప్రజలు గర్వంగా చెబుతారు.

అంతే కాకుండా, అప్పుడు అధికార పక్షంలో ఉన్నటువంటి మా పొన్నం ప్రభాకరన్న, వివేకన్న, మా రాజగోపాలన్న పార్లమెంట్‌లో కొట్లాడి తెలంగాణను తీసుకువచ్చారు. మా అమ్మ, సోనియమ్మ వీళ్ల బాధల్ని, వీళ్ల కష్టాల్ని, కన్నీళ్లను చూసిన తరువాత.. తెలంగాణను ఇస్తున్నాను, తెలంగాణను మీరు దేశంలో ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుకోండని చెప్పి తెలంగాణను ఇవ్వడం జరిగింది.

కానీ, వీళ్లు ఏమి చేశారు? గడచిన పది సంవత్సరాల్లో వీళ్లు ఏమి చేశారు? నిన్ననే నేను ఒక పేపర్లో చూశాను. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి లెక్కల ప్రకారం హైదరాబాద్‌లో వెయ్యి మంది చేతుల్లో 20 లక్షల కోట్ల రూపాయల ఆస్తులు పోగై ఉన్నాయని చెప్పి లెక్కలున్నాయి. 20 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సంపద ఒక వెయ్యిమంది చేతుల్లో ఉందని చెప్పి లెక్కలు చూశాను. ఆ 1000 మంది ఎవరు అధ్యక్షా? గడచిన పది సంవత్సరాల్లో పాలనలో ఉన్నటువంటి వివిధ స్థాయి లీడర్లు కాదా అధ్యక్షా? ఇది తెలంగాణ సమాజం మొత్తం ఆలోచించడం లేదా అధ్యక్షా? ఇంత విధ్వంసం చేసి, ఇంత విధ్వంసాన్ని సృష్టించి ఈరోజు మా ప్రభుత్వాన్ని, మా ముఖ్యమంత్రి గారిని, మా మంత్రివర్యులను రకరకాలుగా మాట్లాడుతుంటే తెలంగాణ సమాజం గమనిస్తుందని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

10.50 ఉ. అధ్యక్షా, ఈరోజు రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని, తెలంగాణలో కాంగ్రెస్ వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ రంగం మొత్తం కూడా నాశనమయ్యిందని చెప్తున్నారు. అధ్యక్షా, నేను ఈ సందర్భంగా ఒక్కటే చెప్తున్నాను. హైదరాబాదులో 15 లక్షల ఇళ్ళు కట్టి, అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ 15 లక్షల ఇళ్ళకి పర్మిషన్లు ఇచ్చింది కొన్ని రియలెస్టేట్ బిల్డర్లు... వాసవి కావచ్చు, ఇంకా అనేకరకాల, వాళ్ళ చెప్పుచేతల్లో ఉన్నటువంటి వాళ్ళకు కమీషన్ల కోసం అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చి ఈరోజు ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించినటు వంటి క్రమాన్ని కూడా మనం అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఇట్లా చెప్పుకుంటూ పోతే, ఈ రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు మేమే పరిపాలిస్తాం, 20 సంవత్సరాలు మేమే... అని పదేపదే గత పాలకులు గత ప్రభుత్వంలో మాట్లాడినటువంటి సందర్భముంది. అధ్యక్షా, వీళ్ళు చేసినటువంటి స్కీములు, వీళ్ళు గతంలో తీసుకువచ్చినటువంటి స్కీములు... ఓటు బ్యాంకు రాజకీయాలకు సంబంధించినటువంటి, అనుకూలమైనటువంటి స్కీములను తీసుకువచ్చిను తప్ప, తెలంగాణ దశ, దిశ మార్చేటువంటి ఒక్క స్కీముని కూడా తీసుకురాలేదని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

ముఖ్యంగా, ఇరిగేషన్ ప్రాజెక్టులు.. అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి చూస్తే మొత్తంగా దక్షిణ తెలంగాణని ఎండబెట్టిను. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టుల మీద వివక్ష చూపించిను. దక్షిణ తెలంగాణకు నీళ్ళియాలనేటువంటి ఆలోచనే లేకుండా చేసిను. దక్షిణ తెలంగాణలో ఒక్క ప్రాజెక్టంటే ఒక్క ప్రాజెక్టుని పూర్తి చేసినటువంటి దాఖలాలు లేవు, నీళ్ళిచ్చినటువంటి దాఖలాలు లేవు. ఈ పద్నాలుగు నెలల్లో మన ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత, మా బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు... ఈరోజు రైతులు కాలువల ద్వారా నీళ్ళు నింపుకుంటున్నారు. నిన్నగాక మొన్న మా రాజగోపాల్ అన్న కాన్‌స్టిట్యుయన్సీకి కూడా నీళ్ళందినయి.

అధ్యక్షా, తపన ఉంటే, కమిట్‌మెంట్ ఉంటే, ప్రజలపట్ల, రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే ఏమి చేయవచ్చో... ఈ పద్నాలుగు నెలల కాలంలో మా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నగారు, మా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నగారు మా జిల్లాలో చేసి చూపించిరని సగర్వంగా ఈరోజు నేను ఈ సభ ముందు చెప్తున్నాను. అట్లనే, మా బ్రాహ్మణవెల్లంలతోపాటు, మా పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు... గడచిన ప్రభుత్వంలో గడచిన పాలకులు ఆ

కాలువలకు టెండర్లు పిలిచి, ప్రాజెక్టులు కాకుండా, టెండర్లను వాళ్ళకు సంబంధించిన వాళ్ళ బినామీలకు ఇచ్చుకొని గందరగోళం చేసిన్రు తప్ప, నీళ్ళిచ్చినటువంటి దాఖలాలు లేవు. ఆ ప్రాంతంలో చెప్తారు, రాజగోపాల్ అన్నగారు ఆనాడు తన స్వంత ఖర్చులతో, స్వంత జేసీబీలతో నీళ్ళిచ్చిన్రని చెప్తారు. కానీ, ఈరోజు ప్రజాపాలన వచ్చిన తరువాత, ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ప్రాంతానికి పిల్లాయిపల్లి ద్వారా నీళ్ళిస్తున్నమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని గవర్నరు గారు ప్రస్తావించడాన్ని కూడా మేము ఆ జిల్లా ప్రజలుగా చాలా గర్వంగా ఫీలవుతున్నాం.

దాంతోబాటు, మూసీ విషయాన్ని కూడా గవర్నరు గారి స్పీచ్‌లో ప్రస్తావించారు. అధ్యక్షా, ఈ మూసీ అనేది మాకు జీవనది. ఈ మూసీ అనేటువంటిది మా నల్గొండ ప్రజలకు జీవనది, బుక్కెడు బువ్వ పెట్టేటువంటిది ఈ ప్రాజెక్టు అని చెప్తున్నాను. ఈ మూసీ నీళ్ళు... అధ్యక్షా, ఈరోజు మేము చెరువులు నింపినం, కానీ గ్రౌండ్ వాటర్ పెరుగతలేదు. గ్రౌండ్ వాటర్ పెరగకపోవడానికి కారణమేందంటే, ఈ మూసీ నీళ్ళు బాగా చిక్కగా ఉండడం మూలంగా భూమిలోకి ఇంకుతలేవు, గ్రౌండ్ వాటర్ పెరుగుతలేదు. కాబట్టి, ఈరోజు ముఖ్యమంత్రి గారు మూసీని ప్రక్షాళన చేస్తామని చెప్పడము, మూసీ ప్రక్షాళన కోసం ప్రణాళిక రచించడం... మా జిల్లా ప్రజలు, మా ప్రాంత ప్రజలు చాలా గర్వంగా ఫీలవుతున్నారని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గవర్నరుగారు మూసీ ప్రక్షాళన గురించి కూడా ప్రస్తావించడంతో దీన్ని ముఖ్యమంత్రిగారు తొందరగా యుద్ధప్రాతిపదిక మీద చేస్తారని మా ప్రాంత ప్రజలు కూడా భావిస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కులగణన.. దాదాపు దశాబ్దాల తరబడి ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ అనేటువంటిది చాలా ఏళ్ళ తరబడి ప్రజలు ఎదురు చూస్తున్నటువంటి అంశం. ఈ అంశానికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ రాగానే ముఖ్యమంత్రి గారు, మా మంత్రివర్యులు దామోదర రాజనరసింహ గారు.... వీళ్ళిద్దరూ కూడా చొరవ తీసుకుని సుప్రీమ్‌కోర్టులో అఫిడవిట్ వేసి, ఈరోజు షమీమ్ అక్తర్‌గారి కమిషన్ ఏర్పాటు చేసి, వేగంగా దాన్ని పూర్తి చేస్తున్నందుకు, ఆ అంశాన్ని గవర్నరుగారు ప్రస్తావించినందుకు ఈ సందర్భంగా గవర్నరుగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజలందరూ కూడా ఈరోజు ఒక్కటే కోరుకుంటున్నారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు, ఈ రాష్ట్రాన్ని, ఈ రాష్ట్రప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నటువంటి క్రమంలో, ముందుకు నడుపుతున్నటువంటి క్రమంలో, ఒకటొకటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నటువంటి క్రమంలో ఎంత ఆర్థిక ఒత్తిడి ఉన్నా, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, నాలుగురోజులు ఆలస్యమైతే అయ్యింది గానీ, 6 గ్యారెంటీలని 100% ఇంప్లిమెంట్ చేస్తామనేటువంటి ఒక విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రజలకు కల్పించారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, రైతు రుణమాఫీ. రైతులకు సంబంధించినటువంటి రుణాలను ఏకకాలంలో రూ.20 వేల కోట్ల వరకు మాఫీ చేసినటువంటి ప్రభుత్వం బహుశా దేశంలోనే తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా నేను సగర్వంగా గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, గతంలో రుణమాఫీ చేసిన్రు. అది కూడా నాలుగు విడతలుగా చేసిన్రు. అయినటువంటి రుణమాఫీ కూడా 90% వడ్డీలకు సరిపోయింది తప్ప, రైతులకు ఒనగూరింది కూడా ఏమీలేదు. దాంతోబాటుగా గతంలో రైతులకిచ్చినటువంటి రైతుబంధు కూడా మెజారిటీ భాగం కంపెనీలకు ఇచ్చిన్రు, రియలెస్టేట్ వెంచర్లకిచ్చిన్రు, వందల ఎకరాలకు సంబంధించినటువంటి ఫామ్‌హౌస్‌లకు ఇచ్చిన్రు తప్ప, రైతులకిచ్చింది నామమాత్రమే అని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. మా ప్రభుత్వం, మన ప్రభుత్వం ఈరోజు సగర్వంగా వ్యవసాయం చేస్తున్నటువంటి ప్రతీ రైతుకూ, ప్రతీ ఇంచ్ భూమికీ ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించడం చాలా సంతోషంగా ప్రజలు భావిస్తున్నారని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఉద్యోగాలు.. తెలంగాణ ఉద్యమం నడిచిందే నీళ్ళు, నిధులు, నియామకాల గురించి. గడచిన ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వాళ్ళే వేయడం, వాళ్ళే ఇంకొకరితో కోర్టుల్లో కేసులేయించడం. గ్రూప్-1 అట్లే అయ్యింది, డిఎస్సీ అట్లే అయ్యింది, గ్రూప్-2 కూడా అట్లే అయ్యింది. ఈరోజు మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, ప్రజాపాలన వచ్చిన తరువాత ఉద్యోగ

నోటిఫికేషన్లతోపాటు 4 నెలల్లోనే డీఎస్సీ నోటిఫికేషన్ వేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టినటువంటి ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని, ముఖ్యమంత్రిగారిదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. గ్రూప్-2, గ్రూప్-1 రిజల్ట్ కూడా ఇచ్చింది, త్వరలో ఆ నియామకాలు కూడా చేపట్టబోతున్నారు. ఉద్యోగ నియామకాలలో కూడా వేగంగా ఈ ప్రభుత్వం ముందుకు పోతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో, గురుకుల పాఠశాలలని ఆర్భాటంగా చెప్పారు. ఇన్ని పెట్టినం, అన్ని పెట్టినమని చెప్పిన్రు. ఆ గురుకుల పాఠశాలలకు ఒక్క దానికి కూడా స్వంత బిల్డింగు లేదు. ఒక్క బిల్డింగుకు కూడా కాంపౌండ్ వాల్స్ లేవు. అద్దె భవనాలలో, ఇరుకిరుకు గదులలో విద్యార్థులు గందరగోళ పరిస్థితులల్లో జీవనం గడుపుతున్నటువంటి తీరుని చూసి, మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం ప్రజాపాలన వచ్చిన తరువాత ఈరోజు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలని ఏర్పాటు చేయడమనేటువంటిది, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ఈ ప్రభుత్వం ఇస్తున్నటువంటి సమున్నతమైనటువంటి గౌరవంగా ఈరోజు మేము భావిస్తున్నాం. ఈ అంశాన్ని కూడా గౌరవనీయులు గవర్నరు గారు ప్రస్తావించినందుకు మనస్ఫూర్తిగా వారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గవర్నరు గారు ఇంకా కొన్ని విషయాలను ప్రస్తావించవలసి ఉండె. అప్పటికే, గవర్నరు గారు ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలని ప్రజల ముందుకు తీసుకువస్తున్న సందర్భంలో గవర్నరు గారి స్పీచ్‌ని రకరకాలుగా వక్రీకరిస్తూ, మీడియా పాయింట్‌లో, బాధ్యత కలిగినటువంటి వ్యక్తులు, పది సంవత్సరాలు మంత్రులుగా ఉన్నటువంటి వాళ్ళు మాట్లాడడమంటే, ఈరోజు తెలంగాణ సమాజం యావత్తు తలదించుకునే పద్ధతిలో వాళ్ళ మాటలున్నాయని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, ఏం మాట్లాడతారు? గవర్నరుగారి స్పీచ్ గురించి మాట్లాడుతూ, గవర్నరుగారు చావు డప్పు కొడతడేమో అనుకున్నాం గానీ, ఈరోజు డీజే తీసుకొని వచ్చిండంటారు. అధ్యక్షా, ఏం మాటలధ్యక్షా ఇవి? ఏం భాష అధ్యక్షా వీళ్ళది? ఈరోజు మా మంత్రులు గానీ, మా ముఖ్యమంత్రి గారు గానీ మాట్లాడితే, వారు భాష గురించి మాట్లాడతారు అధ్యక్షా. వారు మాట్లాడిన భాష ఏంది? గవర్నరుకు వాళ్ళిస్తున్నటువంటి గౌరవమేంది? దీన్ని యావత్ తెలంగాణ సమాజం, వాళ్ళ అహంకారాన్ని, వాళ్ళ దుర్మార్గమైనటు వంటి భాషని, వాళ్ళ అహంకారపూరితమైన ధోరణిని తెలంగాణ సమాజం ఈరోజు గమనిస్తోందని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

11.00 ఉ. అధ్యక్షా, కల్లుగీత కార్మికులకు సంబంధించి మా పొన్నం ప్రభాకర్ అన్న గారు, వారిని ప్రమాదాలబారీ నుంచి రక్షించడానికి గీతకార్మికులకు సంబంధించి కాటమయ్య కిట్‌లు ఇచ్చి దాని ద్వారా వారిని ప్రమాదాలబారీ నుంచి రక్షించేటటు వంటి గొప్ప ప్రయత్నాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

తెలంగాణలో పారిశ్రామిక రంగాన్ని ముందుకు తీసుకుపోవాలని పెద్దలు, గౌరవనీయులు ముఖ్యమంత్రి అట్లాగే మంత్రివర్యులు శ్రీధర్‌బాబన్న గారు దావోస్ పర్యటనకు వెళ్ళి, రూ. 1,78,900 కోట్ల పైచిలుకు నిధులు తీసుకువచ్చి ఇక్కడి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేటటు వంటి ఒక గొప్ప ప్రయత్నాన్ని చేస్తున్నారని సగర్వంగా నేనీరోజు చెప్పదలచుకున్నాను. గతంలో ఇంత పెద్దయెత్తున పారిశ్రామిక రంగానికి పెట్టుబడులు వచ్చినటువంటి దాఖలాలు గతంలో ఎప్పుడూ లేదు. గతంలో ఐటికి సంబంధించిన నిపుణులమని చెప్పుకునేవారు, ఐటి రంగంలో మేము గొప్పవాళ్ళం అని చెప్పుకునే వాళ్ళు, వాళ్ళు చేసిన ప్రయత్నం చాలా శూన్యం అని చెప్పి ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఈరోజు ఈ రాష్ట్రంలో మా ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన వచ్చిన తరువాత ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవడంతోబాటు, దేశానికి తెలంగాణను ఒక రోల్ మోడల్‌గా ఇచ్చేటటువంటి ప్రయత్నాన్ని మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు, మా మంత్రులు చేస్తున్నారనే సత్యాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

ఈరోజు తెలంగాణకు సంబంధించిన ఉద్యమంలో గౌరవనీయులు, పెద్దలు, అమరులు గద్దరన్నగానీ, గూడ అంజన్నగానీ, వారి పాత్ర, వారి కృషి, వారు తీసుకొచ్చినటువంటి సాహిత్యం, తెలంగాణ ఉద్యమాన్ని నిలువెల్లా నిటారుగా నిలబెట్టింది, విజయతీరాలకు చేర్చిందనే విషయాన్ని, ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారికి గడిచినటువంటి తెలంగాణకు పేటెంట్ అని చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వం ఇచ్చిన

గౌరవమేంది? గద్దరుగారిని ఎండలో మూడు గంటలు గేటుకాడ కూర్చోబెట్టినటువంటి చరిత్ర వారిది. గూడ అంజయ్యను పట్టించుకోనటువంటి చరిత్ర వారిది. ఈరోజు వారిని గౌరవించి గద్దరు అవార్డుతోబాటు, గూడ అంజయ్యగారి కుటుంబానికి కూడా ఆర్థిక సహాయమిచ్చి ఆదుకున్నటువంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గద్దర్‌తోబాటు ఇంకా అనేకమంది కళాకారులు గూడ అంజయ్యతోబాటు, జయరాజుగారు కానీ, అనేక మంది కళాకారులను ఈ ప్రభుత్వం ఆదుకుంది. వారితోబాటు ఇక్కడికి అనేక మంది కళాకారులను ప్రోత్సహించడానికి గద్దర్ అవార్డును కూడా మన ప్రభుత్వం ఇస్తుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దానితోబాటు తెలంగాణ ఉద్యమం నడిచినన్ని రోజులు జయ జయహే తెలంగాణ గీతాన్ని చాలా గొప్పగా చెప్పుకున్నారు, కానీ అందెశ్రీకి గౌరవమివ్వటమే గుర్తు లేకుండా, గౌరవమివ్వటమే వాళ్ళకు ఇష్టం లేక, జయ జయహే తెలంగాణ పాటను కూడా జాతీయ గీతం చేయటానికి వాళ్ళు నిరాకరించారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తెలంగాణ మనోభావాలను గౌరవించినటువంటి పార్టీగా, తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించినటువంటి ప్రభుత్వంగా జయ జయహే తెలంగాణ పాటను ఈరోజు జాతీయ గీతంగా చేసినటువంటి ఘనత కూడా ఈ ప్రభుత్వానిది.

(జాతీయ గీతం కాదు, రాష్ట్ర గీతం అంటూ పలువురు సభ్యుల నుండి అభ్యంతరం)

రాష్ట్ర గీతంగా చేసినటువంటి ఘనత కూడా మా ప్రభుత్వానిదని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. నిజంగా తెలంగాణ తల్లి విగ్రహం మీద వారికి ప్రేముంటే, గడచిన పది సంవత్సరాల ప్రభుత్వంలో దానిని అధికారికంగా ఎందుకు వాళ్ళు గెజెట్ తీసుకురాలేదని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. తీసుకురాక పోగా, ఏం మాట్లాడుతున్నారు? ఈరోజు తెలంగాణ తల్లి బడుగు, బలహీన వర్గాల, అన్ని వర్గాల, అన్ని కులాల ప్రతి రూపంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటే, పాపం, దొరలకు అది నచ్చట్లేదు. కాబట్టి గాంధీ భవన్‌కు ప్యాక్ చేసి పంపుతా నంటున్నారు. ఈ దేశం కోసం బలైనటువంటి రాహుల్ గాంధీ తండ్రి, రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కూడా వాళ్ళు అవమానిస్తున్నారు, ప్యాక్ చేసి ఈరోజు గాంధీ భవన్‌కు పంపిస్తామంటున్నారు. అధ్యక్షా, ఈరోజు వారి త్యాగాలు లేనిది, కాంగ్రెస్ పార్టీ లేనిది తెలంగాణ వచ్చేదా? వారు పది సంవత్సరాలు ముఖ్య మంత్రులుగా, మంత్రులుగా కొనసాగేటోల్లా అర్థం చేసుకోవాలి, ఆలోచించాలని చెప్పి ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. చివరికి, వారికి రాజీవ్‌గాంధీ విగ్రహం చూస్తే కూడా భయం వేస్తుందని చెప్పి నేను భావిస్తున్నాను. రాజీవ్‌గాంధీ విగ్రహం ఉండడం కూడా వాళ్ళను భయపెడుతోందనే అంశాన్ని నేనీ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వాళ్ళు విగ్రహాలను చూస్తేనే భయపడుతున్నారు, కానీ, ఈరోజు మా ముఖ్యమంత్రిగారు, మా ప్రభుత్వం, మా మంత్రులు చూస్తే, వాళ్ళకు నిద్రపడుతలేదనే విషయం కూడా చాలా స్పష్టంగా అర్థమవుతుంది.

రెండు విషయాలు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. పదే పదే స్వీపింగ్ విమర్శలు చేస్తున్నారు. పదే పదే మాట్లాడుతా ఉన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఆదాయం ఎంత? ఈరోజు ఆదాయం ఎంత? ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడి నుంచి వచ్చింది? దానిని ప్రజలు ఆలోచిస్తలేరా? ఈరోజు ఊ అంటే మా మంత్రులు ఢిల్లీకి పోయినా, మా ముఖ్యమంత్రి ఢిల్లీకి పోయినా విమర్శలు చేస్తున్నారు. ఒక రాష్ట్రం కోసం ఏర్పడినటువంటి పార్టీని ఏ ఉద్దేశ్యంతోని జాతీయ పార్టీ చేశారు? ఏ ఉద్దేశ్యంతో మహారాష్ట్రకు పోయారు, ఏ ఉద్దేశ్యంతో కర్నాటకకు పోయారు? ఏ ఉద్దేశ్యంతోని ఆంధ్రప్రదేశ్‌కు పోయారు? ఏ ఉద్దేశ్యంతోని పంజాబ్‌కు, హర్యానాకు పోయారు? మీరు చేస్తే రాజకీయం. ఒక జాతీయ పార్టీ నాయకులుగా ఢిల్లీకి పోతే తప్పు. అంటే, మీకొక నీతి, ఇతరులకొక నీతి. కాబట్టి, ఈరోజు తెలంగాణ సమాజం మొత్తం మీరు మాట్లాడుతున్న ప్రతి మాటను గమనిస్తా ఉన్నారు. మీరు చేస్తున్న ప్రతి చర్యలు గమనిస్తా ఉన్నారు. మీరు చేస్తున్న ప్రతి అంశాన్ని గమనిస్తా ఉన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్న సంపదను మొత్తం తీసుకుపోయి, వివిధ రాష్ట్రాలలో మీ అధికార పబ్బం గడుపుకోవడానికి పంచినటువంటి తీరును ప్రజలు గమనిస్తా

ఉన్నారు. మీ అవినీతిని గమనిస్తున్నారు. మీరు చేసిన విధ్వంసాన్ని గమనిస్తున్నారు. ఈ అన్ని విషయాల జోలికిపోకుండా గవర్నరు గారి స్పీచుకే పరిమితం కావల్సి ఉన్నది కాబట్టి, గవర్నరుగారి స్పీచుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గడచిన పది సంవత్సరాలలో ఉన్న అవినీతి మూలలను కూడా గవర్నరుగారు బయటపెడితే బాగుంటుందని చెప్పి ప్రజలు భావించారు. మరొకసారైనా అది ప్రస్తావించాలని చెప్పి, గవర్నరుగారిని రిక్వెస్ట్ చేస్తూ, నాకీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MR.SPEAKER:- Now, I request Sri Jagadish Reddy garu…

శ్రీ జి. జగదీష్ రెడ్డి (సూర్యాపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. గవర్నర్‌గారి ప్రసంగం నిన్నంతా ఆసాంతం విన్నాం. ఆ తరువాత ఈ పుస్తకాన్ని తీసుకుపోయి, మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరిగేసి చదివాం. తెలుగులో కొంత ట్రాన్స్‌లేషన్ మక్కీకి మక్కీ కనపడింది. సరే, ఇంగ్లీష్‌లో చూద్దామని అది కూడా చూశాను. ఈ మధ్యకాలంలో AI (Artificial Intelligence) గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. AI ప్రపంచాన్ని ముంచుతుందో, ఏం చేస్తుందో దాని గురించి మనకు తెలువదు కానీ, కేవలం AI ను ఉపయోగించి తయారు చేసిన ప్రసంగం లాగా కనపడింది. ఏదో చాట్ జిపిటి అని చెప్పి దాన్ని వాడి, మనకు ఏం కావాలో చెబితే అది తయారు చేస్తుందని మనం ఏదైతే వింటున్నామో, బహుశా దానిని వాడి తయారు చేశారేమో అనిపించింది. కొంతమంది మిత్రులతో ప్రస్తావిస్తే, వారు కూడా అదే అనుమానం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఒక రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ గారు చేసే ప్రసంగం ఏదైతే ఉందో, ఆ ప్రసంగం ఎంత గొప్పగా ఉండాలి, ఎంత వాస్తవాలను కూడుకుని ఉండాలి? రేపు బడ్జెట్ ఏ రకంగా ఉండబోతోందనే దానికి ఒక ఇండికేషన్‌గా ఉండే గవర్నరు ప్రసంగం ఎంత ఆర్ద్రతతో ఉండాలి? ఎంత మనసు పెట్టి చేయాలి, ప్రతి అక్షరం, ప్రతి పదం వాడేటప్పుడు !

11.10 ఉ. ప్రతి అక్షరం, ప్రతి పదం వాడేటప్పుడు ఎంత మనసు పెట్టి చేయాలి అధ్యక్షా. తెలుగులోని ప్రసంగంలో కొన్ని వాక్యాలే అర్థం కాని పరిస్థితి. వాక్య ప్రారంభానికీ, ముగింపుకి సంబంధంలేని పరిస్థితి. ఆశ్చర్యంగా అనిపించింది.

సరే, వాస్తవాలు ఏమైనా ఉన్నాయేమో అని వెతికి చూశాము. ఎక్కడా ఒక్క వాక్యం కనిపించలేదు. నిజంగా ఎంత డ్రైగా ఉందంటే, విజన్ లేకుండా ఒక బాధ్యత లేకుండా గడిచిన సంవత్సర కాలంలో జరిగింది ఏమిటి? వాస్తవమేమిటి, భవిష్యత్తు ఏమిటి ఏమన్నా ఒక్క అక్షరం కనిపిస్తుందేమో అని చూస్తే ఎక్కడా అక్షరం లేదు అధ్యక్షా.

వాస్తవానికి మనసుపెట్టి తయారు చేయాల్సిన ప్రసంగం ఇది. పాపం ఆ మనసు కవి ఆత్రేయ ఉండి ఉంటే అధ్యక్షా.. ఆయనగనక ఉండి ఉంటే, ఇది చూస్తే ఇంత మనసు లేకుండా ప్రభుత్వాలు, మనుషులు పనిచేస్తాయా అని పాపం ఆయన ఆత్మహత్య చేసుకునేవాడు, ఇంత దరిద్రంగా ఉంటదా అని? ఆ రకంగా ఉంది అధ్యక్షా ఈ ప్రసంగం.

(పాలక పక్ష సభ్యులచే అంతరాయం)

ఎందుకంత భయపడుతున్నరు? ఆగరాదుండ్రి. గంట పది నిమిషాలు మీరు మాట్లాడితే ఒక్క అక్షరం ఇక్కడ నుంచి ఎవరూ మాట్లాడలేదు. అగమాగం కాకుండ్రి, మొదలే కాకపోయే, అప్పుడే అయ్యో, ఇంకా ఉంది కదా! అధ్యక్షా, గవర్నరు గారి గురించి మేము విన్నాము. సరే, గతంలో వారి పార్టీ ఏదున్నా, ఒక మంచి మనిషని, ఒక ఇంటిగ్రిటీ ఉన్న గొప్ప వ్యక్తని, చదువుకున్న వ్యక్తి అని విన్నాము. కానీ పాపం వారితోని 36 నిమిషాలలోనే 360 అవాస్తవాలు మాట్లాడించారు. 36 నిమిషాలలోనే.. వాళ్ళ 15 నెలల పనితనాన్ని, 15 నెలల్లో వారు చేసిన పనికి 36 నిమిషాలలో 360 అబద్ధాలు, అవాస్తవాలు.. నిజంగా పాపం ఆ గవర్నరు గారి మనసు ఎంత గింజుకుందో అది చదవడానికి..

(అంతరాయం)

గవర్నరు గారికి ఇంగ్లీషులో అర్థం అయి ఉంటుంది అధ్యక్షా. ఆయన మనస్పూర్తిగా చదవలేదు. నాకు తెలిసి గవర్నరుగారు మనస్పూర్తిగా అది చదివి ఉండరు. ఎట్టి పరిస్థితుల్లో గవర్నరుగారి మనసుతో ఇది చదవలేదు. చాలా మెకానికల్‌గా ఎప్పుడెళ్ళిపోదామా అన్నట్టు చదివారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో నేను కూడా ఒక రైతుగా, రైతుల విషయంలో జరుగుతున్న పరిణామాలు,

వ్యవసాయరంగంలో వస్తున్న పరిస్థితులు, ఎండిపోతున్న పంటపొలాలు..

(కబ్జా చేసిన భూములు అంటూ కాంగ్రెస్ సభ్యుల కామెంట్లు)

నేను రైతుల దగ్గరకు వెళుతున్నా, ఈ మధ్య కాలంలో రైతులతో కలిసి మాట్లాడుతున్నాను కాబట్టి, ఒక్కసారి రైతులతో మాట్లాడి చూద్దాము.. అయ్యా, రాష్ట్రప్రభుత్వం గవర్నరుగారిచేత ఈ విధంగా మాట్లాడించారు, సరే నేను మీ దగ్గరకు వచ్చిన ప్రతీసారీ మీరు నీళ్ళ గురించి అసెంబ్లీలో కొట్లాడండి సార్ అని అడుగుతున్నారు, నాకు అవకాశం వస్తే నేను మాట్లాడతాను అని చెప్పాను. మా స్పీకరు గారు మాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తే కదా మేము మాట్లాడాలి అని వాళ్ళకి చెప్పాను. సరే నా అదృష్టం కొద్దీ మా నాయకుడు కేసీఆర్ గారు, ప్రసంగంపై అన్నీ నన్నే మాట్లాడమని చెప్పారు, వారికి ధన్యవాదాలు

(ఆయన ఫాంహౌస్‌లో ఉన్నారా? ఎక్కడ ఉన్నారు అంటూ కాంగ్రెస్ సభ్యుల కామెంట్లు)

మీ ముఖ్యమంత్రిగారి లాగా దూరంగా ఏమీ లేరు, ఆయన మీ ముఖ్యమంత్రిగారికి దగ్గరలోనే ఉన్నారు, మీ రన్నింగ్ కామెంట్లు ఇంక బంద్ చేయండి. ఎక్కువ మాట్లాడకండి ఇంక. అధ్యక్షా, మాట్లాడితే ఆ రైతులకే ఈ విషయం కూడా వినిపిద్దామని మొత్తం తెలుగులోది చదివి వినిపించాను. మొన్న నేను ఒక తండాకు పోతుంటే దారికి అటువైపు, ఇటువైపు పెద్ద మట్టి గుట్టలు కనిపిస్తున్నాయి. మళ్ళీ ఈ మట్టి గుట్టలు ఎందుకొచ్చాయని అక్కడ ఆగాను. బావులు తవ్వడం మళ్ళీ మొదలైంది అధ్యక్షా. సరే చూద్దాం ఈ బావులు త్రవ్వడానికి ఎంత ఖర్చు అయింది, నీళ్ళు ఎన్ని ఊరుతున్నాయని కారు దిగి బావి దగ్గరకు పోయాను. పోయినప్పుడు అక్కడ నుంచి గొర్రెలు వస్తున్నాయి, వాటితోపాటూ గొర్రెల కాపరులు కూడా వస్తున్నారు. వెంకట్రామయ్య, రాజయ్య ఇద్దరూ..

(అంతరాయం)

ఎందుకు రైతులంటే భయపడుతున్నారు, గొర్రెకాపరు లంటే భయపడుతున్నారు.. అధ్యక్షా నేను వాళ్ళతోనే మాట్లాడాను. ఎందుకంటే ఇది ప్రజలకు సంబంధించిన బడ్జెట్ కాబట్టి ప్రజలతోనే మాట్లాడాలని మాట్లాడాను. మీలాగా కమీషన్లు ఇచ్చే వారితో మాట్లాడలేదు. నేను రైతులతోని మాట్లాడాను.. రైతులతోని మాట్లాడాను అధ్యక్షా. మా వెంకట్రామయ్య, మా రాజన్న ఇద్దరికీ చదివి వినిపించాను, మా రవినాయక్‌కి కూడా వినిపించాను. వినిపించి, ఇది మీకు ఎట్లా అనిపిస్తుంది అని అడిగాను. ఇందులో మీకు అర్థం కానిది ఏముంది సార్, మా ఊర్లోనే వెంకటయ్య అని ఉన్నాడు ఆయన కథే ఉంది ఇందులో అన్నాడు. ఏమి కథ అని అడిగాను.. ఏమీ లేదయ్యా, ఒకరోజు పొద్దున్నే ఆయన భార్య సర్పంచి దగ్గరకు వచ్చింది, సర్పంచుకాడికి వచ్చి మా వెంకటయ్య నన్ను కొట్టాడని కంప్లయింటు చేసింది. ఆయన్ని జర పిలిపించి మాట్లాడమని చెపితే, పెద్దమనిషి ఆయన్ని పిలిపించాడు. ఎందుకు కొట్టావు, ఏమి జరిగింది అని అడిగితే, మా అమ్మగారి ఇంటికి పాలు పొయ్యొద్దు అన్నాడు. నేను పోస్తాను అన్నాను, నువ్వు పాలుపోస్తే నేను ఊరుకోను అన్నాడు, నేను పాలు పోస్తే నన్ను కొట్టాడు అని చెప్పిందట . నీకు బర్రే లేదు కదా, మరి పాలెక్కడివి అని ఆ పెద్దమనిషి అడిగాడట. అడిగితే నాకు నాలుగు బర్రెలున్నాయి అన్నాడట అధ్యక్షా. ఈ నాలుగు బర్రెలు ఎక్కడివి నీకు ఒక్కటి కూడా లేకపాయె, మా ఊరోళ్ళందరమూ చూస్తిమి, నీకు బర్రెలే లేవాయె, ఎక్కడివిరా అని అడిగితే..

(అధ్యక్షా ఇది ఏమి కథ అంటూ కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, తప్పిపోయిన ఒక బర్రె దొరికితే, చచ్చిపోయే స్థితిలో ఉండి బ్రతికిన ఒక బర్రె, మా అత్తగారు ఒకటి పెడితే, నేను ఒకటి కొంటే నాకు నాలుగు బర్రెలు ఉన్నాయి. నాకెందుకులేవు బర్రెలు అని అన్నాడట. ఇది కూడా అట్లానే ఉంది అధ్యక్షా. ఈ గవర్నరు గారి ప్రసంగం. అంతకు మించి ఒక్క అక్షరం కూడా తేడా లేదు.

ఎక్కడ ఇచ్చారు అధ్యక్షా, రైతులకు రుణమాఫీ చేసినారా? (వ్యంగంగా) రైతు భరోసా ఇచ్చినారూ? రూ. 12 వేలు ఈ.జి.ఎస్ కార్మికులకు ఇచ్చినారూ? 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇచ్చినారూ? రూ. 2500/-లు మా మహాలక్ష్మి అక్కచెల్లెళ్ళకు ఇచ్చినారూ? రైతులకు బోనస్ ఇచ్చినారూ? తులం బంగారం ఇచ్చినారూ? ఏమి ఇచ్చారు అధ్యక్షా, స్కూటీలు ఇచ్చినారూ? అధ్యక్షా, రెండు లక్షల ఉద్యోగాలిచ్చి సంతోషంగా పెట్టినారూ? ఎక్కడిచ్చారు అధ్యక్షా?

(అంతరాయం)

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, పచ్చ కామెర్ల వాడికి దేశమంత పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు, ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతుంటే, గవర్నరుగారి ప్రసంగంలో అన్నీ అచ్చుగుద్దినట్టు చెపితే వాళ్ళకి అర్థం కాకపోతే ఎట్లా అధ్యక్షా? ఆ స్కూల్లో చదివితే అట్లాగే ఉంటది అధ్యక్షా. ఈరోజు ఆ స్కూల్లో చదువుకుంటే అట్లాగే ఉంటది అధ్యక్షా అంటున్నా. ఈరోజు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ చేస్తే వాళ్ళ కళ్ళకి కనిపించకపోతే ఎట్లా అధ్యక్షా?

(అంతరాయం)

ఈరోజు మహిళలు 149 కోట్ల ఉచిత ప్రయాణం చేస్తే వారి కంటికి కనిపించకపోతే ఎట్లా అధ్యక్షా? గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు, జగదీష్ రెడ్డి గారి ఊర్లో, పల్లెటూర్లలో 98 శాతం గృహజ్యోతి పథకం అమలవుతుంది అధ్యక్షా. మహాలక్ష్మి పథకం క్రింద మొన్న 21 వేల కోట్లు మా భట్టి విక్రమార్క గారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు చెప్పారు. ఇన్ని కార్యక్రమాలు అమలవుతుంటే ఏదో నాలుగు బర్రెల కథ చెప్పుకుంటూ పోతివి. ఇంకా ఇంకా మేమే అధికారంలో ఉన్నట్లు చెప్పుకుంటూ పోతే ఎట్లా అధ్యక్షా? వాళ్ళు ఇంకా ఊహాలోకంలోనే ఉన్నారు. ఈ పది హేను మాసాలలో ఈ ప్రభుత్వం అనేక చక్కటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ, ముందుకు పోతున్నాము. అదే గవర్నరు గారి ప్రసంగంలో ఉంది. గవర్నరు గారికి గౌరవం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాము అధ్యక్షా.

11.20 ఉ. **శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు)**:- అధ్యక్షా, 2013 ఎన్నికల మేనిఫెస్టోలోగాని, లేదా అంతకుముందు ఆయన పార్టీ పెట్టినప్పుడు గాని, అధికారంలోకి వచ్చేటప్పటికి ఒక పది లక్షలసార్లు దళితుడిని ముఖ్యమంత్రిని చేయకపోతే నా మెడ మీద తల ఉండదు అన్నారు. నువ్వు ఇంప్లిమెంట్ చేసినవా? చేసినవా? అలాగే దళితుడికి 3 ఎకరాల భూమి ఇస్తా, బోర్ వేస్తా, మోటరిస్తా, ఒకటిన్నర ఎకరం ఉంటే, మరొక ఒకటిన్నర ఎకరం యాడ్ చేస్తా, వారిని ధనవంతుడిని చేస్తానన్నావు. చేసినవా, చేయలే. మూడవది ఒక దళితుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటే సంతలో పశువుల్లాగా ఎమ్మెల్యేలను కొనుక్కుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసి, దళిత వ్యతిరేకుడివని నిరూపించుకున్నావు. ఇకపోతే ఇంటికొక ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్, నీ బిడ్డ, అల్లుడొస్తే ఏడ పడుకుంటారు అన్నావు. ఇంకా చెప్పమంటవా, లక్ష అబద్దాలాడి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన మీరు మేము చేసిన కార్యక్రమాలను తప్పుపడుతున్నారు. ఈరోజు లక్షలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాలు చేస్తున్నారు. చూడటం లేదా? 50 లక్షల కుటుంటబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటిస్తున్నాం. అది వాస్తవం కాదా? ఒక ఇంటికి ఆరు, ఏడు వందల రూపాయలు అంటే, సంవత్సరానికి ఏడువేల రూపాయలు ఇవ్వాళ మేము మిగిలిస్తున్నాము. ఇంకా చేసే కార్యక్రమాలున్నాయి.

ఇప్పుడే మా సోదరుడు శ్రీనివాస్ కూడా చెప్పాడు. మన జిల్లాలో ఎంత ప్రయోజనం చేకూరిందో లెక్క తెలుసా ఆ సభ్యునికి? రెండు లక్షల రుణ మాఫీ చేశాం, మీరు లక్ష రుణ మాఫీ అని చెబితే, ఆ డబ్బులు వడ్డీకి సరిపోయినయి. అంటే 15 నెలల్లో ఇన్ని చేశాము, మాకింకా నాలుగు సంవత్సరాల సమయం ఉన్నది. ఇవన్నీ చేసి చూపిస్తాం, తొందరెందుకు పడతావ్? అసలు దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, లక్షల మంది దళితులను మోసం చేసి, ఇవ్వాళ మేము బీసీ కులగణన చేస్తే, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు పార్టిసిపేట్ చేయలే. అంటే మీకు ప్రజల మీద ప్రేమ లేదు. అధికారం కోసం లక్ష తప్పుడు వాగ్దానాలిచ్చారు. వేమిచ్చిన వాగ్దానాల్లో సగం అయిపోయినాయి, మిగిలినవి కూడా చేసి చూపిస్తాం, తొందరపడకు. రైతుల కొరకు ఎవరేం చేసిన్రు, నాగార్జునసాగర్ డ్యాం ఎవరు కట్టారు, శ్రీరాంసాగర్ ఎవరు కట్టిన్రు, శ్రీశైలం ఎవరు కట్టిన్రు, ఎస్ఎల్‌బిసి ఎవరు కట్టిన్రు, కల్వకుర్తి, నెట్టెంపాడు ఎవరు కట్టిన్రు? ఇవన్నీ చెప్పాలంటే చాలా ఉన్నాయి. గవర్నర్‌గారి ప్రసంగం మీదనే మాట్లాడితే మంచిదని గౌరవ సభ్యునికి సలహా ఇస్తున్నా. మీది చెప్పాలంటే చాలా ఉంది.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:- అధ్యక్షా, మీ ద్వారా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు మరియు ఉపముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నా. అంటే సభ సాంప్రదాయాల ప్రకారం నడవాలి. ఇప్పుడు మీ సభ్యులు ఇద్దరు మాట్లాడారు. గవర్నరు గారి ప్రసంగం మీద ఈరోజు సెషన్ అంతా నడవాలి, అని మీరు అవకాశం ఇచ్చారు అధ్యక్షా. ఇలా ఇంటర్వీన్ అయితే ఎలా? మీరేదన్నా చెప్పాలనుకుంటే లాస్ట్‌లో చెప్పండి, అంతేగాని

మీరిలా మధ్యలో డిస్టర్బెన్స్ చేసి, తూ కిత్తా, మై కిత్తా అనుకుంటా పోతామంటే సభ నడుస్తదా, మీరు ఆలోచన చెయ్యాలి. ఎందుకంటే ఈరోజు సభా మర్యాదలని అధికార పక్షమే కాపాడలేకపోతే, ఇంకెవరు కాపాడతారు అధ్యక్షా? దయచేసి మీరు కూడా మా రెస్క్యూకి రావలసిన అవసరముంది. వాళ్లు చేతులు ఎవరు లేపగానే వారికి అవకాశమిస్తే, పదేళ్లలో ఏం జరిగింది, ఇప్పుడేం జరుగుతది, ఓ.కే. జగదీష్ రెడ్డిగారు మాట్లాడతారు. వారు కంప్లీట్ చేసిన తరువాత మీరు మాట్లాడితే మాట్లాడుకోండి. అంతేగాని మధ్యలో డిస్టర్బెన్స్ చేయకండి, కావాలంటే మీరు రాసుకోండి. రాసుకుని, వారు ఏమి మాట్లాడారో దానికి మీరు రిప్లైలో చెప్పండి. అలా కాకుండా, ప్రతిసారీ మధ్యలో అంటే సభ నడవదు అధ్యక్షా. ఎందుకంటే మధ్యలో వాళ్లు మాట్లాడతారు, మేము మాట్లాడతాం, మిగిలిన సభ్యులు మాట్లాడతామంటే అనవసరంగా సభ నడవదు. సమయం వృథా అవుతుంది. దయచేసి సభా సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలనుకున్నప్పుడు, మీరు ఇద్దరు మాట్లాడారు, మేము ఏమన్నా అన్నామా? మేము ఏమన్నా అవకాశం అడిగినామా, వారు చెప్పేది చెప్పారు. ఎందుకంటే ప్రభుత్వం సైడ్ నుండి వారు చెప్పేది చెప్పారు. మా సైడ్ నుండి కూడా గతంలో మేమేం చేశాము, ఇప్పుడు మీరేం చేస్తున్నారు, భవిష్యత్తులో ఏం చేయాలి అదే దాని గురించి మేము అడుగుతున్నాము. మీరు చెప్పాలి. అంతేగాని ప్రతిసారి రెండు నిమిషాలు, మూడు నిమిషాలకు ఒకసారి డిస్టర్బ్ చేస్తూ, అయనసలు స్టార్టే చేయకముందు, రెండు,మూడు నిమిషాలు కూడా మాట్లాడకముందు, మీరు ఇద్దరిద్దరు మాట్లాడి, ఇలా బుల్డోజ్ చేస్తాము, మాకు అధికారం ఉన్నది, మాకు మంద బలమున్నది కాబట్టి మేము చేస్తామంటే, మీ ఇష్టం అధ్యక్షా. మేం కూడా చేసేదేం లేదు. ఎందుకంటే ఇదే విధంగా జరిగితే మమ్మల్ని రమ్మంటరా, రావద్దంటరా మీరే చెప్పాలి. ఎందుకంటే ఇట్ల చేసుకుంటా పోతే, కరెక్ట్ కాదు అధ్యక్షా. కాబట్టి దయచేసి నేను గౌరవ ఎల్.ఏ. మినిస్టర్‌గారిని మరియు డెప్యూటి సిఎం గారిని రిక్వెస్ట్ చేస్తున్నా. దయచేసి మీ సభ్యులని, మాట్లాడే అవకాశం అందరికీ ఉంటుంది. కాబట్టి ఆర్డర్ ప్రకారం మాట్లాడేటటువంటి కార్యక్రమాన్ని మీరు నిర్వహించాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నా.

మిస్టర్ స్పీకర్:- సభ్యులు తలసాని శ్రీనివాస్ గారంటే ఎనలేని గౌరవం. వారు సీనియర్ శాసన సభ్యులు. కానీ ఎవరికంటే వారికి మేము ఇవ్వలేము. గవర్నర్‌గారి ప్రసంగం మీద ఆది శ్రీనివాస్‌గారు మాట్లాడారు. వారు ప్రభుత్వ విప్. అందుకే వారికి అవకాశం ఇచ్చాము. తరువాత మంత్రిగారికి అవకాశం ఇచ్చాము. మీతో నా రిక్వెస్ట్ కూడా ఒక్కటే. గవర్నర్‌గారి ప్రసంగం పైననే మాట్లాడితే మంచిది. డీవియేషన్ అయితేనే అక్కడ నుండి అభ్యంతరం వస్తుంది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- ఇప్పుడు మీరే చెప్పారు అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగం మీదనే మాట్లాడాలని మీరు చెప్పారు. కాని ఇద్దరు సభ్యులు అదే మాట్లాడారా అధ్యక్షా? మంత్రిగారు మాట్లాడినప్పుడు అదే మాట్లాడారా? సభ్యులకు అవకాశం ఇవ్వొద్దని నేను అనటం లేదు. మాకు అవకాశం వచ్చినప్పుడు, మేము చెప్పిన తరువాత మీకు అవకాశం ఉన్నది, మీరు తరువాత మాట్లాడండి అంటున్నా. మధ్యలో వాళ్లు మాట్లాడి, మేం మాట్లాడితే అనవసరంగా సభా సమయం వృథా అవుతుంది, అది పద్ధతి కూడా కాదు. కాబట్టి నా రిక్వెస్ట్ అలా దయచేసి సభ్యుడిని చెప్పనివ్వండి. చెప్పిన తరువాత మీకు అవకాశం ఉంది. మీకు అనేక సందర్భాల్లో చెప్పుకునే అవకాశం ఉంటుంది కాబట్టి చెప్పుకోండని చెబుతున్నా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- అధికార పక్షం మాట్లాడకుండా ఉండాలంటే మీరు డీవియేషన్ కాకుండా, గవర్నర్ ప్రసంగం పైననే మాట్లాడండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, దయచేసి మీ కామెంట్స్ పైన కూడా నేను స్పందించదలచుకున్నాను. రాష్ట్రప్రజలు మొత్తం చూస్తున్నారు. నేను దీని నుండి ఒక్క అక్షరం పక్కకు పోయినానా, లేక మంత్రిగారు గాని మరొకరు గాని మాట్లాడిన దానికి ఇందులో ఒక్క అక్షరం ఏమన్నా సంబంధం ఉన్నదా? తేల్చండి, ఈ సభలో ఉండమంటే ఉంటా, పొమ్మంటే పోతా. రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్ బాబు(గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, వారు గతంలో మంత్రిగా చేసినటువంటి వారు. అనుభవం ఉన్న వ్యక్తి. ఈ విధంగా ప్రస్తావన తీసుకొచ్చి, స్పీకర్‌గారిని బెదిరించే మాట మాట్లాడకుండా ఉంటే బాగుండేది. తప్పకుండా వారు వాపస్ తీసుకోవాలి.

ఖచ్చితంగా కూడా, బెదిరించడం జరుగుతున్నది అధ్యక్షా. ఛైర్‌ని బెదిరించడం జరుగుతా ఉన్న సందర్భం. ప్రత్యక్షంగా మొత్తం యావత్ రాష్ట్ర ప్రజలందరూ కూడా చూస్తున్నారు. దయచేసి కోరుతున్నాను. That is not the way. శ్రీనివాస్ యాదవ్ గారు రెండు విషయాలు చెప్పారు. మేము విన్నాం. మళ్లా అదే ప్రస్తావన తీసుకొచ్చి ఈ రోజు వారు చెప్తా ఉన్నారు. గవర్నర్‌గారి ప్రసంగానికి సంబంధించి ఏదో మాట్లాడారు, Artificial Intelligence, ఇంకేదో అన్నారు. మేము విన్నాం. దానికి కూడా సమాధానం చెప్తాం. తిరిగి తీసుకొచ్చి, గవర్నర్ ప్రసంగం విషయంలో అనేక సందర్భాల్లో వారు చెప్పుకుంటూ పోయి, పది నిమిషాల తరువాత, ప్రసంగానికి సంబంధించిన అంశము మాట్లాడకపోగా, మా మంత్రిగారు గాని, సభ్యులుగాని అందుకు స్పందించడం జరిగింది. ఈరోజు వారు కంపేరిజన్ తీసుకొస్తుంటే, సంవత్సరంలో మేము ఏం చేశాం, పది సంవత్సరాల్లో వాళ్లు ఏం చేయలేకపోయారో చెప్పే ప్రయత్నం చేశారు తప్ప, ఇందులో వాస్తవికంగా వారినేదో కార్నర్ చేయాలనో, మమ్మల్ని ఏదో అన్నారని కాదు. దయచేసి నేను గౌరవ జగదీష్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను. వారికి తెలవనిది కాదు. మీకు అనుభవం ఉన్నది. మంత్రిగా చేసిను. ఈ విధంగా చేస్తే బాగుంటదని చెప్పండి, మేము సాదరంగా స్వీకరించడానికి పెద్ద హృదయంతో ఉన్నాం. కాని ప్రతి అంశం కూడా, ఇది చేయలే, అది చేయలే, సంవత్సర కాలంలో ఏం చేయలేస్తారు, ప్రభుత్వం ఏం చేయదలచుకున్నది అంటే ఏం చేయగల సత్తా ఉన్నదో చూపించాం అధ్యక్షా. 14 నెలల్లో మేం చేసిన ప్రతి సంక్షేమ కార్యక్రమం విషయంలో వారు 2014 నుండి పదేళ్లు ఏం చెయ్యలేకపోయారో, ఒక్క సంవత్సర కాలంలో మేము చేసి చూపించి, ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేసినాం. మేము కచ్చితంగా చెప్పదలచుకున్నాము. వారికి అంతా అనుభవం ఉంది. ఆ అనుభవాన్ని షేర్ చేసే ప్రయత్నం చెయ్యమని చెబుతా ఉన్నాం.

11.30 ఉ. ఈరోజు కూడా చెప్తున్నాం. మీరంతా అనుభవజ్ఞులు. మీరు కూడా అనుభవజ్ఞులు సార్. మీ అందరి అనుభవం కూడా తెలియజేయండి. మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఒక కార్యాచరణలో అడుగుపెడుతా ఉన్న సందర్భంలో, అడుగు అడుగుకు ఒక అడ్డం వేయకుండా కొద్దిగా ఇటు పోయినా... చెప్పండి మీరు, మేము కాదంటలేము. మీరు వ్యంగ్యంగా నవ్వినా... ఏం నవ్వినా..., ప్రజలు మీ పరంగా వ్యంగ్యంగా నవ్వారు గనుకే మేము ఇక్కడున్నాం. మేము మా పరంగా వ్యంగ్యంగా నవ్వకుండా చూసే ప్రతీ ప్రయత్నంలో... ప్రతీ అడుగువేస్తాం, రాబోయే 4 సంవత్సరాలలో కూడా. ఈరోజు కూడా చెప్తా ఉన్నాం. మీరు మంచి సూచనలియ్యండి.., శ్రీనివాసయాదవ్ గారు చెప్పిను, సభాసాంప్రదాయాల విషయంలో... సరే, వారు ఏ విషయంలో చెప్పిరో. మేము సాంప్రదాయాలను పాటించే కార్యక్రమం చేయదలచుకున్నాం గనుకనే ఈ విధంగా నడుస్తున్నాం. దయచేసి సహకరించి, సబ్జెక్టుకు పరిమితమై ముందుకుపోవాలని కోరుతున్నాం.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- జగదీష్‌రెడ్డి గారు.., జగదీష్‌రెడ్డి గారు...

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- సార్, చెప్పండి సార్...

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డి గారు, అసహనానికి గురి కాకుండా మాట్లాడండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- మేమా..!

మిస్టర్ స్పీకర్:- మీరే.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా? రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు... రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు... రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- జగదీష్‌రెడ్డిగారూ..., ప్లీజ్.., వన్ మినిట్. అసహనానికి గురి కాకండి, సహనంతో మాట్లాడండి. సభా సాంప్రదాయాలను కాపాడండి. మీరు సీనియర్ శాసన సభ్యులు, 10 సంవత్సరాలు మంత్రిపదవి కూడా చేశారు. మీరు ఈ విధంగా మాట్లాడడం, సభను మరియు సాంప్రదాయాలను తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. ప్లీజ్ మాట్లాడండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, ఏ సభా సాంప్రదాయాలకు నేను విరుద్ధంగా మాట్లాడానో మీరు చెబితే తరువాత నేను మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్:- నా విషయంలోనే. నన్ను ప్రశ్నించడమే సభా సాంప్రదాయాలకు విరుద్ధం. నన్ను ప్రశ్నించడమే సభా సాంప్రదాయాలకు విరుద్ధం.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అసలే కాదు అధ్యక్షా. ఈ సభ మనందరిది. ఈ సభలో మనందరికీ సమానమైన హక్కులున్నాయి. మా అందరి తరపున మీరు పెద్దమనిషిగా మాత్రమే అక్కడ కూర్చున్నారు తప్ప, ఈ సభ నీ సొంతం కూడా కాదు. ఈ విషయం .....,

(పాలకపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వారు మాట్లాడిన ప్రతి పదం వెనుకకు తీసుకోవలసిందే. ఈరోజు ఛైర్‌ని దూషించిన సందర్భంలో వారు క్షమాపణ చెప్పాల్సిందే అధ్యక్షా, క్షమాపణ చెప్పాల్సిందే అధ్యక్షా. అహంకారంతో మాట్లాడకూడదు అధ్యక్షా. క్షమాపణ చెప్పాల్సిందే అధ్యక్షా, క్షమాపణ చెప్పాల్సిందే. ఈరోజు ఛైర్‌పైన దూషణలు చేస్తూ, బెదిరించే కార్యక్రమాలను చేస్తూ, ఈరోజు వారు చేసిన.., మాటలు.., విషయంలో తప్పకుండా జగదీష్ రెడ్డి గారు, వారి పార్టీ పూర్తిస్థాయిలో క్షమాపణ చెప్పాల్సిందే అధ్యక్షా.

(పాలక పక్ష సభ్యులు శ్రీ జి.జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయవలసిందిగా స్పీకర్‌గారిని కోరారు)

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, శ్రీధర్‌బాబు గారు నా మాట వినండి. జగదీష్ రెడ్డిగారు ఏం తప్పు మాట్లాడారు? సభలో అందరి సభ్యులకు సమానమైన హక్కులుంటాయి. సభ అంటే ఒక కాంగ్రెస్ పార్టీకో, సభ అంటే ఒక ప్రభుత్వానికి సంబంధించినది కాదు, ప్రతిపక్ష శాసన సభ్యులకు కూడా హక్కు ఉంటుందని జగదీష్ రెడ్డిగారు అన్నారు. దానిలో ఎంత మాత్రం.....,

(పాలకపక్ష సభ్యులు మరియు ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, వారిని కూర్చోబెట్టి నాకు మైకు ఇవ్వండి. వారిని కూర్చోబెట్టి నాకు మైకు ఇవ్వండి. సభను ఆర్డర్‌లో పెట్టి నాకు మైకు ఇవ్వండి. లేకపోతే నేను మాట్లాడను అధ్యక్షా. సభలో అందరినీ కూర్చోబెడితే నేను మాట్లాడుతా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- చెప్పండి జగదీష్ రెడ్డిగారు...,

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షుల వారి బాధ్యత సభను ఆర్డర్‌లో పెట్టడం. సభ ఆర్డర్‌లో ఉంటేనే, అందరూ కూర్చుంటేనే ఒక సభ్యుడు మాట్లాడాలి. నేను సభా సాంప్రదాయలను గురించి మాట్లాడుతున్నాను. స్పీకర్ గారి పవర్స్ గురించే నేను మాట్లాడుతున్నాను. స్పీకర్ గారి ఆదేశాల ప్రకారం అందరూ కూర్చుంటేనే నేను మాట్లాడుతాను. స్పీకర్ గారి ఆదేశాల ప్రకారం కూర్చుంటేనే నేను మాట్లాడుతాను. నేను అదే ప్రశ్నించదలుచుకున్నాను. స్పీకర్ గారి అధికారాల గురించే మాట్లాడదలుచుకున్నాను. మీ అధికారం ప్రకారం అందరినీ ఆర్డర్‌లో పెట్టండి. ఆ తరువాత నేను మాట్లాడుతాను. సభను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా. మొత్తం రాష్ట్రం అంతా చూస్తోంది. కావాలనే ఈ విషయాలు చెబుతున్నాను. తెలాలి.., సభా సంప్రదాయాలు తెలాలి. స్పీకర్ గారి అధికారాలేమిటో తెలాలి. సభ్యుల హక్కులేమిటో తెలాలి. అవి తేల్చితేనే నేను మాట్లాడుతాను. కూర్చోబెడితే మాట్లాడుతాను అధ్యక్షా.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్:- సభ్యులు జగదీష్ రెడ్డిగారు దళితవర్గానికి చెందిన మా గౌరవ స్పీకర్‌గారిని అవమానపరిచినందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరుతున్నాము. నిమ్నుస్థాయి.. ఎందుకంటే ఈరోజు పది సంవత్సరాలు వారు అధికారంలో ఉన్నారు. ఛైర్‌కు గౌరవం ఇవ్వవలసిన కనీస మర్యాద లేకుండా పిట్ట కథలు చెప్పుకుంటూ, స్పీకర్ గారిని ఏకవచనంలో మాట్లాడిన సందర్భంలో తక్షణమే జగదీష్ రెడ్డిగారిని సస్పెండ్ చేయాలి. గతంలో మా సంపత్ కుమార్ సభ్యులు సభలో పేపర్‌ను పైకి విసిరేసినందుకే ఆయన శాసనసభ సభ్యత్వం రద్దు చేశారు. జగదీష్‌రెడ్డిగారిని తక్షణమే సస్పెండ్ చేయాలని మిమ్మల్ని కోరుతున్నాము అధ్యక్షా. దళితులపై జరిగిన అవమానాన్ని యావత్తు దళిత జాతికి తెలియచెప్పాలి. మొదటి నుండి కూడా బీఆర్ఎస్..., టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను, దళితవర్గాలను చిన్నచూపు..., ఛైర్ మీద చిన్నచూపు... జగదీష్‌రెడ్డిగారు మాట్లాడిన మాటలకు తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను అధ్యక్షా.

(శ్రీ జి.జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని పాలక పక్షం నుండి నినాదాలు చేయసాగారు.)

(The Treasury Benches raised slogans saying "We want suspension, we want suspension." (Suspension of Sri G. Jagadish Reddy)

MR.SPEAKER: Now, the House is adjourned for Fifteen Minutes.

(The House then adjourned for Fifteen Minutes at 11.38 A.M.)

3.30 సా.

****

(విరామానంతరం సభ తిరిగి సాయంత్రం 3.30 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

శ్రీ వేముల వీరేశం:- అధ్యక్షా, ఈ ఛైర్ అంటే సభకు గౌరవం. గౌరవ సభ్యులు మాట్లాడుతూ..

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) సార్, ఏ రూల్ క్రింద వారికి మైక్ ఇచ్చారు.

శ్రీ వేముల వీరేశం:- ఆ ఛైర్‌ను క్వశ్చన్ చేస్తూ మాట్లాడటం అంటే ఈ రోజు తెలంగాణ సమాజమే బాధపడుతున్న సందర్భం అధ్యక్షా. బలహీన వర్గానికి సంబంధించినటువంటి తమరు ఆ ఛైర్‌లో కూర్చున్నందుకు, ఒక బలహీన వర్గాలకు సంబంధించిన వారికి ఈ ప్రజాపాలనలో ఒక పెద్ద స్థానాన్ని కల్పించిందని యావత్ తెలంగాణ సమాజం అంతా గర్వపడింది. కానీ, మీలాంటి స్థానంలో ఉన్న వ్యక్తులంటే ఏ మాత్రం గౌరవం లేకుండా, మీరు చెప్పినా వినకుండా ఏకవచనంతో వాళ్లు ఛైర్‌ను క్వశ్చన్ చేయడం, మిమ్మల్ని అవమానించడమనేది చాలా దురదృష్టకరమైన ఘటన అధ్యక్షా. డెప్యూటీ స్పీకర్‌గా ఉన్న మా భట్టి విక్రమార్క అన్న ఆనాడు ప్రతిపక్ష లీడర్‌గా ఉన్నప్పుడు కూడా తన ప్రతిపక్ష హోదాను తీయడం కోసం ఇదే విధంగా చేశారు. తెలంగాణ సమాజం మొత్తం ఈరోజు ఒక దళిత స్పీకర్‌కు అవమానం జరిగిందని భావిస్తున్నది కాబట్టి, మీ పట్ల, ఛైర్‌పట్ల గౌరవం లేకుండా మాట్లాడిన వ్యక్తుల పైన చర్య తీసుకోవాలని కోరుతున్నాము. చర్య తీసుకోవడం ద్వారా ఈ జాతికి జరిగినటువంటి అవమానాన్ని, ఒక జాతికి జరిగిన అగౌరవంపై సంకేతాన్ని ఇచ్చిన పరిస్థితి ఉంటుందని కోరుతున్నాము. ఈరోజు యునానిమస్‌గా చేశామని చెప్తున్న వ్యక్తులు గౌరవించకుండా అవమానిస్తున్నారు. ఈ అవమానానికి తప్పకుండా ఆ వ్యక్తిపై చర్య తీసుకోవాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము.

డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. శాసన సభలో, చట్ట సభలో అడుగుపెట్టాలి, ప్రజా సమస్యలపై గళం విప్పాలని ఎంతోమంది విద్యావంతులు మేధావులు గతంలో సమైక్య రాష్ట్రంలో గానీ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో గానీ ఎంతోమంది ప్రజల పక్షాన నిలబడాలని వారి సమయాన్ని, జీవితాన్ని కూడా అంకితం చేసి చట్టసభల్లోకి వస్తారు. కానీ, ఈ రోజు ఈ చట్ట సభలో జరిగిన సంఘటన చూసినట్లైతే, ఒక సీనియర్ శాసన సభ్యుడై ఉండి, పది సంవత్సరాల పాటు మాజీ మంత్రిగా వారు పదవిని నిర్వర్తించి, దళితుడు స్పీకర్ అనే అహంతో, ఆ కూర్చీలో మీరు ఉన్నారు కాబట్టి ఈ విధంగా బాడీ లాంగ్వేజ్, ఈ భాషా తీరు, వారి ప్రవర్తన తీరు, ఈ సభ్య సమాజం సిగ్గుపడేలా వారి నాయకుడు మాట్లాడిన తీరును చూసి చాలా అవమానకరంగా సభ్యులందరం భావిస్తున్నాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైక్ లేకుండా) ఏం అన్నాము సార్ మేము?

డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్:- ఇది భవిష్యత్తులో సభ్యులకు తప్పుడు సమాచారం ఇచ్చేవిధంగా సంకేతాలు పోతున్నాయి. గతంలో వారి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నప్పుడు దళితుని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి చేయకపోవడం యావత్ సమాజాన్ని అవమానించినట్లే అధ్యక్షా. అదేవిధంగా దళిత ఉపముఖ్యమంత్రిని రాత్రికి రాత్రే బర్తరఫ్ చేసి ఆ జాతిని అవమానించారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి, రాజ్యాంగా నిర్మాత జయంతి ఉత్సవాలు ఎప్పుడు నిర్వహించలేదు. దళితులపై వివక్ష అనేది వారి డీఎన్ఏలోనే ఉంది. ప్రజలకు, సభ్యులకు మనోధైర్యం కల్పించేలా, సభ మర్యాదలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ టి. హరీష్ రావు:- (వారి స్థానంలో నిలబడి సార్.. మైక్ లేకుండా) మాకు మైక్ ఇవ్వరా అధ్యక్షా?

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఈరోజు అసెంబ్లీలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో, బీఆర్ఎస్ పార్టీ తరఫున జగదీష్ రెడ్డి గారికి

అవకాశం ఇస్తే, వారు మాట్లాడిన తీరు అత్యంత జుగుప్సాకరంగా, దురహంకారానికి నిదర్శనంగా స్పీకర్ గారి ఛైర్‌ను ఛాలెంజ్ చేస్తూ మాట్లాడిన తీరును చూస్తే మాకందరికీ చాలా బాధ కలుగుతోంది. ఎందుకంటే అట్టడుగు వర్గాల బిడ్డలు ఇప్పుడిప్పుడు కొన్ని ఉన్నత పదవుల్లోకి వస్తుంటే, శాసనాలు చేసే స్థానంలో ఉన్నటువంటి వాళ్ళను భయోత్పాతానికి గురిచేసే విధంగా.. నువ్వు కేవలం స్పీకర్‌గా కూర్చోవడం మాత్రమే, నీకెలాంటి హక్కు లేదు, అధికారం లేదంటే.. స్పీకర్ పదవీ అనేది రాజ్యాంగబద్ధమైన పదవీ. దానిని ఒక వ్యక్తిగా చూడకూడదు. ఇదొక వ్యవస్థ. ఇక్కడున్న సభ్యుల గౌరవాన్ని మేము ఇక్కడ నుండి చూస్తుంటాము. మీరు ఎప్పుడు నిరంతరం ఎక్కువగా అటే చూస్తుంటారు. ఈ రోజు కూడా తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ఏ హోదాలో మాట్లాడారు? అయినా మీరు అవకాశమిచ్చారు. అనేకసార్లు హరీష్ రావు గారికి అవకాశం ఇస్తూనే ఉంటారు. వారు మాట్లాడుతునే ఉన్నారు. కానీ, మేము అటునుండి ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నామో మాకు తెలుసు. కాబట్టి, ఈ రోజు ఏ సభ్యులు అవమానకరంగా మాట్లాడారో అది నిజంగా అత్యంత అవమానకంగా మాట్లాడారు. ఈ రోజు ఏ విధంగా ఉదంటే, కొన్ని వర్గాలకు, కొన్ని కుటుంబాలకు, కొంతమందికే గౌరవం, మిగతా వారికి ఆ గౌరవం దక్కకూడదని.. నీకు అని మాట్లాడడం జరిగింది. మా దగ్గర విజువల్స్ ఉన్నాయి. ఎప్పుడైనా వాటిని సభ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి, ఖచ్చితంగా ఒక దళిత జాతి బిడ్డగా అత్యున్నత స్థానంలో కూర్చోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే పదే పదే అవమానకరంగా మాట్లాడారు. నిన్న కూడా ఒక సభ్యుడు గవర్నర్ గారిని కాంగ్రెస్ కార్యకర్త అని అన్నారు. ఇక్కడే మాజీ సీయం గారు కూర్చొని, గతంలో గవర్నర్ గారు మాట్లాడే ప్రతి మాట మా ప్రభుత్వం మాటనే అని ఆ రోజు కేసీఆర్ గారు ఓన్ చేసుకున్నారు. ఈ రోజు కార్యకర్త అని అలా ఆపాదించడం.., గవర్నర్ గారు ఒక రాజ్యాంగబద్ధమైన పదవీలో ఉన్నారు. కాబట్టి, అక్కడ ఒక ట్రైబల్ గవర్నర్ గారిని, అంతకుముందు మహిళా గవర్నర్‌ను, ఈ రోజు దళిత స్పీకర్‌ను ఈ రకంగా పదే పదే అవమానించడం అనేది ఏ రకంగా మీ యొక్క పార్టీకి శోభనిస్తుంది. అది ఏ విధమైన సంస్కృతినో మీరే తెలియజేయాలి. అందుకే ఖచ్చితంగా ఈ సభ సంప్రదాయాలు పాటించాల్సిన అవసరం ఉంది. మీరు అధికారంలో ఉన్నప్పుడు అనేక రూల్స్ తీసుకొచ్చి, మేము కనీసం ఏదైనా పేపర్ పట్టుకొని నిరసన కూడా తెలియజేయడానికి లేకుండా చేశారు. కనీసం పోడియం దగ్గరికి రానివ్వకుండా చేశారు. అయినా ఈ రోజు మీ అన్ని హక్కులను కాపాడుతున్న స్పీకర్ గారిని ఆ రకంగా టార్గెట్ చేయడం అత్యంత బాధాకరం. కాబట్టి సంబంధిత సభ్యుడి సభ్యత్వం రద్దు చేయాల్సిందిగా శాసన సభ నుండి ప్రతిపాదించడం జరుగుతోంది.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.)

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సభకు సహకరించండి. చాలా బిజినెస్ ఉంది. సభ్యులు మాట్లాడాల్సిన అవసరం ఉంది. లేదంటే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీ టి.హరీష్ రావు:- (వారి స్థానంలో నిలబడి ..మైక్ లేకుండా) సభ ఏకపక్షమేనా సార్? మాకు మైక్ ఇవ్వరా సార్, సమయం ఇవ్వాలని అడుగుతుంటే చర్యలు తీసుకుంటమంటే ఎలా సార్?

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- స్పీకర్ సార్, భారతదేశంలో మన పార్లమెంటరీ డెమోక్రసీ వ్యవస్థలో పార్లమెంట్‌లో గాని, శాసన సభలో గాని the word or ruling or authority of the Speaker is Supreme దానిని క్వశ్చన్ చేయడానికి ఎవరికీ అధికారం లేదు. ఈ సాంప్రదాయంతోనే భారతదేశంలో మన పార్లమెంట్ వ్యవస్థ గాని, మన అసెంబ్లీ వ్యవస్థ గాని నడుస్తోంది. ఈ రోజు ఉదయం శాసన సభలో జరిగిన తీరు చాలా దురదృష్టకరం. నేను దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒక దళిత వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు స్పీకర్ హోదాలో ఉన్నప్పుడు వారిపై అహంకార ధోరణితో అదేవిధంగా ఇన్‌సల్ట్ చేసే విధంగా ఏ మెంబర్ మాట్లాడినా సహించరానిదని మనవి చేస్తున్నాను.

3.40 సా. నేను గత శాసనసభ గురించి గుర్తు చేస్తాను స్పీకర్ గారు. ఆ రోజు వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు, గవర్నరు ప్రసంగం అప్పుడు ఇద్దరు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, సంపత్ గారు అమర్యాదగా ఉన్నారని చెప్పి కేవలం

ఆ కారణంతో వారి సభ్యత్వమే రద్దు చేయబడింది. అదే విధంగా నేను పార్లమెంట్‌లో కూడా Parliament Ethics Committee Memberగా ఉన్నాను. పార్లమెంట్‌లో కూడా unbecoming behaviour క్రింద పోయిన పార్లమెంట్ టెన్యూర్‌లోనే ఒక టిఎంసీ సభ్యురాలి సభ్యత్వం రద్దు చేయబడింది. ఈ రోజు ఉదయం ఇది చాలా బాధకరమైన విషయం, It is an extremely unfortunate విషయం, ఏకవచనంతో మిమ్మల్ని ఉద్దేశించి మాట్లాడుతూ అదే విధంగా మీకు ఏ అధికారం ఉంది, మిమ్మల్ని, ఒక స్పీకర్ వ్యవస్థని, ఒక శాసనసభ వ్యవస్థని ఒక Parliamentary Democracy వ్యవస్థని insult చేసే విధంగా, అవహేళన చేసే విధంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి, అదే విధంగా, మరి చర్యలు తీసుకుంటూ ఈ విషయాన్ని Assembly Ethics Committeeకి refer చేసి further actionలో proceed కావాలని చెప్పి నేను సవినయంగా మనవి చేస్తున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

(బీఆర్ఎస్ సభ్యులు.. తమకు ఒక్క నిమిషం మైకు ఇవ్వాలని ఆందోళన చేయసాగారు)

శ్రీ మందుల సామేల్:- గౌరవ స్పీకర్ గారికి ధన్యవాదాలు. అధ్యక్షా, గత వారి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న గౌరవనీయులు తాటికొండ రాజయ్య గారిని ఎందుకు బర్తరఫ్ చేశారో వాళ్ళు చెప్పాలె. ఎందుకు చేశారో ఆ కారణం ఇంతవరకు చెప్పలే. నిండు సభలో మీరు (శ్రీ టి. హరీష్ రావు) ఆనాడు మంత్రిగా ఉన్నారు. బర్తరఫ్ ఎందుకో చేశారో, ఆయన ఏమి తప్పు చేసిండో కూడా మీరు ఇంతవరకు చెప్పలే. నిర్ధంధంగా బర్తరఫ్ చేసిండ్రు. ఆ తరవాత కొప్పుల ఈశ్వర్ గారు మినిస్టర్‌గా ఉంటే ఆయనను మీరు అవమానపరిచారు.

(ఏమి చేశాము.. అని ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు అన్నారు)

ఈ విధంగా ఇవాళ స్పీకర్ గారు ఉంటే, స్పీకర్ గారి స్థానం ఆ సీటులో ఎవరన్న కూర్చోవచ్చు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ ఇవాళ ఒక దళిత స్పీకర్ ఉన్నారని చెప్పి అంత హేళనగా, అంత హీనంగా మాట్లాడడం ఏందండీ ఇది?

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

అందుకోసమే ఎవరైతే ఆవిధంగా ప్రవర్తించారో ఆ సభ్యుడి సభ్యత్వాన్ని రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నాను. థ్యాంక్యూ సార్.

(బీఆర్ఎస్ సభ్యులు.. తమకు ఒక్క నిమిషం మైకు ఇవ్వాలని అని ఆందోళన చేయసాగారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, దయచేసి మనందరం కూడా ఈ సభా మర్యాదను కాపాడాల్సిన అవసరమున్నది అధ్యక్షా. సభాపతిగా ఉన్న మిమ్మల్ని గౌరవించాల్సిన బాధ్యత కూడా ఈ సభలో ఉన్న ప్రతి సభ్యుడి పైన ఉంది.

(ప్రతిపక్ష నాయకుడి గౌరవం కాపాడవద్దా .. అని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు)

ఈ సభ ప్రజల తరపున ప్రజాస్వామ్యానికి అత్యుత్తమమైన వ్యవహారాలు మాట్లాడే సభ అధ్యక్షా. ఇది ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిది. ఇటువంటి ఉన్నతమైనటువంటి సభలో, ఈ సభ నడపడానికి సభాపతిగా మీరు అక్కడ కూర్చొని ఈ సభను నియంత్రిస్తూ, ఆర్డరులో పెడుతూ సభను నడిపే పూర్తి సర్వహక్కులు భారత రాజ్యాంగం మీకు కల్పించింది అధ్యక్షా. ఆ వేదిక పైనుండి అనేకమంది మహానుభావులు, గొప్ప గొప్ప వ్యక్తులు అక్కడ కూర్చొని ఈ రాష్ట్రంలో, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం వారిచ్చిన నిర్ణయాలు సభ మొత్తం అంగీకరించి వాటిని ముందుకు తీసుకుపోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ఒకానొక సందర్భంలో ఆనాటి ఉమ్మడి సభలో కూడా ఒక సభ్యుడు బయట సభాపతి గారి గురించి ఒక మాట మాట్లడినందుకు యావత్తు సభ మొత్తం పార్టీలకు అతీతంగా ఒక నిర్ణయం తీసుకొని ఆ సభ్యుడి సభ్యత్వాన్ని పూర్తిగా సభ నుంచి రద్దు చేయడం కోసం Ethics Committee కి పంపించి, నిర్ణయం కూడా చేసి సభ నుంచి పూర్తిగా రద్దు చేసినటువంటి దృష్టాంతాలు కూడా ఉన్నాయి అధ్యక్షా. అటువంటి నిర్ణయాలు అనేకం ఈ సభలో జరిగాయి. గతంలో ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, సంపత్ కుమార్ గారు అవతల కూర్చునప్పుడు వారు ఏమి మాట్లాడకపోయినప్పటికీ కూడా ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని సభ నుండి సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేసింది.

(బీఆర్ఎస్ సభ్యులు నుండి అంతరాయం)

గౌరవ గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడిన సందర్భంలో వారికి ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో చాలా ఉన్నతంగా, చాలా గొప్పగా వారికి ధన్యవాదాలు చెప్పాల్సింది పోయి అటువంటి గవర్నరు గారిని కూడా అవమానపరచడమే కాకుండా చివరికి సభను నియంత్రించే మిమ్మల్ని కూడా ఒకరకమైనటువంటి ఏహ్య భావనతో మాట్లాడిన మాటలు చాలా బాధకరం అధ్యక్షా. బాధ అనిపించింది అని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు అధ్యక్షా. ఇందులో వారు మాట్లాడుతూ ఏమంటారు అధ్యక్షా.. మా అందరి తరపున మీరు పెద్ద మనిషిగా మాత్రమే అక్కడ కూర్చున్నారు తప్ప ఈ సభ నీ సొంతం కూడా కాదు. ఏంటి అధ్యక్షా ఇది?

(షేమ్, షేమ్ అంటూ బీఆర్ఎస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

'ఈ సభ నీ సొంతం కూడా కాదు' అంటే దాని అర్థమేంటి. అధ్యక్షా, సరే 'పెద్ద మనిషిగా మాత్రమే అక్కడ కూర్చున్నారు'... ఏంటి? 'మాత్రమే'. ఏంటి? 'మాత్రమే' ఏంటి అధ్యక్షా ఇది? సభాపతి స్థానంలో కూర్చున్న ప్రసాద్ కుమార్ గారు సభాపతిగా మీకు కనబడడం లేదా?

(బీఆర్ఎస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

సభా స్థానంలో ఎవరూ కూర్చున్నా సభాపతే. మీ మనస్సులో మీ రాజకీయ పార్టీకి, మీకు ఒక రకమైన ఏహ్య భావం కొన్ని వర్గాల వల్ల ఉండవచ్చు. అంత మాత్రాన మీ భావాలని మీ పార్టీ ఆలోచనలని, మీ సభ్యుడి ద్వారా ఈ రోజు సభాపతి స్థానంలో కూర్చొన్న సభ్యుడిపైన ఆ రకంగా చులకనగా మాట్లాడడం ఇది ప్రజాస్వామ్యానికి, ఈ సమాజానికే అవమానం. ఇది చాలా తప్పని పదే పదే చెబుతూ మీకు, సభలో ఉన్న సభ్యులందరికీ కూడా..., ఇప్పుడు మాట్లాడుతుంటే కూడా వాళ్ళు లేచి ఏమంటున్నారు? ఏ రూల్ తీసుకొని సభలో సభ్యులకు మాట్లాడడానికి అవకాశమిస్తున్నారంటున్నారు. నేను రూల్ పొజిషన్ చెబుతాను అధ్యక్షా. అధ్యక్షా, Practice and Procedure of Parliament by Kaul and Shakdher.. స్పీకర్ గారికి ఉన్నటువంటి విశేషమైన అధికారాలు చాలా స్పష్టంగా ఒక్కసారి చెబుతున్నాను. "Speaker regulates the Debates and Proceedings of the House he determines whenever a Member should be called upon to speak and how long he be allowed to speak he can also impose time limit on speeches whenever necessary" అధ్యక్షా అది ఒక్కటే కాదు, ఇంకా గౌరవ సభాపతి గారికి విశేషమైన అధికారాలు కల్పించి సభను నడిపించడానికి ఈ ప్రజాస్వామ్యం బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అందించిన భారత రాజ్యాంగం ప్రకారం ఇక్కడ గొప్ప నిర్ణయాలు తీసుకోవాలనేటటువంటి గొప్ప కార్యక్రమం, బాధ్యతను అప్పజెప్పి, మీరు ఆ బాధ్యతను నిర్వర్తిస్తుంటే ఆ బాధ్యత నిర్వర్తించే మిమ్మల్ని సభాపతిగా చూడకుండా ఇంకో రకంగా చూస్తూ మాట్లాడే మాటలు నిజంగా ఈ సభనే కాదు సమాజం మొత్తాన్ని గాయపరిచాయి అధ్యక్షా. This is not correct. ఇది కాదు విధానం. మీ సభ్యుడు మాట్లాడింది మీ పార్టీ ఆలోచనది. మీ నాయకుడు కేసీఆర్ గారి ఆలోచన. ఇదేనా మీకు మొన్న లెజిస్లేచర్ పార్టీ సమావేశం పెట్టి మీ అందరికీ ఉద్బోధ చేసి పంపించింది? ఇటువంటి మాటలు మాట్లాడడానికేనా సభలో? ఏమి మర్యాద ఇది? ఒక సభాపతిని కూడా గౌరవించలేని మీ సంస్కారం చూస్తా ఉంటే చాలా బాధగా ఉంది. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నట్లుగా ఉంది కాబట్టి తప్పని సరిగా ఈ సభా గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం తప్పనిసరిగా కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోవాల్సిన అవసరమున్నదనే భావిస్తున్నాము.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పటి వరకు సభ్యులు మాట్లాడిన అంశాలు, అనేక మంది మంత్రులు మీ దృష్టికి తీసుకువచ్చిన అంశాలు, మీరు పదే పదే వారిని వారించి, సభను ఆర్డరులో పెట్టి సభ్యుడు గౌరవంగా మాట్లాడడానికి మీరు చేసిన ప్రయత్నాన్ని కూడా వారు క్వశ్చన్ చేస్తూ మాట్లాడిన విధానాన్ని తీవ్రంగా మేమందరం దీన్ని ముక్తకంఠంతో ఖండిస్తూ, సభ హుందాని, సభా గౌరవాన్ని ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం definite గా ఆ సభ్యుడి మూడ్ ఆఫ్ ది హౌస్ ప్రకారం ఆ సభ్యుడిని, సరే మా సభ్యులు చాలా మంది పూర్తిగా సభ నుంచి expel చేయమని చెప్పారు కానీ మాకు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంది. సభా వ్యవహారాల మీద గౌరవం ఉంది. ఇదే అధ్యక్షా, మాట్లాడుతున్న ప్రతి సందర్భంలో ఈ రకంగా రన్నింగ్ కామెంట్రీ చేస్తూ సభని నవ్వులపాలు చేసే వ్యవహారమే ఇది ప్రజాస్వామ్యానికి, పతనానికి

దారి తీస్తుంది అధ్యక్షా, ఇది కరెక్ట్ కాదు. మీరు సర్కాస్టిక్‌గా, సర్కాసిజంతో, లేకపోతే సభా నాయకుడినో, లేకపోతే సభాపతిపైనో, లేకపోతే మంత్రులు మాట్లాడుతున్నప్పుడు మాట్లాడుతూ, ఏహ్యాభావంతో మాట్లాడుకుంటూ పోవడమనేది ఈ సభకు శోభని తీసుకొని రాదు, గౌరవాన్ని తీసుకొని రాదు.

3.50 సా. ఈ సభ ఔన్నత్యాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేస్తున్నాను. అందుకే మాకు ప్రజాస్వామ్యంపై సంపూర్ణమైన గౌరవ ,మర్యాదలు ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఆలోచన కలిగిన జాతీయపార్టీగా, రాజకీయ పార్టీగా మేము ఆలోచన చేసి ఒక నిర్ణయం చెబుతున్నాము. పూర్తిగా ఆ సభ్యున్ని ఈ సభ నుండి ఎక్స్‌పెల్ చేసే విధానం గురించి, తదుపరి చర్యల గురించి డెఫినెట్‌గా మీ ద్వారా ఆ సభ్యుడి వ్యవహార శైలిని ఎథిక్స్ కమిటీకి పంపించండి. ఆ సభ్యుడి వ్యవహార శైలి గురించి ఎథిక్స్ కమిటీ నిర్ణయం చేసి వారు ఏమి చెబుతారో ఆ తదుపరి నిర్ణయం తీసుకుందాం. అప్పటి వరకు మాత్రం ఈ సభ్యుడిని ఈ సెషన్‌కి మాత్రం సంపూర్ణంగా సభ నుండి సస్పెండ్ చేసి ఒక సందేశాన్ని, ఒక గౌరవాన్ని , ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఈ సభ ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ. డి.శ్రీధర్ బాబు:- ఇది చాలా బాధాకరం అధ్యక్షా, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాస్వామికమైన పద్ధతిలో శాసనసభను నిర్వహించాలని ప్రతి ప్రయత్నం....

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ మినిష్టరు గారు మాట్లాడుతున్నారు దయచేసి కూర్చోండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఆ ప్రయత్న భాగంలోనే మన ప్రాక్టీసెస్, ప్రోసిజర్స్ ఆఫ్ పార్లమెంట్.. సభ గౌరవంగా నడవాలని చేసిన మా ప్రయత్నానికి ప్రతి సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యులు ఏదో విధంగా సభ నడవొద్దని చేసిన ప్రయత్నానికి నేను అందరి గౌరవ ప్రతిపక్ష సభ్యులకు సంబంధించి ఈ రోజు వారికి కూడా తెలుసు చాలా మంది సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. పార్లమెంటరీ ప్రిన్సిపుల్స్ ఏవైతే ఉన్నాయో According to the Kaul and Shakdher Practice and Procedure of Parliament, No member should make any comments against the Hon'ble Speaker inside or outside the House. So, this is an important aspect to be take into consideration. Any comment made by any Member against the Hon'ble Speaker is contempt of the House. The decisions taken by the Hon'ble Speaker are final and they should never be questioned by any member inside or outside the House. So the point of consideration is that Hon'ble Speaker post మీరు ఈ ఇన్‌స్టిట్యూషన్‌కు సంబంధించి నామమాత్రంగానే ఉన్నట్టు వారి వ్యాఖ్యల ద్వారా కనపడడం.. Hon'ble Speaker post is an important post and nobody can question on his decision or on his ruling. మేము చెప్పలేదు అధ్యక్షా, ఈ రోజు సభా కార్యక్రమంలో అందరూ కూడా రూల్స్ అండ్ ప్రొసీజర్స్ తప్పకుండా పాటించే విధంగా కార్యక్రమం చేయాలని అనేక సందర్భాలలో కోరినప్పటికి ఇవాళ పొద్దున జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం, చాలా బాధాకరం. ఏకవచనంతో.. It is not about the Hon'ble Speaker sitting here as an individual, it's against the institution. we have to uphold the dignity of the House, the dignity of the Institution, the dignity of the Chair. This is our responsibility of all Members. సభ్యులకు సంబంధించి ఆదర్శంగా నిలబడాలి. రేపు రాబోయో కాలంలో కూడా ఈ ఛైర్ విషయంలో గానీ, వ్యక్తిగత విషయంలో గానీ మిమ్మల్ని దూషించే కార్యక్రమం చేసినా ఈ రోజు ఒక ఆదర్శనీయమైన కార్యచరణ తీసుకోవాలని మాసభ్యులు కోరారు. ఇప్పుడే డిప్యూటి సీఎం గారు, గౌరవ మంత్రులు, గౌరవ సభ్యులు ప్రతిపాదన చేయడం జరిగింది.

Speaker Sir, I beg to move that under Sub-rule (1) and (2) of Rule 340 of the Assembly Rules that Sri Guntakandla Jagadish Reddy, Member named by the Hon'ble Speaker be suspended from the Services of the House for remainder of the Session.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That under Sub-rule (1) and (2) of Rule 340 of the Assembly Rules that Sri Guntakandla Jagadish Reddy, Member named by the Hon'ble Speaker be suspended from the Services of the House for remainder of the Session."

Those who are for the motion, Please say 'Ayes'

Those who are against, Please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The Motion is carried and the Member named by the Speaker is suspended from the Services of the House for reminder of the Session.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్):- అధ్యక్షా, నిన్న జరిగినటువంటి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నిన్న గవర్నర్ గారి ప్రసంగం ఒక డొల్లగా, పాలనాపరమైన ఆత్మ లోపించినట్లుగా అనిపించింది. గవర్నర్ ప్రసంగం అన్ని అబద్ధాలు, విజయం లేని, దిశానిర్ధేశంలేని ఒక ప్రసంగంగా, ప్రజలకు చేయాల్సినటువంటి ఒక ప్రసంగంగా ఎక్కడ కూడా ఆశలు రేకెత్తించే విధంగా లేకుండా, కొటేషన్‌లు తప్ప ఎక్కడ కూడా కార్యాచరణ లేని ప్రసంగంగా మాత్రమే ఉన్నది. There is no administrative soul, పాలనాపరమైన ఆత్మ ఈ ప్రసంగంలో లోపించిందని తెలియజేస్తున్నాను. గవర్నర్ ప్రసంగం అనేది ఒక విజనరి డాక్యుమెంటరీ లాగా ఉండాలి. వచ్చే ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు గవర్నర్ ప్రసంగంలో ఆవిష్కరించాలి కానీ గవర్నర్ ప్రసంగంలో విజనరీ ఛాయలు ఎక్కడ కూడా మచ్చుకు కూడా కనపడలేదు. ఇది మొక్కుబడి ప్రసంగం, రాష్ట్రానికి దిశా నిర్ధేశం చేసే ముఖ్య అంశాలు ఏమి లేకపోవడం చాలా శోచనీయం.

(ఈ దశలో.. బీఆర్ఎస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

బడ్జెట్ పాస్ చేసుకోవడానికి మాత్రమే ఈ సమావేశాలు తప్ప ప్రజల సమస్యలు చర్చించడానికి కాదనట్టుగా ఈ గవర్నర్ ప్రసంగం కొనసాగింది. నిన్న గవర్నర్ ప్రసంగంలో మొదటి పేరాలో ప్రభుత్వానికి ప్రజల పట్ల నిబద్ధత ఉందని చెప్పుకున్నారు. మరి నిబద్ధత ఉంటే ఆరు గ్యారంటీల సంగతి, వాటికి చట్టబద్ధత ఇచ్చే అంశాల మీద నిబద్ధత ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నాను. ప్రజలు కలలు కన్న అభివృద్ధికి అద్దం పట్టేలా ఈ బడ్జెటు సమావేశాలు ఉంటాయని గవర్నర్ ప్రసంగంలో చెప్పించారు. మరి బడ్జెటు పై చర్చ ఐదు రోజులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రజాసమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీని సమావేశపరచరు, ప్రభుత్వ బిజినెస్ కోసమే అసెంబ్లీ కోసమే నడుపుతున్నారు తప్ప ప్రజాపాలన అంటే ఇదేనా అని అనుమానాలు వస్తున్నాయి. మరి నిజంగా కూడా అనేక ప్రజా సమస్యలున్నాయి. మరి ప్రజా సమస్యల మీద చర్చ జరపడానికి సమయం ఇవ్వకుండా కేవలం బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత మీరు ఇచ్చినటువంటి డిమాండ్, బిల్స్ మీద కేవలం ఐదు రోజుల సమయం మాత్రమే అవకాశం ఇవ్వడం, ప్రజా సమస్యల మీద చర్చలకు మీరు తావు ఇవ్వకుండా చేస్తున్న ప్రయత్నంగా ఉంది. ప్రజా సమస్యల మీద అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయకుండా, ఉన్నటువంటి బడ్జెటు సమావేశంలో కూడా సమయం ఇవ్వకుండా సభ్యుల నుండి ఏరకంగా చర్చను ఆశిస్తారో మాకు అర్థం కావడం లేదు. గవర్నర్ ప్రసంగంలో పేరా 1లో మీరు మా ప్రభుత్వానికి నిబద్ధత ఉందని పదే పదే చెప్పుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి నిబద్ధత అంటే.. ఆరు గ్యారంటీలకు ఆరోజు చట్ట సభలో గౌరవ ముఖ్యమంత్రి గారే ప్రకటించారు. మరి ఇప్పటివరకు చట్ట బద్ధత ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను.

4.00 సా. అధ్యక్షా, గెలిచిన వెంటనే మొదటి సంతకం 6 గ్యారంటీల ఫైల్ మీద ముఖ్యమంత్రి గారు సంతకం చేశారు. తరువాత కేబినెట్‌లో కూడా నిర్ణయం తీసుకున్నట్లుగా మీడియాలో వచ్చింది. చట్ట సభలో మాట్లాడిన తరువాత కూడా వాటికి చట్టబద్ధత కల్పించకపోవడాన్ని, ఇదేనా ప్రభుత్వ నిబద్ధత అని ప్రశ్నిస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రజలు కలలు కనేటువంటి అభివృద్ధికి అవకాశం చేకూర్చే నిబద్ధతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకున్నారు. ఇలా చెప్పుకున్నటువంటి ఈ ప్రసంగంలో 420 హామీల గురించి ఎక్కడా కూడా చర్చించలేదు. ప్రభుత్వం చేస్తామన్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గానీ, ఇచ్చినటువంటి అనేకమైన అంశాల హామీల మీద ఎక్కడ కూడా మాట్లాడకపోవడం చాలా శోచనీయం. ఇదేనా మీకు ఉన్నటువంటి నిబద్ధత అని ప్రశ్నిస్తున్నాము.

గవర్నర్ గారి ప్రసంగం మొత్తం అందరినీ నిరాశ పరిచింది. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఏ అంశాలను కూడా గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టకుండా కేవలం ఇదొక డాక్యుమెంట్ లాగా ప్రవేశపెట్టడం అనేది చాలా బాధాకరంగా ఉంది. ఇందులో ఎక్కడ కూడా ఆత్మ అనేది కనబడటం లేదు అధ్యక్షా. కేవలం స్క్రిప్టు వ్రాసుకొని వచ్చి చదివించినట్లుగా ఉంది. కానీ, ప్రభుత్వం ఇచ్చినటువంటి అనేకమైన అంశాలపై ఎక్కడ కూడా చర్చకు రాకుండా ఇందులో దాటవేసే ప్రయత్నం చేసినట్లుగా కనబడుతోంది అధ్యక్షా.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో అభయం హస్తం పేరిట ఇచ్చినటువంటి గ్యారంటీలు గానీ, అధికారం వచ్చిన తరువాత వారు ఇచ్చినటువంటి అంశాల మీద గానీ ఎక్కడ కూడా చర్చకు రాకపోవడం బాధగా ఉంది.

పురోగమనం, సుపరిపాలన ఎక్కడ కూడా మచ్చుకైనా కానరాలేదు. ఎందుకంటే గవర్నర్ గారి ప్రసంగంలోని పేరా – 2లో చాలా స్పష్టంగా తెలంగాణ పురోగమిస్తోంది అని చెప్పుకున్నారు. మరి ఏ రంగంలో పురోగమిస్తుందో గౌరవ మంత్రివర్యులు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ చెప్పాలని కోరుతున్నాను. ఎక్కడ కూడా పురోగమనం అనేది లేదు. కేవలం మాటలకు, స్క్రిప్టులకు మాత్రమే వ్రాసుకున్నారు తప్ప, పురోగమనం అనేది ఎక్కడ కూడా కనపడడం లేదని తెలియజేస్తున్నాను. అప్పులు చేయడంలో వారు పురోగమించారనేది వాస్తవం. అప్పుల్లో మాత్రమే పురోగమనం గానీ, అభివృద్ధిలో ఎక్కడా పురోగమనం లేదనేది చాలా స్పష్టం అవుతున్నది. కేవలం అప్పులు చేయడం కోసమే ఈ రాష్ట్రం ఏర్పడినట్లుగా, కేవలం సంవత్సరకాలంలోనే రూ.1.02లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి పురోగమిస్తుందని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నా చిత్తశుద్ధి మాత్రం ఈ ప్రభుత్వానికి కనబడటం లేదు.

ఈ రాష్ట్రంలోని పట్టణాల్లో గానీ, గ్రామాల్లో గానీ లోకల్ బాడీస్ టర్మ్ అయిపోయినప్పటికీ కూడా వారికి ఎన్నికలు పెట్టకుండా, ఎక్కడ కూడా లోకల్ బాడీస్ లేకుండా పురోగమనం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, కనీసం ఆ లోకల్ బాడీస్‌కి ఎన్నికలు నిర్వహించే పరిస్థితులు లేకపోవడం చాలా బాధాకరం అధ్యక్షా. అన్నీ ఖాళీలుగా ఉండి, గ్రామీణ ప్రాంతాలు ఎక్కడ కూడా అభివృద్ధికి నోచుకోని పరిస్థితిల్లో ఉన్నాయి. అక్కడ రిప్రజెంటేషన్ లేక సుపరిపాలన లేని పరిస్థితి చాలా స్పష్టంగా కనబడుతోంది. అంతేకాకుండా ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ లేదు.

ప్రభుత్వ పురోగమనం కేవలం గవర్నర్ గారి ప్రసంగంలో మాత్రమే కనబడుతోంది. కానీ, ఎక్కడ కూడా డైరెక్షన్ లేనటువంటి ఈ ప్రభుత్వం గవర్నర్ గారి ప్రసంగం పేరా–4లో సంబంధిత వర్గాల అభిప్రాయాలతో విధానాల రూపకల్పన, నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరమైన మార్గాన్ని నిర్ధారించింది అని చెప్పుకున్నారు. ఏది ఆ స్థిరమైన మార్గం అంటే ఏందో మంత్రులకైనా అర్థం అయితే, వారైనా ఒకసారి ఆలోచన చేసి చెప్పాలని కోరుతున్నాను. పునాదులు, పిల్లర్లను పటిష్టపరచడం, సంబంధిత అభివృద్ధి, వినూత్నమైన స్థిరమైన పురోగతి అంటూ పదాల గారడి చేశారు తప్ప, ఎక్కడ కూడా ఆచరణలో కనబడటం లేదు. ఏది ఆ స్థిరమైన మార్గమని అడుగుతున్నాము. స్థిరమైన మార్గమంటే ఏందో ఒకసారి ప్రభుత్వం వివరిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఇక్కడ రైతులు, యువత, మహిళలు, కార్మికుల అభిప్రాయాలు ఏ అంశాల్లో తీసుకున్నారో చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

సామాజిక పింఛన్ల పెంపు విషయంలో పక్క రాష్ట్రంలో ఉన్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా సంతకం పెట్టినట్లుగా తెలిసింది. అదేవిధంగా ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో పింఛన్ల పెంపు విషయాన్ని ఎక్కడ కూడా మాట్లాడకుండా అప్పుల విషయాన్ని మాత్రం చెబుతున్నారు. అలాంటి అప్పులు పక్క రాష్ట్రంలో కూడా ఉన్నాయి. పక్క రాష్ట్రం వారు కూడా అనేకమైన అప్పులు చేసినటువంటి విషయాన్ని మనం చూశాం. అన్ని అప్పులున్నటువంటి పక్క రాష్ట్రం వారు ఇచ్చినటువంటి మాట ప్రకారం చంద్రబాబు నాయుడు గారు అక్కడి వారికి సామాజిక పింఛన్లు ప్రతి నెల ఇస్తున్నారు. కానీ, మన రాష్ట్రంలో కొత్త పింఛన్ల విషయంలో గానీ, పెంచుతామని చెప్పినటువంటి పింఛన్ల విషయంలో గానీ ఏ నిర్ణయం తీసుకోకపోవడం చాలా బాధాకరంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా కూడా ఇప్పటి వరకు పింఛన్ల విషయంలో కనీసం కసరత్తు చేయాలనే కనీస ఆలోచన లేకపోవడం. దానిపై జూన్‌లోనే గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను బహిరంగ లేఖ వ్రాశాను. కానీ, దానిమీద గౌరవ ముఖ్యమంత్రి గారు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం చాలా శోచనీయం.

ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినా కూడా ఇచ్చిన హామీల మేరకు సామాజిక పింఛనును ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం చాలా బాధాకరంగా ఉంది. రూ. 2,000/– ఉన్న పింఛన్‌ని రూ. 4,000/– చేస్తామని చెప్పారు. అదేకాకుండా ఫిజికల్లీ చాలెంజ్‌డ్ వారికి రూ. 6,000/– చేస్తామని ఒప్పుకున్నారు. సామాజిక పింఛను రూ. 4,000/– గానీ, ఫిజికల్లీ చాలెంజ్‌డ్ వారికి రూ. 6,000/– పింఛన్లు ఇవ్వకపోగా,

కొత్తగా వచ్చిన ఐదు లక్షల దరఖాస్తులకు కూడా కొత్త పింఛను ఇవ్వాలనే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదంటే, ప్రభుత్వం ఏ రకంగా అబద్ధాల మాటలతో, అబద్ధాల గారడితో, అబద్ధాల హామీలతో ఏరకంగా తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు అధికారంలోకి వచ్చారో ఇది చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

అధికారం వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పినటువంటి అప్పటి పిసిసి అధ్యక్షుడు శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వంద రోజులు కాదు కదా 15 మాసాలు దాటినా ఇప్పటి వరకు కొత్త పింఛన్ల విషయంలో గానీ, రెండు వేలుగా ఉన్నటువంటి పింఛన్లను నాలుగు వేలుగా చేస్తామన్న అంశంలో గాని వారు ఎక్కడ కూడా కనీసం ఆలోచన చేయకపోవడం నిజంగా బాధాకరంగా ఉంది. పక్క రాష్ట్రంలో అప్పులు ఉన్నప్పటికీ, వారు ఇస్తున్నప్పుడు మీకు అడ్డంకులు ఏమి వస్తున్నాయో మాకు తెలియడం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తెలంగాణలో ప్రస్తుతం 44 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. సార్ వాళ్లు మాట్లాడాలని అనుకుంటే వారికి మైకు ఇవ్వండి. ఈ రన్నింగ్ కామెంటరీ ఎందుకు? ఇప్పుడు ఆ నిర్ణయం ఏదో తీసుకున్నారు కదా. వారి మీద కూడా తీసుకోండి సార్. వాళ్లకో న్యాయం, వీళ్లకో న్యాయమా సార్? ఈ రాష్ట్రంలో 44 లక్షల మంది పింఛను దారులున్నారు. అందులో 5 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. 5 లక్షల మంది దివ్యాంగులకు ఇస్తామన్న పింఛను ఇవ్వకుండా, కొత్తగా వచ్చిన పింఛన్ల విషయంలో కూడా ఆలోచన చేయకపోవడం బాధాకరం.

మన రాష్ట్రం ఏరకంగా ఉందంటే, కూల్చివేతల విషయంలో, బలవంతంగా భూముల సేకరణ విషయంలో కాంగ్రెస్ మోడల్ అభివృద్ధిగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. అన్నిచోట్ల వాళ్లు వారి పేరాగ్రాఫ్‌లో వ్రాసుకున్నారు. మోడల్ రాష్ట్రంగా, అభివృద్ధికి ఒక మోడల్‌గా చెప్పుకుంటున్నారు. కానీ, ఈ ప్రభుత్వం కేవలం కూల్చివేతల్లో, బలవంతపు భూ సేకరణలో మోడల్‌గా నిలిచింది. ముఖ్యమంత్రి గారి స్వంత నియోజకవర్గంలో సైతం గిరిజన భూముల్ని బలవంతంగా లాక్కున్న పరిస్థితుల్లో ఈరోజు ఉంది. అటువంటి పరిస్థితుల్లో వారిని పరామర్శించడానికి మేము అక్కడికి వెళ్తా ఉంటే, మమ్మల్ని కూడా అరెస్ట్ చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నదంటే, ఏ రకంగా వీళ్లు బలవంతపు భూసేకరణ చేస్తా ఉన్నారో ఇది అర్థం పడుతోంది.

గవర్నర్ గారి ప్రసంగం పేరాగ్రాఫ్-4లో అభివృద్ధికి, సమృద్ధికి దిక్సూచి లాగా ఉండే ఒక మోడల్ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని చెప్పించారు. మరి దేంట్లో వీళ్లు మోడల్‌గా ఉన్నారో మీరు కళ్లారా చూస్తా ఉన్నారు. ఈ మోడల్ కేవలం హైడ్రా పేరు మీద కూల్చివేతలు లేదంటే గిరిజనుల వద్ద బలవంతంగా భూముల సేకరణలో మాత్రమే పెద్దఎత్తున మోడల్‌గా కనపడుతున్నారు తప్ప, ఈ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, వారి సంక్షేమం కోసం, వారికిచ్చిన హామీల కోసం మాత్రం ఆలోచించే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేకపోవడం చాలా బాధాకరం.

భూసేకరణ విషయంలోనే కాకుండా మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరిట కూల్చివేతలు. వంద రోజుల్లో దాదాపు వందల ఇండ్లు కూల్చివేసిన ఘనత ఎవరికైనా ఉందంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికే ఉన్నది. అదేమాదిరిగా 2024 జూలైకి ముందు నిర్మించిన నిర్మాణాలను కూల్చేదే లేదని అంటున్నారు కమిషనర్. దానికి ముందు కట్టుకున్న వాటిని కూల్చరటా. కానీ పేద బడుగు, బలహీన వర్గాలు చిన్న, చిన్న గుడిసెలు వేసుకుంటే, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుంటే వాటిని మాత్రం నిర్ధాక్షిణంగా కూల్చివేస్తున్నారు. అక్కడ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బడాబాబుల దగ్గరకు వెళ్లడానికి మాత్రం వీరికి ధైర్యం లేదు. ఎందుకంటే, బడాబాబుల వెనక ఎంతమంది నేతలున్నారో, నాయకులున్నారో, పెద్ద మనషులున్నారో గానీ, వారి జోలికి వెళ్లడానికి మాత్రం వీరికి చేతులు రావడం లేదు. కానీ, అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలు, పేదవాళ్లు, గుడిసెలు వేసుకొని, చిన్న చిన్న ఇండ్లు కట్టుకున్న వారిని కూల్చడానికి మాత్రం వీరు వెంటనే రాత్రికి, రాత్రి వెళ్లి వందల ఇండ్లు కూల్చడమనేది చాలా బాధాకరం అని తెలియజేస్తున్నాను.

4.10 సా. అంతేకాదు, ఇది కేవలం గిట్టని వారిపై ప్రయోగించే హైడ్రాగా ఉన్నది తప్ప, ఇది నిజంగా మీరు చేస్తామన్నటువంటి మూసీ ప్రక్షాళన కోసమని పేరు మాత్రమే పెట్టారు తప్ప, ఇది మీరు కేవలం కక్ష సాధింపు కోసమే వాడుతున్నట్లుగా కనిపిస్తోంది.

అంతేకాదు, ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలు మరి పాతబస్తీలో తీసుకునేటు వంటి ధైర్యమున్నదా వీళ్ళకి? పాతబస్తీకొక న్యాయం, మరి ఇక్కడున్నటువంటి కొత్తబస్తీకి, ఒక వర్గానికి మాత్రమే మీరు ఈ రకంగా చేస్తున్నారు కదా! పాతబస్తీలో ఉన్నటువంటి అనేకమైన అక్రమ కట్టడాల విషయంలో ఎందుకోసం ఆలోచన చేయడంలేదో ఒకసారి ఆలోచించవలసిన అవసరమున్నది.

అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచిస్తే, అప్పుడు అనుమతు లిచ్చి ఇప్పుడు కూల్చివేతలేమిటని హైకోర్టు ప్రశ్నిస్తే, దానికి సమాధానం లేదు. అంతేకాదు, అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపైన కేసులు పెట్టాలని హైకోర్టు చెప్తే, ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా పెట్టినటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదంటే, ఏరకంగా పాలన నడుస్తోందో ఒకసారి ఆలోచన చేయాలి.

అంతేకాదు అధ్యక్షా, మరి వంద రోజుల్లో మూడు వందల నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా, ఇక్కడున్నటువంటి బడాబాబుల ఇళ్ళకు వెళ్ళాలంటే వారు జంకుతున్నారెందుకో తెలియజేయవలసిన అవసరముంది. అంతేకాదు, ఈరోజు రేవంత్‌రెడ్డిగారి స్వంత అసెంబ్లీ సెగ్మెంట్‌లో కొడంగల్‌లో భూసేకరణ నోటిఫికేషన్ మీద హైకోర్టు స్టే విధించేటువంటి పరిస్థితి ఏర్పడిందంటే, మరి ఇది సరిపోదా అధ్యక్షా, ఏరకంగా ఈ రాష్ట్రప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తున్నదో అనేది చెప్పడానికి ఇది అద్దం పట్టడం లేదా అని అడుగుతున్నాను.

అంతేకాదు, రద్దు అన్నటువంటి ఫార్మాసిటీ అంతలోనే ఫ్యూచర్ సిటీగా ఎందుకు రూపాంతరం చెందుతుందో తెలియజేయాల్సిన అవసరముంది. దాని వెనుకున్నటువంటి మతలబు ఏందో కూడా తెలియజేయాల్సిన అవసరముంది. గతంలో రేవంత్‌రెడ్డి గారు పి.సి.సి. అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ రద్దు అని అన్నారు. కానీ, ముఖ్యమంత్రి అయిన తరువాత ఫార్మాసిటీ అంతలోనే ఫ్యూచర్ సిటీగా ఎట్లా మారిందో..! గతంలో ఉన్నటువంటి ఫార్మాసిటీ కోసం భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం వాటిని రద్దు చేసి, రెండు రోజుల వ్యవధిలోనే మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ జోన్‌గా మార్చాల్సినటువంటి అవసరం ఎందుకొచ్చింది? దాని వెనకున్నటువంటి మతలబేందో కూడా తెలియజేయాల్సిన అవసరముంది. ఎందుకంటే అధ్యక్షా, గ్రామసభలు నిర్వహించలేదు, నిపుణుల సామాజిక ప్రభావం మదింపు చేపట్టకుండా భూసేకరణ చట్టంలోని సెక్షన్ 10(ఎ) ను ఉపయోగించి అత్యవసరంగా భూసేకరణ చేయాలని చూడడం స్వంత ప్రయోజనం కోసం కాకుండా మరేందో తెలియజేయాల్సిన అవసరముంది.

నేను కాదు, అధ్యక్షా, ఈ అంశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా బహిరంగంగానే మాట్లాడినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చాలామంది అనేక అంశాల మీద బహిరంగంగా మీడియాలో మాట్లాడినటువంటి పరిస్థితి ఉందంటే, ఏ రకమైనటువంటి పాలన? సుపరిపాలన నడుస్తూ ఉన్నదో స్పష్టమవుతోంది అధ్యక్షా.

అంతేకాదు అధ్యక్షా, ముచ్చర్లలో రద్దు అన్న ఫార్మాసిటీ, మళ్ళీ కొడంగల్‌లో ఫార్మా క్లస్టర్‌గా ఎందుకు మారిందో సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఫార్మాసిటీ కోసం ముచ్చర్లలో 14 వేల ఎకరాలు సేకరించారు కదా! కాంగ్రెస్ సర్కారు వస్తే ఫార్మాసిటీ రద్దు చేస్తామన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడెందుకు ఫార్మా కంపెనీల కొరకు ఆరాటపడుతున్నారో తెలియజేయవలసిన అవసరముంది. ఈ అంశంలో అనేకమంది నాయకులు కూడా మాట్లాడారు. అయినా కూడా ఇప్పటివరకు దానిమీద ఎలాంటి స్పందన ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేదంటే, ఏవిధంగా వీళ్ళు బుల్‌డోజ్ చేస్తున్నారో దీన్నిబట్టి అర్థమవుతోంది.

అంతేకాదు అధ్యక్షా, ఫార్మాసిటీ రద్దు, ఫార్మాక్లస్టర్ ఏర్పాటు, ప్రభుత్వం ఎందుకని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం లేదు, దీని మీద అందరి అభిప్రాయాలు ఎందుకు సేకరించడం లేదు. రాత్రికి రాత్రి చట్టాలను తీసుకొచ్చి, రాజీవ్‌గాంధీ భూసేకరణ పేరు మీద రాత్రికి రాత్రి ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకొని అనేకమైనటువంటి బలవంతపు భూసేకరణలు చేస్తున్నారు తప్ప, దీని వెనుక ఉన్నటువంటి వాస్తవాలేమిటో, ఎందుకోసమని చేస్తున్నారో, దానిమీద ఒక అఖిలపక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరంగా ఉంది. మరి ముఖ్యమంత్రి గారికి ఫార్మా కంపెనీ మీద సడెన్‌గా ఎందుకంత ప్రేమ ఏర్పడిందో దానికి కూడా సమాధానం చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

ఈరోజు ఒక ఎకరం, రూ. 50 లక్షల నుండి రూ. 70 లక్షలు విలువ చేసేటువంటి భూములు అవి. పాపం, మరి గిరిజనుల దగ్గరకెల్లి భూములు తీసుకొని కేవలం రూ. 15లక్షలు ఎకరానికి ఇస్తామంటే, వాళ్ళు మా ప్రాణాలైనా తీసుకోండి గానీ, భూమి ఇవ్వం అని వాళ్ళు మొండికేసుకొని కూర్చున్నారంటే, ఏరకమైన పరిస్థితులున్నాయో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముందని నేను తెలియజేస్తున్నాను.

తెలంగాణ గుర్తింపు, గౌరవించు చర్యలు.. మన తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనం.

అధ్యక్షా, నిన్న గవర్నర్ ప్రసంగంలో పేరాగ్రాఫ్ 5 నుండి 9 వరకు తెలంగాణ గుర్తింపు గురించి మాట్లాడారు. వారసత్వాన్ని గౌరవించడమనేది టైటిల్ కింద కాంగ్రెస్ సర్కార్ చర్యలను, ఆలోచనా విధానాన్ని చెప్పించే ప్రయత్నం చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను, మరి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవన మంటే, ఈ అంశాలమీద మనం చర్చ చేయవలసిన అవసరమున్నది. ఈ పునరుజ్జీవనం గురించి ఎందుకు విస్మరిస్తోంది? తెలంగాణ పునర్నిమాణమంటే, సాంస్కృతిక పునరుజ్జీవనమే కదా! అలాంటి, కాంగ్రెస్ పాలకులు ఒకసారి గుర్తు తెచ్చుకోవలసిన అవసరముంది. తెలంగాణలో పలు ప్రాంతాల్లో, ప్రజా జీవనం నుండి వచ్చినటువంటి సజీవ పేర్లు అధ్యక్షా, అనేకమైనటువంటి పేర్లను గత పాలకులు తొలగించే ప్రయత్నం చేశారు. భాగ్యనగరం అనే పేరున్నటువంటి దీన్ని హైదర్ పేరుపెట్టి హైదరాబాదుగా, ఏదులాపురంని ఆదిల్ పేరుపెట్టి ఆదిలాబాద్‌గా, ఇందూర్‌ని నిజాంపేరుమీద నిజామాబాద్‌గా .... ఈ రకంగా మార్చినటువంటి పేర్లు, ఎవరైతే బలవంతపు వసూళ్ళు చేసి, బలవంతపు అరాచకాలు చేసినటువంటి ఆ రాజుల పేర్లను మీరు ఇంకా కొనసాగించి, మరి తెలంగాణ పునరుజ్జీవనమంటే ఎట్లయితది? అధ్యక్షా. సాంస్కృతిక పునరుజ్జీవనం జరగాలంటే, మరి గతంలో వాడుకలో ఉన్నటువంటి పేర్లను మళ్ళీ అలాగే తీసుకురావలసి నటువంటి అవసరమున్నది కదా! అధ్యక్షా. ఎప్పటివరకైతే సాంస్కృతిక పునరుజ్జీవనం జరగదో, అప్పటి వరకు నిజమైనటువంటి మనం కోరుకున్నటువంటి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనం రాదు అనేది మా అభిప్రాయం. మరి ఎందుకంటే, మీరొక్కసారి ఆలోచించినట్లైతే, ఎప్పుడూ కూడా పాలమూరు ముద్దుబిడ్డ అని చెప్పుకునేటువంటి రేవంత్‌రెడ్డి గారు మరి మహబూబ్‌నగర్ ముద్దుబిడ్డనని ఎందుకు చెప్పుకోరు? అధ్యక్షా. పాలమూరు ముద్దుబిడ్డగా చెప్పుకుంటారు కదా! అటువంటి పాలమూరు పేరు మహబూబ్‌నగర్‌గా ఉంటే మార్చాలన్న ఆలోచన మీరు ఎందుకు చేయడం లేదు? ఒకసారి తెలియజేయాలి. ఇంతకుముందు బొంబాయిని ముంబాయిగా మార్చుకున్నాం. ఒరిస్సాని ఒడిస్సాగా మార్చుకున్నారు. కలకత్తాను కోల్‌కతాగా మార్చుకున్నారు. అదేవిధంగా మద్రాస్‌ను చెన్నైగా మార్చుకున్నారు. అదేవిధంగా అన్ని రాష్ట్రాలలో వాళ్ళ పాత పేర్లను తెచ్చుకునే ప్రయత్నం చేసి వాళ్ళ తెచ్చుకోగలిగారు గానీ, ఈ తెలంగాణ రాష్ట్రంలో కేవలం పేర్లు మార్చే ధైర్యం మీకు లేదంటే, మీరు కొంతమందికి భయపడతా ఉన్నారా? ఓటుబ్యాంకు కోసం భయపడతా ఉన్నారా? లేకుంటే, ఎంఐఎం పార్టీకి మీరు భయపడతా ఉన్నారా? మాకు అర్థం కావడం లేదు గానీ, మీరు ఎందుకోసమని...

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మరి ఈ పునరుజ్జీవనం విషయంలో మీరు ఎప్పుడైతే ప్రస్తావన చేసిన్రో, మీరు ప్రస్తావన చేసినటువంటి ఈ అంశాన్నే నేను మాట్లాడతా ఉన్నాను. పునరుజ్జీవనం గురించి ప్రస్తావన చేసినప్పుడు మరి ఈ సాంస్కృతిక పునరుజ్జీవనం గురించి మీరు ఎందుకు మాట్లాడడంలేదనే మేము మాట్లాడుతున్నాం.

అంతేకాదు అధ్యక్షా, అనేకమైనటువంటి పేర్లు..., ఆదిలాబాద్‌ని ఏదులాపురంగా, నిజామాబాద్‌ని ఇందూరుగా, జహీరాబాద్‌ని పెద్దఖలి, కరీంనగర్‌ని ఎల్గందులగా, సికిందరాబాద్‌ని లష్కర్‌గా, మహబూబ్‌నగర్‌ని పాలమూరుగా, మహబూబాబాద్‌ని మానుకొండగా... ఉన్నటువంటి పేర్లు అధ్యక్షా ఇవి. ఆ పేర్లన్నింటినీ మార్చుకునే సంగతిని నేనొక్కసారి గుర్తుచేస్తున్నాను. అంతేకాదు, తెలంగాణ సచివాలయం నిర్మాణంలో కూడా గత ప్రభుత్వం, అక్కడున్నటువంటి దాని స్ట్రక్చర్‌లో కూడా టూంబ్స్ పెట్టి, కొంతమందిని సంతోష పెట్టడానికి పెట్టినట్లుగా కనబడిందే తప్ప, వాస్తవంగా ఈరోజున్నటువంటి కన్‌స్ట్రక్షన్ కాకుండా, కొంతమంది ఓటుబ్యాంకు కోసం, కొంతమందిని మభ్యపెట్టుకోవడం కోసం,

కొంతమందిని మెప్పించుకోవడం కోసం సచివాలయం స్ట్రక్చర్‌లో టూంబ్స్‌ని పెట్టడం చాలా బాధాకరం.

అధ్యక్షా, గవర్నరు ప్రసంగంలో పేరా. 10 నుండి 19 వరకు, వ్యవసాయం గురించి... వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పునాది అనే టైటిల్ కింద అన్నీ అబద్ధాలే చెప్పించింది. రైతులందరికీ రుణమాఫీ అమలయినట్లుగా, ఎకరానికి రూ. 12 వేల చొప్పున రైతులకు పంటపెట్టుబడి సాయం చేస్తున్నట్లుగా రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది అధ్యక్షా. మరి వాస్తవాలు ఏమిటో ఒకసారి చర్చ చేయవలసిన అవసరముంది. ఈ రాష్ట్రంలో రుణమాఫీ పేరుమీద కనీసం రూ. 42 వేల కోట్లు అవసరముంటే, కేవలం రూ.26 వేల కోట్లు మాత్రమే వెచ్చించి, దాదాపు 40% మంది రైతులకు ఈరోజు రుణమాఫీ జరగకుండా రైతులంతా ఇబ్బంది పడతా ఉంటే, వీళ్ళు మాత్రం ప్రసంగంలో వంద శాతం మేము రుణమాఫీ చేశామని చెప్పుకునే ప్రయత్నం చేయడమంటే, ఇది నిజంగా సిగ్గుచేటని నేను తెలియజేస్తున్నాను.

అంతేకాదు, వీళ్ళు ఎకరానికి రూ. 12 వేల చొప్పున రైతులకు పంటపెట్టుబడి సహాయం చేస్తున్నట్లుగా చెప్పుకున్నారు కదా! అధ్యక్షా, గతంలో వీళ్ళిచ్చిన ప్రామిస్ ప్రకారం, ఎకరానికి రూ. 15 వేల ఇస్తామని, చివరికి రూ. 12 వేలని చెప్పి, మొన్న ఖరీఫ్‌లో ఇవ్వలేదు, ఇప్పుడు రబీలో కూడా ఇప్పటి వరకు పూర్తిగా ఇవ్వలేని పరిస్థితి అధ్యక్షా. దానికోసం, భూమిని తాకట్టు పెట్టి, రూ. 10 వేల కోట్లు తీసుకొచ్చి, వాటన్నింటినీ కేవలం రైతుబంధు కోసం వాడతామని చెప్పినటువంటి ఈ ప్రభుత్వం అధ్యక్షా, ఆ డబ్బులన్నీ ఈరోజు గుత్తేదారులకిచ్చుకొని, రైతులని మోసం చేసిన మాట వాస్తవం కాదా! అని తెలియజేస్తున్నాను. ఇది నేనొక్కడినే కాదు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరిగే వాళ్ళ నియోజకవర్గాలలో కూడా వాళ్ళ రైతులు నిలదీసేటువంటి పరిస్థితి ఉంది అధ్యక్షా. వాళ్ళ మనుషులు వాళ్ళకు తెలుసు. వాళ్ళు కూడా గ్రామాలకు వెళ్ళినప్పుడు ఆ రైతులు వాళ్ళని నిలదీస్తున్నారధ్యక్షా. తప్పకుండా నిలదీస్తున్నారధ్యక్షా. గతంలో ఉన్నటువంటి ఖరీఫ్ గానీ, మొన్న రబీ గానీ, ఎన్నికలకు ముందు మీరిచ్చినటువంటి రూ. 10 వేలకు మరో రూ.5 వేలు కలిపిస్తామనే అంశంగానీ, అన్ని అంశాలలో కూడా పూర్తిగా వైఫల్యం చెంది, వారు కనీసం వేల కోట్ల రూపాయలు విలువైనటువంటి భూములను తాకట్టు పెట్టి, ఈరోజు ఆ తాకట్టు పెట్టినటువంటి డబ్బులను రైతులకు ఇవ్వలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందనంటే, రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా రైతాంగాన్ని మోసం చేస్తున్నదో అనేది ఈ సభ ద్వారా నేను రైతాంగానికి తెలియజేస్తున్నాను.

4.20 సా. అంతేకాదు, ఏ రైతు ఓట్లతోనైతే వీరు గెలిచారో, ఆ రైతులకు పూర్తిగా, ఒకవైపు ఋణ మాఫీ చేయకుండా, మరొక వైపు రైతు బంధు ఇవ్వకుండా, అదే మాదిరిగా రైతు కూలీల విషయంలో కూడా వారికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి వారిని కూడా మోసం చేసిన సంగతి గుర్తు చేస్తున్నాం అధ్యక్షా. కౌలు రైతులకు డబ్బులిస్తామని చెప్పి, కౌలు రైతులను ఐడెంటిఫై చేస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం కౌలు రైతులను విస్మరించింది. కౌలు రైతుల విషయంలో స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రిగారు ఢిల్లీ నుండి చెబుతున్నారు, వారు వెళ్ళి ఓనరుతో మాట్లాడుకోమంటున్నారు. ఓనరుతో ఏం మాట్లాడుతారు? వారికొచ్చే రైతుబంధును ఏమైనా పంచి ఇస్తారా? ఇది ఏ రకంగా న్యాయం అని అడుగుతా ఉన్నాను. కేవలం రైతులను ఓటు బ్యాంకుగా మార్చుకొని, రైతులను మోసం చేసి, రైతుల ఓట్లు దండుకొని, ఈరోజు అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించడం నిజంగా బాధాకరం. ఎట్టి పరిస్థితుల్లో రైతులు మిమ్మల్ని క్షమించబోరని తెలియజేస్తున్నాను.

ఆరోజు దేవుళ్ళ మీద ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి గారు వంద శాతం అందరికీ ఋణ మాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు దేవుళ్ళను కూడా మోసం చేసిన పరిస్థితి కనబడుతా ఉంది. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి వంద శాతం ఋణ మాఫీ చేస్తామని, దానికి 42 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెప్పినటువంటి వ్యక్తి, ఆరోజు గాంధీ భవన్ సాక్షిగా రూ. 42 వేల కోట్లు కాదు 40 వేల కోట్లు సరిపోతదని చెప్పిన వ్యక్తి, మరి రూ. 40 వేల కోట్లు కూడా ఈరోజు మంజూరు చేయకుండా కేవలం రూ. 26 వేల కోట్లతోటి, మరి బయటనైతే రూ. 20 వేల కోట్ల రూపాయలని చెప్పి ఆర్థికవేత్తలు చెబుతా ఉన్నారు, మీరు రూ. 26 వేల కోట్లు అంటున్నారు. రూ. 20 వేల కోట్లలో ఈరోజు అరవై శాతమే మీరు పూర్తి చేశారు. మిగిలిన నలభై శాతం ఋణ మాఫీ ఎప్పటిలోపు చేస్తారనేది

చెప్పకుండానే గవర్నర్ ప్రసంగంలో పూర్తిగా మాఫీ చేసినట్లుగా మీరు అబద్ధాలు చెప్పడం చాలా బాధాకరంగా ఉంది.

ఈరోజు ఇది ప్రజా పాలన కాదు, ఇది కేవలం మోసాల పాలనలా ఉన్నది. రేవంత్ రెడ్డిగారు చేస్తున్నదేమైనా సరే కేవలం మాటలకు మాత్రమే పరిమితమైతా ఉన్నది తప్ప, చేతలలోకి మాత్రం రావడం లేదని తెలియజేస్తున్నాను. ఇది పాపాల కాంగ్రెస్ లాగా ఉన్నది. కేవలం అబద్ధాలు చెప్పి పాపాలు చేసే విధంగా ఉన్నదే తప్ప, అమలు రవ్వంత, మాటలు బారెడంతా, చేతలు బెత్తడంతా, ఋణమాఫీలే కాదు రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సహాయం చేసి, రైతు భరోసా పథకం, పంటలు బోనస్ హామీ, ఇవాళ రైతులకిచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ మభ్యపెడుతూ మోసం చేస్తోంది. ఇచ్చిన హామీలకు సంబంధించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా 80 వేల కోట్ల రూపాయలు అన్నదాతలకు బకాయిపడింది. రైతులకిచ్చిన హామీలను అమలు చేసే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉంటే, తక్షణమే ఈ వాగ్దానానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాను. మీరు చట్టబద్ధత కల్పించినట్లైతేనే ఎవరికైనా అధికారికంగా దీని మీద మాట్లాడే అవకాశముంటుంది. రేపు నిలదీసే అవకాశముంటుంది, అవసరమైతే కోర్టుకు వెళ్ళి డైరెక్షన్స్ తెచ్చుకునే అవకాశ ముంటుంది. చట్టబద్ధత కల్పిస్తామని, చట్టబద్ధత కల్పించకుండా అసెంబ్లీ సాక్షిగా మాట్లాడి కూడా, చట్టబద్ధత కల్పించకుండా మోసం చేయడం మోసం కాదా? మరింకేమైతదో చెప్పాల్సిన అవసరముంది. గద్దెనెక్కి 15 నెలలు దాటింది, రైతు హామీల అమలు చేయలేని రాష్ట్ర సర్కారు ఏరు దాటక ముందు ఓడ మల్లన్న, ఏరు దాటిన తరువాత బోడి మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ రైతుల విషయంలో వ్యవహరిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓరుగల్లులో భారీ బహిరంగ సభ నిర్వహించి, తమ పార్టీ అధికారంలోకి వస్తే, అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పి రైతు డిక్లరేషన్ పేరు మీద లెక్కలు మిక్కిలిగా హామీ ఇచ్చింది. మరి కాంగ్రెస్ హామీలను నమ్మిన రైతులు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టిస్తే, ఈరోజు గెలిచిన తరువాత పూర్తిగా రైతులను విస్మరించడం చాలా బాధాకరంగా ఉంది. రైతులందరికీ ఋణ మాఫీ కాలేదని 60 శాతం మందికి ఋణ మాఫీ జరిగిందని, ఇంకా 40 శాతం మందికి ఋణ మాఫీ జరగాలని చెప్పి రైతులు ఒకవైపు ఆందోళన చెందుతా ఉంటే, పూర్తిగా ఋణ మాఫీ జరిగినట్లుగా గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పించడం బాధాకరంగా ఉంది.

అంతేకాదు, ఈరోజు ఋణ మాఫీ రివ్యూ మీటింగ్‌లో సీ.యం. రేవంత్ రెడ్డిగారు చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మందికి ఋణ ఖాతాలున్నాయన్నారు. మరి వాటిని కూడా మీరెందుకు విస్మరించారు? ఖరీఫ్ సీజన్‌లో భరోసా ఎగ్గొట్టి మీరు, ఖరీఫ్ సీజన్‌లో ఋణ మాఫీ డబ్బులను డైవర్ట్ చేసి, ఒక వైపు ఖరీఫ్ సీజన్‌లో మీరు ఎగ్గొట్టిన సంగతి చెప్పకుండా, ఋణ మాఫీ చేశామంటున్నారు కదా, మరి ఖరీఫ్ సీజన్‌లో రైతులకివ్వాల్సిన డబ్బులు, ఎప్పుడిస్తారని మాత్రం మేము ప్రశ్నిస్తున్నాం.

కౌలు రైతులకు మొండి చేయి. మరి ఈసారి భరోసా లేనట్లే, అదే విధంగా, కౌలు రైతులకిస్తామన్న గుర్తింపు కార్డులివ్వమని మేము అడుగుతున్నాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులిస్తామని చెప్పి, తెలంగాణ వ్యాప్తంగా 15 లక్షల మంది కౌలు రైతులున్నారని, అయితే భూ యజమాని నుండి సాగు నిమిత్తం, భూమిని కౌలుకు తీసుకున్నట్లు లిఖితపూర్వకంగా ఆధారాలుండవు కాబట్టి, వారికి బ్యాంకు లోన్స్ కానీ, ఎలాంటివి వారికి రావు కాబట్టి, వారికి ఇంతకు ముందున్నటువంటి చట్టం Land License Cultivation Act,2011.. అది కాంగ్రెస్‌లో తీసుకువచ్చినటువంటి చట్టం. ఆ చట్టాన్ని ఎందుకు విస్మరిస్తా ఉన్నారు? ఆ చట్టాన్ని ఎందుకు అమలు చేస్తలేరు? గతంలో బీఆర్ఎస్ కూడా అదే మాదిరిగా దానిని విస్మరించింది, మీరు కూడా దానిని విస్మరించి, ఆ చట్టాన్ని ఎందుకు అమలు చేస్తలేరో చెప్పాల్సిన అవసరముంది. రైతులకు లోన్ ఎలిజిబులిటీ కార్డులు కూడా మీరిస్తామని చెప్పి మ్యానిఫెస్టోలో పెట్టి మోసం చేసిన సంగతి కూడా నేను ఒక సారి మీకు గుర్తు చేస్తున్నాను.

కోటి మందికి పైగా రైతాంగం అందరికీ మోసం జరిగింది. రైతు భరోసా ఇస్తామని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కూడా మరిచిపోవడం వల్ల దాదాపు కోటి మంది రైతులు మోసపడ్డారని తెలియజేస్తున్నాను.

పది పంటలకు బోనస్ ఇస్తామన్నారు. కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని చెప్పారు. అది కూడా పూర్తిగా అమలు చేసే పరిస్థితుల్లో లేరు. సన్న వడ్లు అమ్మినటువంటి రైతులకు

కూడా 50 శాతం మందికి బోనస్ వచ్చింది. మిగిలిన వారికి బోనస్ రాలేదు. పది పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి, పూర్తిగా బోనస్‌ను విస్మరించిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. ఎక్కువగా తెలంగాణ ప్రాంతంలో దొడ్డు వడ్లనే సాగు చేస్తారు. కేవలం ఒక ఇరిగేషన్ మంత్రిగారి ఇలాకాలో మాత్రమే సన్న వడ్లను పండిస్తారనుకుంటా, కాబట్టి వారు సన్న వడ్లకే ఇచ్చుకున్నారు తప్ప, మా లాంటి ప్రాంతమంతా కూడా దొడ్డు వడ్లే పండిస్తారు కాబట్టి, దొడ్డు వడ్లకోసం ఎందుకు బోనస్ విషయంలో మాట్లాడుతలేరు తెలియజేయాల్సిన అవసరముంది. సాగు నీటి ఎద్దడి ...

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, మా ప్రాంత రైతులను అవమాన పరుస్తున్నారు. మా ప్రాంతంలో సన్న వడ్లు పండుతాయి. లెక్కతీయండి, చెప్పండి సార్. నీ నియోజకవర్గంలో పండక పోవచ్చు, వాళ్ళు కూడా పండిస్తున్నారు. నిర్మల్‌లో ఎంత ఉన్నదో లెక్క చెబుతాను అధ్యక్షా. సన్న వడ్లు పండించే దానికి ప్రాంతంతో సంబంధం లేదు. మా నియోజకవర్గం, మా ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా పండుతాయి. పక్క జిల్లాలో ఉత్తర తెలంగాణలో సన్న వడ్ల ప్రొడక్షన్ చాలా ఉంది, ఒక నల్లగొండ మాత్రమే కాదు. తెలంగాణ ప్రాంత..

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (మైకు లేకుండా):- సన్న వడ్లకు ఇవ్వద్దనే అంటున్నాడు కదా..

శ్రీ పొన్నం ప్రభాకర్:- వద్దంటున్నారా.. సన్న వడ్లకు ఇవ్వద్దనేది బీజేపీ స్టాండ్ అయితే, సార్ మేము వారి సహకారం తీసుకోవడం లేదు. మేము మహేశ్వర్ రెడ్డిగారిని ఏమి కోరుతామంటే తెలంగాణ..

(తాము అనని మాటలను అన్నాం అంటున్నారంటూ బీజేపీ సభ్యుల నుండి అంతరాయం)

లేదు, అంటున్నారా అని అడుగుతున్నాను. అన్నారనట్లేదు. అధ్యక్షా మీ ద్వారా ఒకటే కోరుతున్నాను. మా పెద్దలు, గౌరవనీయులు బీజేపి పక్ష నాయకులకు మీద్వారా ఇక్కడ ఎంత సేపు మాట్లాడినా దయచేసి మీరు కేంద్రం నుండి రాష్ట్రానికి ఏమైనా తీసుకువచ్చే ప్రయత్నం చేయండి. కేంద్రం నుండి ఫండ్స్ తీసుకువచ్చే ప్రయత్నం చేయండి. హైదరాబాద్ కే లియే కుచ్ పైసే దేనే కేలియే మాంగ్తే ..

మెట్రో ఉంది. మూసీ ఉంది. వాటికేమైనా పైసలు తీసుకురానికి కిషన్ రెడ్డిగారిని మోటివేట్ చేసి అడగండనే మాట ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలంగాణ ఈ దేశంలో 29వ.. నూతనంగా ఏర్పడ్డ చిన్న రాష్ట్రం. ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి పది సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీ అడుగతలేదనే కారణం మీద, ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలుస్తలేరనే కారణం మీద, తప్పించుకోవడానికి ఇద్దరికీ అవకాశముండే, ఇవాళ మేము ప్రధాన మంత్రిగారిని, మంత్రులని అనేక సందర్భాలలో కలుస్తా ఉన్నాం. ఇక్కడ ఈ రాష్ట్రానికి నిధులు అవసరమున్నాయి. కేంద్రం నుండి నిధులు తీసుకురావలసిందిగా గౌరవ శాసన సభ సభ్యులను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- పొన్నం ప్రభాకర్‌గారు సబ్జెక్టును డీవియేట్ చేస్తున్నారు. నేను చాలా స్పష్టంగా మ్యానిఫెస్టోలో పది పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి.. పది పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి మీరు మ్యానిఫెస్టోలో పెట్టుకొని, అందరినీ, రైతులను మోసం చేసి బోనస్ ఇవ్వకుండా, కేవలం సన్న వడ్లకు ఇస్తా ఉన్నారు, దొడ్డు వడ్లకు ఎందుకు ఇవ్వడం లేదు, మక్కలకెందుకు ఇవ్వడం లేదు, గోదుమలకెందుకివ్వడం లేదు, జొన్నలకెందుకు ఇవ్వడం లేదు? మీరిస్తామన్నటువంటి పది పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని మాత్రం నేను ప్రశ్నించాను.

ఇకపోతే, కేవలం కొన్ని నియోజకవర్గాల్లో సన్న బియ్యం నాగార్జునసాగర్ క్రింద సన్న వడ్ల వేస్తారు కాబట్టి, మరక్కడున్నటువంటి మంత్రి influenceతోటో, లేకుంటే నల్లగొండ జిల్లాలో ఎక్కువ పండుతాయి కాబట్టి వాళ్లేమైనా సన్న బియ్యంకి ఇప్పించుకున్నారా? మా ప్రాంతం, మిగిలిన ప్రాంతంలో సన్న బియ్యం చారాన పండితే, దొడ్డు బియ్యం బారాణా పండిస్తారు. ఎందుకంటే, ఈల్డ్ దొడ్డు బియ్యంకి ఎక్కువ వస్తుంది. ఒక్క ఎకరానికి 30-40 క్వింటాలు దొడ్డు బియ్యం వస్తుంది, సన్న బియ్యం కేవలం 20 క్వింటాలు వస్తుంది కాబట్టి, మా రైతులంతా కూడా దొడ్డు బియ్యం పండిస్తారు. అలాంటిది దొడ్డు బియ్యంకి ఎందుకు బోనస్ ఇవ్వడం లేదు? ఎప్పటికల్లా బోనస్ ఇస్తారనేది మేము ప్రశ్నిస్తా ఉన్నాం. ఈరోజు ఒక్కటే అడుగుతా ఉన్నాం. రైతులకు మీరు చేసిన అనేకమైన భరోసాలు,

ఆ భరోసాల గురించి పొన్నం ప్రభాకర్‌గారు మాట్లాడరు. ఎందుకంటే ఇప్పటివరకు అనేక అంశాలు చెప్పాను. మరి ఆయనను అడగమనండి ఆయన నియోజకవర్గంలో అందరికీ ఋణమాఫీ జరిగిందా? అందరికీ రైతు భరోసా వచ్చిందా? ఖరీఫ్ సీజన్‌లో ఇచ్చారా?

(అంతరాయం)

శ్రీ పొన్నం ప్రభాకర్ (మైక్ లేకుండా):- రూ. 2 లక్షల లోపు వారికి ఋణ మాఫీ జరిగింది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- మీ నియోజకవర్గంలో ఇచ్చారు, మా నియోజకవర్గంలో ఇవ్వరా? మీరు ఖరీఫ్ సీజన్‌లోగానీ, రబీ సీజన్‌లోగానీ మీరు ఇస్తామన్నటువంటి రైతుబంధు ఇచ్చారా? ఎక్కడిచ్చారు? ఎప్పుడిస్తారు?

4.30 సా. మార్చి లోపల ఏమిస్తారు? ఖరీఫ్ పంటకి కూడా ఇస్తారా? ఖరీఫ్ డబ్బులు ఎగ్గొట్టినట్టేనా? ఖరీఫ్ డబ్బులు ఇవ్వరంట, ఈ రబీ పంటకి కూడా మొన్న పదివేల కోట్లు తీసుకొచ్చారు అధ్యక్షా. మన రాష్ట్ర భూములు తాకట్టు పెట్టి, మన రాష్ట్రవేల కోట్ల రూపాయల విలువ చేసే భూములు తాకట్టు పెట్టి మీరు తీసుకొచ్చిన పదివేల కోట్ల రూపాయలని కేవలం రైతు బంధు పథకం కోసమే తీసుకొస్తున్నామని చెప్పిన మీరు, ఈరోజు రైతుబంధు కోసం ఇవ్వకుండా ఆ డబ్బుని ఏ గుత్తేదారునికి పంచారో, ఎందుకు పంచారో చెప్పమని అడుగుతున్నాను.

ఏ పర్పస్ కోసం అయితే మీరు లోన్లు తెచ్చారో ఆ పర్పస్ కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదని అడుగుతున్నాను. మీరు ఈ రకంగా ఈ రాష్ట్రంలో దాదాపు లక్షా ఏభైవేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అప్పు చేసింది కాబట్టి మేము కూడా చేస్తున్నామంటే, గత ప్రభుత్వం తప్పు చేసి ఉండొచ్చు, కానీ మీరు కూడా అదేబాటలో ఎందుకు నడుస్తున్నారు? వాళ్ళు పది సంవత్సరాలల్లో ఆరున్నర లక్షల కోట్లో, ఏడు లక్షల కోట్లో అప్పు తీసుకొస్తే మీరు ఒకే సంవత్సరంలో లక్షా నలభై రెండు వేల కోట్ల అప్పుచేయడమే కాకుండా సభలో డెప్యూటీ సిఎం గారు ఆ విషయం చెప్పారంటే ఈ రాష్ట్రం ఏ రకంగా అప్పుల బాటలో నడుస్తున్నదో దీన్ని బట్టి స్పష్టంగా అర్థమవుతున్నది. మీరు కాంపిటీషన్లో అప్పు తీసుకొస్తున్నారు....

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు సభని తప్పుద్రోవ పట్టించేందుకు అప్పులు తీసుకొచ్చామనే మాట చెపుతున్నారు. ఈరోజు గవర్నరు గారి ప్రసంగంలో ధన్యవాదాలు చెప్పే సందర్భంలో మేము వారిని ఒకటే కోరుతున్నాము. మీరు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ సభ్యులు. మీరు చెపుతున్నారుగా., భూమిని తాకట్టు పెట్టి అప్పులు తీసుకొస్తున్నామని. ఇవన్నీ ఓవర్‌కమ్ కావాలంటే మీ సహకారం కావాలి. గతంలో కేసీఆర్ గారు అడగలేదనే కారణం మీద తప్పించుకునే పరిస్థితి ఉంది. కానీ ఈరోజు మేము అడుగుతున్నాము. ఈ సభలో, సభ ద్వారా తీర్మానం చేస్తున్నామధ్యక్షా.

ఇప్పుడు బడ్జెట్ సమావేశాలు నడుస్తున్నాయి. ఒక ప్రతినిధుల బృందం వెళ్ళి.. కొన్ని అంశాలను ముఖ్యమంత్రిగారు, కేబినెట్ మంత్రులు అనేక సందర్భాలలో చెపుతున్నారు. మీరు వారికి ఆ విధంగా సూచనలు చేయండి అధ్యక్షా. ఈ తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహేశ్వర రెడ్డి గారు ఎప్పుడూ రాష్ట్రపరిస్థితులను వక్రీకరించే ప్రయత్నమే కాకుండా కేంద్రం నుంచి ఇవి తెచ్చామని ఈ సభలో ఛాతీ నిలబెట్టి చెప్పే సందర్భం రావాలని కోరుకుంటున్నాను. సభ్యులందరూ వారికి చప్పట్లు కొట్టి మహేశ్వర రెడ్డి బాగా కొట్లాడారు, బీజెపి నాయకులు కేంద్రంతో కొట్లాడి ఇవి తీసుకువచ్చారని మా అందరితో చప్పట్లు కొట్టించుకునే విధంగా వారు చేయాలని మేమందరం కూడా ఈరోజు వారిని కోరుతున్నాము అధ్యక్షా.

అది చేయమని మేము కోరుతున్నాము తప్ప.. ఎస్., రైతుబంధు కొరకు తెచ్చాము ఇప్పుడు పేమెంట్లు చేస్తున్నాము. రెండులక్షల రూపాయల లోపల రుణమాఫీ ఎక్కడైనా కాకపోతే చెప్పండి. రెండు లక్షల లోపల ఉన్న రుణమాఫీ ఒక కుటుంబంలో ఉంటే అవన్నీ కూడా తీర్చాము. ప్రభుత్వ పక్షాన ఈ సభలో కూడా ఆ మాట చెపుతున్నాను. ఎన్నికల మానిఫెస్టోలో మేము రెండు లక్షల రూపాయల లోపల ఉన్న వారికే రుణమాఫీ అని చెప్పాము. ఆన్‌లైన్లో ఆ డేటా కూడా ఉంది అధ్యక్షా. ఏ ఊర్లో ఎంతమంది రైతులకు రుణమాఫీ అయిందో.. నిర్మల్ నియోజకవర్గం మొత్తం.. ఎక్కడైనా ఎవరైనా శాసన సభ్యులు

కోరుకుంటే మొత్తం డేటా తెప్పించి వారి చేతుల్లో పెడతాము అధ్యక్షా. కాబట్టి ప్రతిపక్ష శాసన సభ్యులను నిర్లక్ష్యం చేయాలని మాకేమీ లేదు అధ్యక్షా. కాబట్టి మళ్ళీ మళ్ళీ నేను కోరేది ఏమిటంటే మహేశ్వర రెడ్డి గారు తెలంగాణ శాసన సభ భారతీయ జనతా పార్టీ నాయకునిగా కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే అందరం కూడా ఏకగ్రీవంగా మద్ధతునిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, పొన్నం ప్రభాకర్ గారు మళ్ళీ మళ్ళీ సబ్జెక్టును డీవియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఈ చర్చ వచ్చినపుడు నేను చెప్పాను అధ్యక్షా. దాదాపు ఈ రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల రూపాయలు కేంద్రం సహాయం చేసింది, నిధులు ఇచ్చింది. ఇక్కడ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని వాటన్నిటి మీద గతంలో చర్చ జరిగినపుడు నేను అనేక సార్లు చెప్పడం జరిగింది. ఈరోజు కూడా మీ ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ ప్రకారం 52 వేల కోట్ల రూపాయల, జి.డి.పి 3.5 శాతం మీకున్నటువంటి రూ. 52 వేల కోట్ల రూపాయలకు గానూ మీరు లక్షా నలభై రెండు వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చినట్లు స్వయంగా డెప్యూటీ సిఎం, ఫైనాన్స్ మినిస్టరు భట్టివిక్రమార్కగారు చెప్పారంటే మీరు ఏ విధంగా డీవియేషన్ చేసి ఏ రకంగా మోసం చేసి లోను తీసుకువచ్చారో చాలా స్పష్టం అవుతా వున్నది అధ్యక్షా.

నేను ఒక్కటే అడుగుతున్నాను అధ్యక్షా. లక్షా నలభైరెండు వేల కోట్ల రూపాయలు మీరు తీసుకువచ్చిన తరువాత కూడా మీరు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాల హామీని నెరవేర్చకుంటే, అధికారంలోకి రావడానికి మీరు అబద్దాలు చెప్పి, అధికారంలోకి రావడానికి ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి, అధికారాన్ని చేజిక్కించుకోవడానికి మీరు చేసిన తప్పిదాలన్నీ కూడా.. ఈరోజు మమ్మల్ని కేంద్రం నుంచి నిధులు తీసుకురండి అంటే, మిగతా రాష్ట్రాలకు ఇచ్చినట్లు గానే మన రాష్ట్రానికి కూడా కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది. అయినప్పటికీ కూడా మీరు ఇంకా నిధులు కావాలి అంటే .. నేను ఒక్కటే అడుగుతున్నాను అధ్యక్షా. నిన్న ముఖ్యమంత్రిగారు స్వయంగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను పేపర్లో చూశాను అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ఏమన్నారు, వాళ్ళంతా అప్పులు తీసుకువచ్చి మా ఆర్థిక వ్యవస్థకు కాన్సర్ తెచ్చి పెట్టారు. మాది సిక్స్ ప్యాక్ కాదు. ఈరోజు కాన్సర్ వ్యవస్థ ఉన్నది. మేము ఈరోజు కట్టే పరిస్థితి లేదు. వాస్తవాలు చెపుతున్నాము అన్నారు. గతంలో ఇది మీకు తెలవదా అధ్యక్షా? గతంలో మీకు తెలవకుండానే హామీలు ఇచ్చారా? ఏదో అధికారం కోసం ఈరోజు మీరు హామీలు ఇచ్చి మాతోని చేతకాదు అంటే.. మీకు చేతకాకుంటే మాకు చేతకాదు, మేము రాజీనామా చేస్తాం, మేము డిజాల్వ్ చేస్తాం, అందరం కలిసి వాస్తవాలన్నీ బయటపెట్టి అయిన కాడికే చెప్తాం, మేము ఏమి చేయగలిగితే అవే చెప్తాం అని ఎన్నికలకు రండి దమ్ముంటే. సభని డిజాల్వ్ చేయండి, రాజీనామా చేయండి. ఈ ప్రభుత్వాన్ని డిజాల్వ్ చేసి రండి, ఎన్నికలకు పోదాం. ప్రజలు ఎవరికి పట్టం కడతారో..

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఆ సభలో నేను కూడా ఉన్నాను. సభలో మేము ఏ పథకాన్నీ కూడా ఆపుతున్నామని చెప్పలేదు. ఉన్న సమస్యను నూతనంగా ఉద్యోగాలు పొందుతున్న వారికి చెప్పే ప్రయత్నం చేశాము. తద్వారా మీరు ఎన్ని సమస్యలు ఉన్న విద్యా బోధనను సక్రమంగా అందించాలని నూతనంగా ఉద్యోగానికి ఎంపికైనటువంటి అధ్యాపకులకు చెప్పాము. ఆ సభలో నేను కూడా ఉన్నాను అధ్యక్షా. ఇప్పుడొక్కటే కోరుతున్నాము. అప్పులు ఉన్నాయని తెలుసు. ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాము. కాంగ్రెసు పార్టీకి అనుభవ పూర్వకంగా పరిపాలించే అనుభవం ఉన్నది కనుక వీటన్నిటినీ ఓవర్‌కమ్ చేసుకుంటూ.. అధ్యక్షా, పాత పథకాలను కొనసాగిస్తున్నామా? లేదా! షాదీ ముబారక్ కావచ్చు, కళ్యాణలక్ష్మి కావచ్చు, రైతు బంధు కావచ్చు, కొత్త 200 యూనిట్ల పథకం కావచ్చు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం కావచ్చు, రైతు బోనస్ కావచ్చు, రైతు రుణ మాఫీ కావచ్చు ఇన్ని కార్యక్రమాలు మేము జరుపుతలేమా? ఇన్ని కార్యక్రమాలు జరిగే సందర్భంలో చేదోడుగా ఒక పెద్దన్న లాగా లేకపోతే రాజకీయ పార్టీ బీజెపి ఫెడరల్ సిస్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అడిగితే దాన్ని మీరు విమర్శిస్తే ఎట్లా అధ్యక్షా? ముఖ్యమంత్రిగారు అక్కడ ఏమీ అనలేదు. అక్కడ ఉన్న ఆర్థిక పరిస్థితిని బాగా గొప్పగా చూపించినారు. భవనాలు కట్టో, లేకపోతే అందమైన భవనాలతో తెలంగాణ ఆర్థికంగా గొప్పగా ఉన్నదనుకున్నారు.. ఇది కొంత ఇబ్బందికరంగా ఉన్నది, అయినా అన్నీ అధిగమిస్తున్నాం, చేస్తామని చెప్పారు అధ్యక్షా. మేము ఎక్కడా కూడా తప్పించుకునే

ప్రయత్నం చేయడం లేదు. ఇక్కడ ఈ సభలో నేను ఉన్నాను కాబట్టి నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, మళ్ళీ అవే అబద్ధాలు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. మళ్ళీ అదే మాట అధ్యక్షా. గౌరవ మంత్రిగారు, ఒక కేబినెట్ మంత్రిగారు ఈ రకంగా తప్పు మాట్లాడి, అబద్ధం మాట్లాడి మొత్తం వంద శాతం రుణ మాఫీ జరిగింది అని చెపుతున్నారు అధ్యక్షా. నిర్మల్ గురించి చెపుతున్నారు కదా అధ్యక్షా, మరి ఎప్పుడు వెళదామో చెప్పమనండి. నిర్మల్‌లో అందరికీ రుణమాఫీ అందిందా? అక్కడే కూర్చుని మీటింగు పెడదాము. రుణమాఫీ రాని వాళ్ళందరినీ తీసుకొచ్చి అక్కడే వారి ముందు నిల్చోపెడతాం, మరి మీరు దానికి సిద్ధమా అని అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, బీజె.ఎల్.పి నాయకులు మహేశ్వర రెడ్డి గారు సభను ప్రక్కదోవ పట్టిస్తున్నారు. కూర్చోండి సార్ (శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి గారిని ఉద్దేశించి). అంత ఆవేశం ఎందుకు?

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- ఓకె సార్, మీరు చెబితే కూర్చుంటాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మేము మా ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ఈరోజు పొన్నం ప్రభాకర్ గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ ఫెడరల్ సిస్టంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఈ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులని, అదేవిధంగా బీజెపి పార్టీ తరపున శాసన సభ్యులు ఎన్నుకోబడ్డారు. వారికి కూడా బాధ్యత ఉంది. మీకు పటిష్టమైన నాయకత్వం ఉందని మీరు చెపుతున్నారు. మిమ్మల్ని సహకరించమని మా సభ్యులు కోరుతున్నారు. ఎక్కడ డీవియేట్ అయ్యారు? రుణమాఫీ విషయంలో నిర్మల్‌లో కూడా జరిగిందని చెప్పారు. ఏ రైతుకు ఒక కుటుంబంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందో రేపే మేము స్పష్టంగా పూర్తి స్థాయిలో వివరాలు అందిస్తాము. దీనికి ఛాలెంజ్ చేయమంటారా? అదే పొన్నం ప్రభాకర్ గారి ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు పరంగా నిర్మల్‌కు సంబంధించిన మా అక్కలు, చెల్లెళ్ళు, అమ్మలు ప్రతీరోజూ ప్రయాణం చేస్తున్నారా? లేదా! 200 యూనిట్లకు సంబంధించి వారి నిర్మల్ నియోజకవర్గంలోనే 200 యూనిట్ల ఉచిత కరెంటు పొందుతున్న ప్రతి ఒక్కరి జాబితాను అందజేస్తాం. వద్దని చెప్పండి, ఆపేస్తాం. సన్న వడ్లకు సంబంధించిన బోనస్‌ను ఇస్తావుంటే, అదికాదు, మీరది ఇవ్వకండి... ఈరోజు 14 నెలల కాలంలో మేము ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు మీ బీజెపి రాష్ట్ర పాలిత ప్రభుత్వాలకు సంబంధించి వారు ఇచ్చిన హామీలు 14 నెలల నుంచి, 15 నెలల నుంచి కాదు., వారికంటే ఎక్కువ మీ మిత్రపక్షమైన ప్రక్క రాష్ట్రంలో.. మీరు కూడా దానిలో పాత్రధారులుగా ఉన్నారు. వారికంటే ఎక్కువగా పనిచేస్తూ కనిపడతా వున్నప్పుడు మేము ఛాలెంజ్ చేస్తున్నాము.

4.40 సా. Yes, we are ready. ఏ రోజంటే ఆరోజు ప్రజల్లోకి వెళదాం. ప్రజలకు సంబంధించిన ఆలోచన చెయ్యడానికి మేము కూడా రెడీగా ఉన్నాం. ఈరోజు నేను స్పష్టంగా చెబుతున్నా. మహేశ్వర్‌రెడ్డిగారు అనుభవజ్ఞులు. కచ్చితంగా కూడా వారికి మోదీగారితో సత్సంబంధాలున్నాయి, అమిత్ షా గారితో కూడా సత్సంబంధాలున్నాయి. వారికి అందరు మంత్రులతో కూడా సత్సంబంధాలున్నాయి. రాష్ట్రానికి రావలసిన నిధుల పరంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏం చెప్పారు? మెట్రో రైల్ రావాలి. ట్రిబుల్ ఆర్‌కి సంబంధించిన అంశం కావాలి. ఈరోజు ప్రధానంగా ఈ భాగ్యనగరానికి సంబంధించిన అభివృద్ధికి సంబంధించి దానికి నిధులు కావాలి. ఈరోజు మేం చేస్తా ఉన్న కార్యక్రమాలకి మీరు మూసీ నదికి సంబంధించి సహకరించమని కోరాం తప్ప, పొన్నం ప్రభాకర్‌గారు వ్యక్తిగతంగా మిమ్మల్నేమీ అనలేదు సార్. ఈరోజు మీ పాత్రని కూడా మీరు నిర్వహించండి. మీకు కూడా 8 మంది పార్లమెంటు సభ్యులున్నారు. పక్క రాష్ట్రానికి ఏ విధమైన నిధులు పోతా ఉన్నాయి, సరిసమానంగా మాకు రావాలని కోరుతా ఉన్నాం. అందుకు మీరు సహకరించాలని కోరుతా ఉన్నాం మహేశ్వర్ రెడ్డి గారిని. గౌరవ బీజేపికి సంబంధించిన శాసన సభ్యులని కోరుతున్నాం.

మేము ఈరోజు గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల మీద అరవై వేల కోట్ల రూపాయల పై చిలుకు,అప్పులు, మిత్తీల కొరకు మా ప్రభుత్వం, ఆనాడు చేసిన ఆ నాటి ప్రభుత్వం తీసుకున్న అప్పులను మేమే కడతా ఉన్నాం. ఈరోజు capital expenditure పెద్ద ఎత్తున

చెయ్యాలి. మన నిధులను సరిగా ఉపయోగించుకోవాలని ఒక ఫిస్కల్ డిసిప్లిన్ రావాలనే ఒక యోచనతో చేస్తా ఉన్నాం. నేను ఏమంటున్నానంటే గవర్నర్‌గారి ప్రసంగం గురించి మీరు సూచనలివ్వండి, కాదనటం లేదు. కేవలం విమర్శలే చెయ్యాలి, ప్రభుత్వానికి చెడ్డపేరు రావాలి అనే విధంగా కాకుండా, మీరు మంచి ఆలోచనాపరంగా ఇవ్వండి. సెంట్రల్ గవర్నమెంటుకి ఏ రకంగా రిప్రజెంట్ చెయ్యాలో, ఏ విధంగా మీరు నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారో చెప్పండి. మీరు సమాలోచన చెయ్యండి, మీతో కలిసి రావడానికి మేమందరం ముందున్నాం. రాష్ట్ర ప్రయోజనాల గురించి మీరేం చెయ్యవున్నా గాని తప్పకుండా, భేషజాలకి పోకుండా, సిద్ధాంతపరంగా బీజేపీ మాకు వ్యతిరేకమైన పార్టీ అయినా గాని, రాష్ట్రప్రయోజనాల గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి మేము ఖచ్చితంగా మీ సహకారాన్ని తీసుకుంటాం, బాధ్యతగా తీసుకుంటాం. గౌరవ ప్రధాన మంత్రిగారిని కూడా కలిసి ఇదే విధంగా కోరడం జరిగింది అధ్యక్షా. అదే విధంగా తప్పకుండా మా శాసన సభ్యులు, మా పార్లమెంట్ సభ్యులు కోరితే మేము చెప్పడం జరిగింది. తప్పకుండా వారు సహకరించాలని కోరతా ఉన్నాం. డీవియేట్ కాకుండా మాట్లాడాలని వారిని కోరతా ఉన్నాం.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, టైం చూడండి. మీరు మాట్లాడేదంతా మాట్లాడతారు. డీవియేట్ చేస్తారు, ఇంటర్‌వెన్షన్ అయితారు. మళ్లీ మీదికెల్లి సమయం చెప్తారు. ఇప్పుడు మళ్లీ కూడా మంత్రిగారు చెప్పింది నాకు అర్థం కాలేదు. మంత్రిగారు కేవలం నిర్మల్ నియోజకవర్గానికి మంత్రా, లేక తెలంగాణాకు మంత్రా నాకు అర్థం కావడం లేదు. ఎక్కడా కూడా ఈ సంక్షేమ కార్యక్రమాలు జరగనట్లు, ఎక్కడా బస్సులు తిరగనట్లు, ఎక్కడా 200 యూనిట్ల విద్యుత్తు జరగనట్లు కేవలం నిర్మల్‌లోనే జరిగినట్లు చెబుతున్నారు. నేను ఒకటే అడుగుతా ఉన్నా. నేను అడిగింది ఏంటి అధ్యక్షా? మీరు ఇస్తామన్న వరి పంటకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు, మీరు ఇస్తమన్న రైతు రుణ మాఫీ విషయంలో ఎందుకోసం అందరికీ రుణ మాఫీ చెయ్యలేకపోయారో అడుగుతున్నా. చేశామంటున్నారు కదా? ఇద్దరు మంత్రులను రమ్మనండి. 119 నియోజక వర్గాల్లో వారు అడిగిన నియోజక వర్గంలో ఎక్కడికి తీసుకువెళతారో అక్కడికే వెళదాం, అక్కడ ఎవరెవరికైతే రుణ మాఫీ జరగలేదో వారినే ముందు కూర్చోబెడతా, అడగండి. ఒక సింపుల్ ఎగ్జాంపుల్ చెబుతాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, వాళ్లను సస్పెండ్ చేశారు, వాళ్ల సమయం మాకివ్వండి. మాట్లాడనివ్వకపోతే ఎలా సార్? బుల్‌డోజ్ చేస్తే ఎలా సార్? ఈ రోజు బడ్జెట్ సమావేశాలు ఐదు రోజులు పెట్టారు. ఈ ఐదురోజుల్లో మీరు బిల్స్ మాట్లాడొద్దు, బడ్జెట్ మాట్లాడొద్దు, సమస్యలు మాట్లాడొద్దు మరి ఎందుకు సార్? కేవలం బిజినెస్ అప్రూవ్ చేసుకోవడానికా?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డి గారు ఇప్పటికి మీకిచ్చిన సమయం 45 నిమిషాలు అయిపోయింది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- సార్ మొదలుపెట్టి పది నిమిషాలు కాలేదు. రుణ మాఫీ నిధుల కోసం రూ. 49,500 కోట్లు కావాలని చెప్పి ఆరోజు State Level Bankers Committee చెప్పింది అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు స్వయంగా రూ. 49 వేల కోట్లు అక్కరలేదు, రూ. 42 వేల కోట్లు సరిపోతాయని చెప్పి వారు గాంధీభవన్ సాక్షిగా చెప్పారు. దాని తరువాత మళ్లీ వారే ఏం చెప్పారు? ఇప్పటిదాకా రూ. 20 వేల కోట్లు విడుదల చేశాము, మొత్తం రుణ మాఫీ జరిగిపోయిందని అంటున్నారు. కొంతమంది రూ. 26 వేల కోట్లు అంటున్నారు. రూ. 20 వేల కోట్లా, లేక రూ. 26 వేల కోట్లా అనేది క్లారిటీ కావాలి. ఎక్కడ రూ. 49 వేల 500 కోట్లు, ఎక్కడ రూ.26 వేల కోట్లు, మిగిలిన వాటికి రుణ మాఫీ జరిగినట్లా, జరగనట్లా? మరి ఈ రోజు హండ్రెడ్ పర్సెంట్ రుణ మాఫీ జరిగినట్లు గవర్నర్‌గారి ప్రసంగంలో చేర్చడం తప్పా, కాదా? నేను సింపుల్‌గా అదే అడుగుతున్నా అధ్యక్షా. నేనేం డీవియేట్ కావడం లేదు. చాలా స్పష్టంగా అడుగుతున్నా. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో మీరిచ్చినటువంటి హామీల విషయము, ఎందుకోసమని మీరిచ్చిన హామీలు నెరవేర్చలేదు, ఎందుకోసమని రుణ మాఫీ కానివ్వండి, రైతు బంధు కానివ్వండి, కౌలు రైతులకు ఇచ్చినటువంటి హామీలు కానివ్వండి లేకుంటే రైతు కూలీలకు ఇచ్చినటువంటి హామీలు కానివ్వండి అనేకమైనటువంటి అంశాల మీద ఎందుకు ఈ విధంగా రైతాంగాన్ని మోసం చేశారని మాత్రమే అడిగాను తప్ప, ఇంకోటి అడగలేదు అధ్యక్షా. మీరు ప్రసంగంలో అన్నీ చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఇంత పచ్చి అబద్ధాలు గవర్నర్‌గారితో పలికించడం ఎంతవరకు న్యాయమని మాత్రమే అడిగాను.

అంతేకాదు, ఈ రోజు సాగునీటి ఎద్దడి కూడా ఇది కాలం తెచ్చింది కాదు. కావాలని ప్రభుత్వం తీసుకొచ్చిన ఎద్దడి లాగా కనబడుతుంది అధ్యక్షా. ఈరోజు పంట వేసుకున్న తరువాత మొన్న కోదండ రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. మీరు రబీ పంట వేసుకోవద్దని చెబుతారు. రైతులంతా పంట వేసేసుకున్నారు. నీరు లేక, కొంతమంది ట్రాక్టర్లతో తడి పారించుకుంటున్నారు. కొంతమంది పంట ఎండిపోయి బాధపడుతున్న పరిస్థితి. కొంతమంది బోర్లు వేసుకున్నా, నీళ్లు పడక అప్పులపాలై, బాధపడుతున్న పరిస్థితి కనబడుతున్నది. కనీసం సాగునీరు కూడా ప్రాపర్‌గా ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందంటే, చాలా బాధాకరం.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- రెండు నిమిషాలు సార్, నేను టైం ఎక్కువగా తీసుకోను. సార్, ఈరోజు కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న మహాలక్ష్మి పథకానికి బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపించారు. గవర్నర్ గారి ప్రసంగంలో పేరా 20 నుండి పేరా 26 వరకు మహిళల సాధికారత తెలంగాణ శక్తి అనే టైటిల్ క్రింద కాంగ్రెస్ సర్కారు మహిళలకు మేలు కలిగించే విధంగా పలు చర్యలు తీసుకున్నట్లుగా గొప్పలు చెప్పుకుంది. కాని వాస్తవానికి మహిళలకు ఇచ్చినటువంటి హామీలు అమలుచేయకుండా, వారిని నిలువునా మోసం చేసి, దగా చేసిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నా.

అదేవిధంగా ఒలింపిక్స్‌కు సంబంధించి ఒక స్టేట్‌మెంట్ వచ్చింది. రూ.7 లక్షల కోట్లతో ఒలింపిక్స్ హైదరాబాద్‌లో నడుపుతారా అని నిన్న ఎవరో వ్యంగ్యంగా ముఖ్యమంత్రి గారి ప్రకటన మీద అన్నారు. నేను ఏమన్నానంటే, ఒలింపిక్స్ హైదరాబాద్‌లో జరపడమంటే, ఒలింపిక్స్‌కు అనువైనటువంటి ప్రదేశం భారతదేశంలో ఏదైనా ఉందంటే, హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందనే సెన్స్ అందులో ఉంది, అది కూడా అర్థం

చేసుకోకపోతే ఇంకేం చెప్పాలి? భారతదేశంలో ఒక ప్రాంతంలో అంతర్జాతీయ వేడుక జరిగితే, మొత్తం ఆ రాష్ట్రమే భరిస్తుందా? భారతదేశం తరఫున మొత్తం భారతదేశం భరించాలి. కానీ, దానికి అనువైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అనువైన ప్రాంతం హైదరాబాద్‌ను మించి భారతదేశంలో ఇంకా ఎక్కడైనా మరో రాజధాని ఉంటుందని నాకు తెలియదు. హైదరాబాద్ కంటే మించిన రాజధాని, ఇంతకంటే అభివృద్ధి చెందుతున్న రాజధాని, fourth city కూడా వస్తే ఇంతకంటే అభివృద్ధి చెందుతున్న రాజధాని లేదనేది నా అభిప్రాయమని తమ ద్వారా తెలుపుతున్నాను.

అదేవిధంగా కేంద్రం సామాజిక ఆర్థిక సర్వే చేసింది. 2024-25వ సంవత్సరం ప్రకారంగా సొంత ఆదాయంలో మన రాష్ట్రం టాప్ పొజిషన్‌లో ఉంది. రాష్ట్రంలో వంద శాతం గ్రామాలకు రక్షిత మంచినీరు అందుతున్నాయి. స్థూల ఉత్పత్తుల సేవల రంగంలో దేశంలో మన రాష్ట్రం 7వ స్థానంలో ఉంది. జీడీపీలో 5 శాతం సొమ్ము మన రాష్ట్రం నుండే పోతుంది. కర్ణాటక తరువాత ఐటీ సేవలో రెండవ స్థానంలో మన రాష్ట్రం ఉంది. రియల్ ఎస్టేట్‌లో బెంగళూరు, ముంబైతో పోటీగా మన హైదరాబాద్ నగరం ఉంది. 48 శాతం సొంత పనుల రాబడితో మన రాష్ట్రం ఉంది. ఇవన్నీ చాలా మంచి విషయాలు, ఇవి ప్రజలకు చేరవేయడంలో మీ వైఫల్యం ఉందని నేను చెబుతున్నాను. మీరు మంచిగా తీసుకుంటారో, చెడుగా తీసుకుంటారో నేను ఒక మిత్రుడిగా మీరు ఏమేమి మంచి చేస్తున్నారో అవన్నీ చెబుతూ, ఎక్కడ విఫలం అవుతున్నారో అర్థం చేసుకోవాలని మీకు తెలుపుతున్నాను.

అలాగే జిల్లా కేంద్రాలు, పట్టణాల అభివృద్ధికి, మునిసిపాలిటీల అభివృద్ధికి, కొత్త మునిసిపాలిటీలు, కొత్త మునిసిపల్ కార్పోరేషన్ ఇవన్నీ కూడా అభివృద్ధికి సంకేతాలు. ఇవన్నీ కూడా తెలంగాణలో జరుగుతున్నాయి. అదేవిధంగా ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి. అప్పులకు సంబంధించి చెప్పేటప్పుడు ఒక సామెత ఉంటుంది. ఎప్పుడు ఏది జరగకూడదో అదే జరిగిందని అంటారు. ఆ సామెత నేను అనను కాని, ఇవాళ పదవులు లేకుండా కేసీఆర్ అదృష్టవంతుడు. పదవీలో ఉండి రేవంత్ రెడ్డి గారు దురదృష్టవంతుడు. రేవంత్ రెడ్డి గారు దురదృష్టవంతుడు కాదని మీ టీమంతా రుజువు చేసుకోవాలనేదే నా పాయింట్. ఎందుకంటే కేసీఆర్ గారు పదవీలో లేకుండా సంతోషంగా ఉన్నారు. పదేళ్ళ తరువాత సంతోషంగా ఉన్నారు. ఇప్పుడు ఆయనకు ఏ బాధ లేదు. ఏ రాయి దొరుకుతుందా వేద్దామనే ఆలోచనలో వారున్నారు. ఇది ఈనాడు జరుగుతున్న పరిస్థితి. ఈ రాష్ట్రంలో పదేళ్ళలో వాళ్లు చేసింది చెప్తేనే కదా తెలిసేది. మీరు చేసిన వాగ్దానాలు సమయం తీసుకొని మీరు చేయగలిగితే చేస్తామని చెప్పండి లేదంటే కొంత సమయం అడగండి. ఇంకా చేయలేకపోతే మేము చేస్తామని అన్నాము కానీ, రాష్ట్ర పరిస్థితి అనుకూలంగా లేదు మమ్మల్ని మన్నించండని ప్రజలను అడగండి తప్పేమి లేదు. కానీ, ఎప్పుడు ఒక దాన్ని పట్టుకునే విమర్శించే అవకాశం వారికి ఇవ్వకూడదు. ఎందుకంటే, గత ప్రభుత్వం ధరణీ, దళితులకు మూడెకరాలు, దళితులకు రూ. 10 లక్షలు, డబుల్‌బెడ్‌రూం, కేజీ-పీజీ ఉచిత విద్య, దళితునికి ఇస్తామన్న ముఖ్యమంత్రి ఏమైంది? ఎన్ని వాగ్దానాలు చేశారు. ఒక్క వాగ్దానమైన నెరవేరిందా? చివరికి రేషన్ కార్డులు లేవు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు లేవు. అసలు ఈ పదేళ్ళ కాలంలో నాకు తెలిసి ఏమి జరగలేదు. హైదరాబాద్‌లో జరిగిందో లేదో నాకు తెలియదు కాని, మా గ్రామీణ ప్రాంతాల్లో గాని, మా మినీ పట్టణాల్లో జరిగింది చాలా తక్కువ. ఇవన్నీ మీరు చెప్పలేకపోతున్నారనేది నా బాధ. అది చెబుతూ, మీరు చేసే మంచిని చెప్పాల్సిందిగా తెలుపుతున్నాను. అదే విధంగా మీరు ఇంకొకటి చేయాలి. ఒక కుటుంబానికి మొత్తంగా ఎంత బెనిఫిట్స్ వస్తున్నాయనే లెక్కలు ఎప్పుడైనా తీశారా? 200 విద్యుత్తుకి ఎంత బెనిఫిట్ అవుతుంది. ఉచిత బస్ ప్రయాణానికి ఎంత, గ్యాస్‌కు ఎంత ఇటువంటి సౌకర్యాలు కుటుంబానికి సగటున రూ.5 వేలు ఇస్తున్నారా, రూ.6 వేలు ఇస్తున్నారా, రూ. 10వేలు మీరు ఇస్తున్నారనేది ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగేటువంటి మేథోమథనం, ఆలోచన చేయాలని నేను నా మిత్రుడైన ప్రభాకర్ గారికి చెబుతున్నాను. ఈనాడు ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పుడున్న పరిస్థితి దురదృష్టమైన పని ఇందాక మాట్లాడుతూ చెప్పాను. ఇంకా చేయాల్సింది కూడా చాలా ఉంది. దీని నుండి సింపుల్‌గా ఆ ప్రభుత్వం చేసిందని చెబితే కుదరదు. నేను మొదటిసారి మాట్లాడేటప్పుడు ఒక సంవత్సరం గడువు అని చెప్పి చెప్పాము. సంవత్సరం దాటిపోయింది. ఇప్పుడు దాని నుండి ఇంకో సంవత్సరమా, దీని నుండి ఎలా రావాలి అనేది సీరియస్‌గా ఆలోచన చేయాలి.

6.40 సా. ఇవాళ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దాని పేరు కేంద్ర ప్రభుత్వం అనకూడదు. అదేంటంటే రాష్ట్రాల సమాఖ్య. It is the Union of States. ఈ Union of States లో ఇది మనందరికీ ఒక అధారం మాత్రమే. అప్పట్లో ఎన్.టి.రామారావు గారు కేంద్రమనేది మిథ్య అని చెప్పారు. మన డబ్బులన్నీ పోతుంటే పెత్తనం వారు చేస్తున్నారు. మన వాట.., ఇవాళ అంటున్నారు కదా, విమర్శలు చేశారు కదండీ . వాళ్ళని నేను అడుగుతున్నాను. అసలు తెలంగాణ డబ్బులు తెలంగాణకు వదిలివేయండి. తెలంగాణ డబ్బులు తెలంగాణకు వదిలివేసి అప్పుడు మీ కేంద్రం సోకులేంటో చూపెట్టండి. ఇవాళ డబ్బులన్నీ రాష్ట్రాలవి తీసుకెళ్తూ, అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి తీసుకెళ్తూ, మళ్ళీ మన కడుపు కొడుతూ, వాళ్ళ ఇష్టమొచ్చిన చోట వాళ్ళు చేస్తూ, ఇవాళ ఈ రాష్ట్రం బాగాలేదంటే ఎలా బాగుంటుంది? ఇవాళ మీ బాధ్యత ఉందా లేదా? భారతదేశంలో తెలంగాణ భాగస్వామ్యమా, కాదా? వారిని సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

ఎందువల్ల అంటే నిన్న గాక మొన్న కేంద్ర బడ్జెట్‌లో దాదాపు రూ. 30 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారు. అంటే మీతో స్నేహంగా ఉంటే మీ ఇష్టమొచ్చినట్టు ఇస్తారు. మీకు లొంగేవరకు వాళ్ళని ఎండగడతారు. వాళ్ళకి పోలవరానికి జాతీయ హోదా ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి వాటిని టేకప్ చేశారు. పాలమూరు-రంగారెడ్డికి లేదు, అంతకు ముందు కాళేశ్వరానికి లేదు, ప్రాణహిత చేవెళ్ళకి లేదు. పోనీ అది పేరు మారింది అనుకోండి. పది సంవత్సరాల కాలంలో ఎప్పుడన్న మనకు ఒక్క రూపాయి అన్నా ఇచ్చారా అధ్యక్షా? అలాగే బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఎప్పటి నుంచో అడుగుతున్నాం, దాని మీద పోరాటం చేశాము. దానికి సంబంధించిన ఊసే లేదు. ఇవాళ ఇంతకు ముందు మిత్రులు మాట్లాడారు. కేంద్ర మంత్రి గారు ఆ మధ్య స్టేట్‌మెంట్ ఇచ్చారు. దాదాపు రూ.84లక్షల కోట్లను తెలంగాణకు మేమిచ్చామని లెక్కలతో వాళ్ళు చెబుతున్నారు. అసలు ఇక్కడి నుండి మీరు తీసుకువెళ్ళింది ఎంతని నేను అడుగుతున్నాను. మీరు తీసుకెళ్ళింది చెప్పరు. మేము ఇచ్చామంటారు, మీ జేబుల్లో నుంచి ఇస్తున్నారా? మీ సొమ్మా అది? అది మన సొమ్ము. మా సొమ్ములో ఇక్కడ నుండి పోయే డబ్బులో రూపాయికి నలభై పైసలు మాత్రమే మీరు ఇస్తున్నారు. అన్నీ కలిపితే రూపాయిలో నలభై పైసలే మనకు ఇస్తున్నారు. దీనిలో ఒక్క సెంట్రల్ పూల్ ఒకటి ఉంటుంది. కేవలం సెంట్రల్‌కు పోయే డబ్బులు. దానిలో ఎంత ఇస్తున్నారంటే, tax devolution.. కేంద్ర ప్రభుత్వ పన్ను విభజన. ఇది పూర్తిగా మరియు అశాస్త్రీయమైనది. సెంట్రల్ పూల్ నుండి మన రాష్ట్రానికి 41% ఇస్తారు. ఇంతకు ముందు నేను చెప్పింది మొత్తం డబ్బులు కలిపి. సెంట్రల్ పూల్ అంటే కేవలం సెంట్రల్‌కు పోయే డబ్బులు అవి. ఇన్‌కమ్ ట్యాక్స్, కస్టమ్స్ ఇటువంటి సెంట్రల్ డబ్బులవి. దానిలో మనకు 2.102% ఇస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు 17.936% ఇస్తున్నారు. బీహార్‌కు 10.058% ఇస్తున్నారని కొన్ని ఉదాహరణలు చెబుతున్నాను. ఇవాళ తమిళనాడులో..., ఇంతకు ముందే ఒక స్టేట్‌మెంట్ చూశాను. వాళ్ళు ఈ గొడవతో కేంద్ర ప్రభుత్వంతో మాకు కుదరదు అన్న ఆలోచనకు వచ్చి ఫస్ట్ స్టెప్‌గా స్టేట్ బడ్జెట్ నుంచి తమిళనాడు ప్రభుత్వం రూపీ సింబల్‌ను తొలగించింది. రూపీ సింబల్‌ని తమిళనాడు ప్రభుత్వం..., ఇవాళ వాళ్ళు స్టేట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్టున్నారు, తొలిగించింది. కారణం కేంద్రంతో మాకు సంబంధం లేదనేది ఫస్ట్ స్టెప్. ఈ మధ్య పార్లమెంట్ స్థానాలు delimitation పేరుతో కూడా కేంద్ర ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తున్నది. అంటే జనాభాను బట్టి పార్లమెంట్ స్థానాలు. దాదాపు ఇంకొక 300 పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. మనకు ఏమి హామి ఇస్తున్నారంటే మీ స్థానాలు తగ్గిపోవు, ప్రోరేటా మీకు వస్తాయంటున్నారు. ప్రోరేటా ప్రకారం ఏమిటంటే వాళ్ళ జనాభా ప్రకారం వాళ్ళకి ఒక 20 స్థానాలు వచ్చాయనుకోండి, మనకి బహుశా పెరిగితే ఒకటి పెరుగుతుంది. మనవి ఇలాగే ఉంటాయి. వాళ్ళవి మాత్రం పెరుగుతూ ఉంటాయి. ఇక్కడి నుంచే అసంతృప్తి మొదలవుతుంది. అదేవిధంగా రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు చూస్తున్నారు తప్పితే దక్షిణాది రాష్ట్రాల పట్ల వాళ్ళ వివక్షత అర్థమవుతుంది. ఈ పరిస్థితుల్లో ఈ రోజు డిమాండ్ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఒక నిండైనటువంటి శాసన సభలో ఉండి నేను అటువంటి డిమాండ్‌ను మాట్లాడకూడదు కానీ మా తమ్ముడు చెప్పినట్లుగా ఇవాళ ఆలోచన చేస్తున్నది. ఇవాళ దక్షిణ రాష్ట్రాల సమాఖ్య అని మొదట వస్తుంది. దక్షిణ భారతదేశం అనే ఆలోచన కూడా వచ్చే అవకాశం ఉంది. వీళ్ళు వచ్చి ఇన్ని మాట్లాడుతున్నారు. వీళ్ళు మాట్లాడుతున్నారు కానీ

ఒక్క రూపాయి సహాయం చేయరు. వీళ్ళు వచ్చి ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఎలా మనకు సహాయం చేయడం లేదో ఒక్క నిమిషం చదువుతాను అధ్యక్షా. తొందరగానే ముగిస్తాను.

దేశంలో ఎనభై వేలు ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ పరిశ్రమలు) మూతపడితే మన రాష్ట్రంలో పదివేలు మూతపడ్డాయి. నిర్మలా సీతారామన్ గారు రూ. 5 కోట్లు ఇస్తామన్నారు కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. Semiconductor Machine ప్రాజెక్టు ఇస్తామన్నారు, ఇవ్వలేదు. గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు రూ.2,736 కోట్ల బకాయి ఉంది, ఇవ్వలేదు. 15వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారంగా ఆరోగ్యానికి సంవత్సరానికి రూ. 624 కోట్లు మనకు రావాలి, 2021 నుంచి 2026 వరకు రూ.2,840 కోట్లు మనకు రావాలి. అదేవిధంగా, గ్రామీణ సంస్థలకు, గ్రామ పంచాయితీలకు రూ. 7,200 కోట్లు, పట్టణ మున్సిపాలిటీలకు రూ. 3,622 కోట్లు, ప్రకృతి వైపరీత్యాలకు రూ. 2,483 కోట్లు ఇవన్నీ మనకు రావాలి. ఓవర్ ఆల్‌గా రూ. 15,596 కోట్ల బకాయిలు 15వ ఫైనాన్స్ కమిషన్ వాళ్ళు ఇవ్వాలి.

అదే విధంగా వెనకబడిన ప్రాంతాల్లో ఆరోగ్యానికి రూ. 624 కోట్లు, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద రూ. 251 కోట్లు, సెన్సెస్‌కు రూ. 46 కోట్లు, జ్యుడీషియల్ రూ. 241 కోట్లు, వయోజన విద్యకు రూ.129 కోట్లు, వ్యవసాయ అభివృద్ధికి రూ. 165 కోట్లు, స్పెసిఫిక్ గ్రాంట్ క్రింద రూ. 9,362 కోట్లు, మొత్తం రూ. 5,786 కోట్లు వెనకబడిన ప్రాంతాల గ్రాంట్ క్రింద రావాలి అధ్యక్షా. మొత్తంగా 15వ ఫైనాన్స్ కమిషన్ కానీ, ఇది కానీ మొత్తం రూ. 20,900 కోట్లు మనకు రావాలి.

అదే విధంగా మనకు రూ. 7,832 కోట్లు సీజీఎస్టీ రావాలి. అంటే ప్రతి ఏప్రిల్ నెలలో నిధులు విడుదల కావాలి. అది చివరి వరకు గడుపుతూ, గడుపుతూ మార్చి వరకు ఇస్తానే ఉంటారు. రైల్వే ప్రాజెక్టుల్లో వివక్షత చూపుతున్నారు. ఆరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మిషన్ భగీరథకు ప్రోగ్రెసివ్ క్రింద రూ. 19,000 కోట్లు ఇవ్వాలని, మిషన్ కాకతీయకు రూ. 5,205 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. అయితే నీతి ఆయోగ్ ఏదైనా ఆర్థిక సహాయం చేయాలంటే కేంద్రం చేయనీయదు, వారు చేసే సూచనలు మాత్రం పాటించలేదు.

మనకు 119 నుండి 153కి అసెంబ్లీ స్థానాలు పెరగాలి, అది కూడా మనకు చేయలేదు అధ్యక్షా. ఈ విధంగా అన్ని అంశాల్లో మనకి తీరని అన్యాయం కేంద్ర ప్రభుత్వం నుంచి జరుగుతుంది. ఆ డబ్బులు మనకు రావాలని నేను కోరుతున్నాను. కేంద్రం నుండి మన వాటా మనకు రావాలి. ఇతర సహాయాలు కూడా మనకు చేస్తే, కొంత మేరకు భారం తగ్గుతుందని నేను మీకు తెలియజేస్తున్నాను.

చివరిగా, పరిష్కారాలకు సంబంధించి ఈ రాష్ట్రప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఏ మేరకు ఉన్నా ప్రయత్నం చేయాలి. ఒకటి, 58,59 జీఓలని మరలా అమలు చేయండి, దాని ద్వారా ఆదాయం వస్తుంది. సింగరేణి ప్రాంతాల్లో ఉన్న 76 జీఓ ఆగింది. దాన్ని అమలు చేయండి. దాని ద్వారా ఆదాయం వస్తుంది. బినామీ, జాగీర్‌దార్ భూములను క్రమబద్ధీకరించండి. దాని ద్వారా ఆదాయం వస్తుంది. కాలపరిమితి లేకుండా, ఉన్న క్యాప్‌ను తీసేసి ఎల్ఆర్ఎస్‌లు ఇప్పటి వరకు అమలులోకి తీసుకువచ్చి దాని ద్వారా ఆదాయం వస్తుంది. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించండి, దాని ద్వారా కూడా ఆదాయం వస్తుంది. ల్యాండ్ మాఫియా, చెరువులు, స్థలాలు కబ్జాలకు గురైన వాటి మీద దృష్టి పెంచండి. దాని మూలంగా పేదవారికి అవకాశం ఉంటే ఇవ్వండి, దాన్ని కిరాయికి ఇవ్వండి, ఆ విధంగా ఆదాయం సంపాదించండి. అదే విధంగా పేదవాడు గుడిసెలు వేసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్, వరంగల్, హన్మకొండ, మేడ్చల్, రంగారెడ్డి వంటి అనేక ప్రాంతాల్లో వారందరికీ పట్టాలు ఇవ్వండి, ఖర్చు లేని పని ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

6.50 సా. అదేవిధంగా సింగరేణిలో జీఓ.నెం.22 అది అమలు చేయండి. దాదాపు 30వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మేలు జరుగుతుంది. ఇది మీ ప్రభుత్వానికి భారం ఏమీ కాదు. సింగరేణికి అది ఇవ్వాలి. ఎందుకంటే అది కోర్టు చెప్పిన తీర్పు. అది ఇస్తే మినిమం వస్తది, మీకు మంచి పేరు వస్తుంది. ఆర్టీసి ఉద్యోగులకు డిజిగ్నేషన్ మార్చండి. ఆదాయం ఎక్కువ ఖర్చు తక్కువ అదేవిధంగా మీకు మంచి పేరు వస్తుంది.

ఈ మధ్య కాలంలో ఆటో, ఆర్టీసీల సమస్య పరిష్కారం చేసినందుకు వారికి ధన్యవాదాలు. ఆర్టీసీలో కూడా సమస్యలు పరిష్కారం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా హోంగార్డ్సు, మెడికల్, అసైన్డ్ భూముల పరిష్కారం, వారికి కనీసం వేతనం అమలు చేయండి. ఈ అమలు చేసే క్రమంలో ఈ కనీస వేతనాన్ని వారు పని చేసే కంపెనీల నుండి వసూలు చేయండి. ఎందుకంటే భవన నిర్మాణం ఉంది. భవన నిర్మాణానికి పనికి వచ్చే సిమెంటు, ఐరన్,ఆ కంపెనీల నుండి కొంత సెస్ వసూలు చేస్తారు. ఆ సెస్‌లో కొంత సంక్షేమ బోర్డుగా ఏర్పాటు చేసి దానిలో నుండి కొంత వారికి ఇస్తున్నారు. అదేవిధంగా ఆటో వారికి సంక్షేమ బోర్డు, హమాలీలకు, కాంట్రాక్టు కార్మికులకు, ఈవిధంగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి ఖర్చు లేకుండా ఆయా కార్మికులకు ఉపాధి కల్పించే సంస్థలు , కార్పోరేట్ కంపెనీలు కొంత సెస్ వసూలు చేస్తే తద్వారా కొంత ఖర్చు కలిసి వస్తుంది. అదేవిధంగా కొద్ది మంది కంట్రాక్టర్లు మాత్రమే బాధపడడం లేదు. లక్షలాది మంది బాధపడుతున్నారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు చేయండి. గిరిజన, బీసీ, ఎస్సీ పిల్లలకు సంబంధించి హాస్టల్స్‌లో ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇటీవలి కాలంలో పిల్లలకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది. అటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని విద్యాప్రమాణాలు పెంచాలి.

అదేవిధంగా హెల్త్‌కు సంబంధించి ముఖ్యంగా వందశాతం హెల్త్ ఇన్సూరెన్స్‌లు పెట్టండి. దాని వల్ల మీకు ఏం భారం కాదు. మాకు తెలిసిన కొంతమంది మా పార్టీ పిల్లలు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న వారు కార్పోరేట్ వైద్యం చేయించుకున్నారు. అది మీరే చేయండి. ఎందుకంటే అమెరికా లాంటి దేశంలో వందశాతం హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుంది. ఇటువంటి హెల్త్ ఇన్సూరెన్స్ పెట్టండి. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. మీ ప్రభుత్వం ఈ ఐదేండ్ల కాలం చక్కగా ఉండాలని, మీరు బాగుండాలని కోరుకుంటూ ప్రభుత్వం బాగుండాలి, ప్రజలు బాగుండాలి. ఎందుకంటే మేము మంచి పనులు చేయలేదని ప్రజలు తిట్టుకునే విధంగా ఉండకూడదు. ప్రజలకు మేము కూడా భరోసా ఇచ్చే విధంగా ఉండాలని కోరుకుంటూ నాకు ఎక్కువ సమయం ఇచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- గౌరవ సభ్యులు సాంబశివ రావు గారు చాలా సత్య దూరమైన విషయాలు మాట్లాడారు, అది చాలా బాధాకరమైన విషయం. వారికి లెఫ్ట్ పార్టీలో అనుభవం ఉన్నది. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారు తిట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. కానీ వారు ఇప్పుడు మిత్రపక్షంలో ఉన్నారు కాబట్టి బహుశా వారికి ప్రశంసించాలనే ఆలోచన ఉంటే చేసుకోమనండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మీకు కూటమి ఉంది కాబట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిందనో, మీకు, మీకు ఉన్న బంధుత్వాలతో మీరు ఏ రకంగా వారిని ప్రశంసించినా మాకు అభ్యంతరం లేదు కానీ సత్య దూరమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం మీద ప్రస్తావించారు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడిన మాటలను బయటికి వెళ్లి వస్తూ, వారు సరిగా విననట్లున్నరు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు సంబంధించి రాష్ట్రాల కూటమి అయిన కేంద్రం ఏమి ఇవ్వాలి, ఇచ్చే బాధ్యత ఏముందని వారు మాట్లాడారు కానీ దానికి మీరు మైకు అడిగి సానుకూలంగా స్పందించి అవును భారతీయ జనతా పార్టీ రాష్ట్రాల కూటమిలో భాగమైన తెలంగాణకు అన్యాయం చేయదు. మన రాష్ట్రానికి నిధులు తీసుకువస్తామని చెబుతారని ఆశించాము. కానీ మీరు మాత్రం వేరే ఏదో మాట్లాడుతున్నారు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అదే విషయం నేను చెబుతున్నాను. మంత్రిగారు మీరు పూర్తిగా విన్న తరువాత లేస్తే బాగుంటుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. వారు అధికారంలో ఉన్నప్పుడు tax devolution 48 శాతం రాష్ట్రాలకు ఇస్తుండేది. నరేంద్రమోడి ప్రధానమంత్రి అయిన తరువాత 48శాతం నుండి 52 శాతానికి పెంచారు. అదనంగా మరో 4 శాతం Tax devolution అధికంగానే మన రాష్ట్రానికి వస్తున్నాయి. అన్ని రకాలుగా గతంలో 48శాతం ఉన్న టాక్స్‌ను 52శాతానికి పెంచారని ఆన్‌రికార్డు నేను చెబుతున్నాను. మీరు కరెక్షన్ చేసుకోండి. ఈరోజు tax devolution 52శాతం ఇవ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అదొక్కటే కాకుండా ఇంకా రైల్వే అని మీరన్నారు.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను మాట్లాడిన తరువాత మాట్లాడండి. ఈరోజు మీకు ఏదైనా సమస్య ఉంటే క్లారిఫికేషన్ చేసుకోండి. నేను ఆన్ రికార్డు చెబుతున్నాను tax devolution 48 శాతం నుండి 52 శాతానికి పెంచిన ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నరేంద్రమోదీ గారి

ప్రభుత్వం. అంతేకాదు రైల్వే విషయంలో కూడా ఈ రాష్ట్రంలో మొన్నటికి మొన్న ఆదిలాబాద్ నుండి హైదరాబాద్‌కు కొత్తగా సాంక్షన్ జరిగి సర్వే నడుస్తుంది. ఈ రోజు దాదాపు 7 లక్షల కోట్ల రూపాయలతో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన అంశాలలో ..... గతంలో కూడా నేను అనేక అంశాల మీద అసెంబ్లీలో ఆన్ రికార్డ్ మాట్లాడాను. ఇప్పుడు కూడా మాట్లాడుతున్నాను, ఎప్పుడూ మాట్లాడుతాను. డీ– లిమిటేషన్ విషయంలో కూడా సత్యదూరమైన అంశాలు మాట్లాడుతున్నారు. కావాలంటే చర్చలు పెట్టండి. షార్ట్ డిస్కషన్ పెట్టండి మాట్లాడుదాము. ఆ రోజే కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. మీరేదో అనుకొని అక్కడ పాపులేషన్ ప్రకారం అవుతుంది, ఇక్కడ రేషియో ప్రకారం ఇక్కడ అవుతుందని అంటున్నారు. అలా ఎందుకు అయితది దేశ వ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఒకే చట్టం, ఒకే రకంగా ఉంటుంది. ఆరోజు అమిత్‌షా గారు కూడా చెప్పారు. ఎట్టి పరిస్థితులలో సదరన్ ......

శ్రీ పొన్నం ప్రభాకర్ :- ఇది సత్యదూరమైన విషయమే. ఎందుకంటే దేశ వ్యాప్తంగా ఒకే విధంగా లేదు. ఉత్తరాది రాష్ట్రాలకు కచ్చితంగా పక్షపాతమున్నది. అంతెందుకు వారికి మిత్ర పక్షంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్న నిధులు ఎంత? తెలంగాణ రాష్ట్రానికి మీరు అడుగుతున్న దానికి కనీసం పౌరుషానికి వచ్చి తెలంగాణకు ఇవ్వాల్సిందేనని మీ నాయకత్వాన్ని అడగాల్సింది పోయి సమర్థించుకుంటే ఎట్లా ? మీరు కూడా ప్రత్యక్షంగా పత్రికలలో వాస్తవాలు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆ ప్రభుత్వం లేకపోతే కేంద్రప్రభుత్వమే ఉండదు కావచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏమి అడిగితే అది ఇస్తున్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి గారు గౌరవ మంత్రులు అనేక సందర్భాలలో అక్కడికి వెళ్లి కలిసి వస్తున్నారు. మేమేమి మీ సొంత జేబుల్లో నుండి ఇవ్వమని అడగడం లేదు. ఎన్నికలున్న ఉత్తరాది రాష్ట్రాలకు ఏవిధంగా అయితే కార్యక్రమాలు జరుగుతున్నాయో..... ఒక రైలు ఇచ్చి మేము రైలు ఇచ్చినం, రైలు ఇచ్చినమంటే? రైలు కాదు తెలంగాణకు ఇవాళ తప్పకుండా అవసరమున్నది, తెలంగాణ అభివృద్ధికి నిధులు కావల్సిన అవసరమున్నది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కావల్సిన అవసరం ఉన్నది. మీరు వాటి గురించి మాట్లాడగలిగితే సంతోషపడుతాము. కానీ మీరు ఎక్కడ ఉన్నా కంపేర్ చేసుకుంటామంటే మీ కిషన్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ పెట్టి ఇట్లా ఇచ్చినం ఇట్లా ఇచ్చినం అని పదేపదే చెబుతున్నారు. ఆ మొత్తం ఎంతో తీయండి. రాష్ట్రాల లోపట మాకు వచ్చే వాటా కాకుండా మీరు ఇంకా ఏమైనా రాష్ట్రానికి ప్రత్యేకించి తీసుకువచ్చారా. కొత్తగా ఏర్పడిన ఈ తెలంగాణ రాష్ట్రానికి ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏవిధంగా అయితే తెచ్చుకోగల్గుతుందో, తెలంగాణకు మీరు ఏమి తెచ్చుకుంటారో ఒక ప్రణాళిక చేయండి. వచ్చే ప్రాజెక్టులకు ఇవాళ మీరు చెబుతున్నారు. కరీంనగర్ టు మంచిర్యాల మాకు రైలు మార్గం లేదు. రహదారి మార్చండి, మూసికి పైసలు ఇవ్వండి, RRRకు పైసలు తీసుకువచ్చే ప్రయత్నం చేయండి. వాటి గురించి ఆలోచన చేయమని కోరుతుంటే రాష్ట్రాలకు ఏం జరుగతలేదని అంటారా?. 42 శాతం ఉన్న devolution 52శాతం పెరిగిందని మాట్లాడుతున్నారు. దేశమంతా పెరిగింది మాకు కూడా పెరిగింది ఎవరిదైనా, ఏమైనా దయాదాక్షిణ్యమా? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనేది ప్రస్ఫుటంగా కనపడుతున్నది. పోని పక్క పక్కన రెండు తెలుగు రాష్ట్రాలలో మిత్రపక్షంగా వాళ్లకు ఇస్తున్నారు, మనకు వాళ్లకు కంపేర్ చేసి రేపు పొద్దున ఆన్సర్‌షీట్ మొత్తం తీసుకువస్తం, రేపు పొద్దున ఇస్తాం అంత ఎక్కడెక్కడనో....

మిస్టర్ స్పీకరు:- మహేశ్వర్ రెడ్డి గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు సభలో మిస్‌లీడ్ చేసి ఈ విధంగా అబద్ధాలు మాట్లాడం కరెక్ట్ కాదు. ఈ రోజు నేనొక విషయం తెలియజేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్రానికి ఎక్కడా నిధులు ఇవ్వడం అనే అంశం ఎక్కడ కూడా..... 15 వేలకోట్ల రూపాయలు గతంలో ఇచ్చినప్పుడే మీరు మాట్లాడితే ఆ 15 వేల కోట్ల రూపాయలు అప్పుడు అప్పుగా ఇచ్చారు. కానీ ఈ రాష్ట్రం లక్షా నలభై రెండు వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చినా కూడా కేంద్రం ప్రభుత్వం ఆధారం లేకుండా అప్పు ఇచ్చిందా? ఈ రోజు మీరు తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే ఈరోజు రైల్వే ఇక్కడ రావాలి అక్కడ రావాలంటే మీ ప్రభుత్వం కూడా కేంద్రంలో యాభై సంవత్సరాలు అధికారంలో ఉన్నారు కదా, అప్పుడు

ఎందుకు చేసుకోలేదు? పది సంవత్సరాలలోనే భారతీయ జనతాపార్టీ నరేంద్రమోదీ గారి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతోబాటు దాదాపు లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయంటే దానికి కారణం భారతీయ జనతాపార్టీ ఇచ్చిన నిధుల వల్లనే కదా.

7.00 రా. ఈరోజు ఎక్కడ వివక్ష ఉన్నది అధ్యక్షా? దానికోసం ఒక షార్ట్ డిస్కషన్ పెట్టమనండి. మేము మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాం. ఏ అంశం మీద షార్ట్ డిస్కషన్ పెడుతారో పెట్టండి. ఖచ్చితంగా దానిమీద చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఈవిధంగా సత్య దూరమైన అబద్ధపు మాటలు మాట్లాడుతూ సభను మిస్‌లీడ్ చేయడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ, నాపై తప్పుడు ఆరోపణ చేశారు. నేను సభను తప్పుదోవ పట్టిస్తూ రాంగ్ లీడ్ ఇస్తున్నామని అంటున్నారు. దయచేసి విత్‌డ్రా చేసుకోవాలి. నేనేమి రాంగ్ లీడ్ చేయలేదు. పక్కన ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్న నిధుల గురించి మాట్లాడాను. ఇక్కడ ఉత్తరాంధ్రకు వివక్ష అన్న తప్ప, నేనేమి ఎక్కడ రాంగ్ లీడ్ చేయలేదు. మేము పరిపాలించిన కాలంలో ఐఐటిని తీసుకువచ్చాము, అనేక రైళ్లు తీసుకువచ్చాం. హైదరాబాద్‌కు సంబంధించి మెట్రోను, ఓ.ఆర్.ఆర్.ను తీసుకువచ్చాం. ఎయిర్‌పోర్ట్ తీసుకువచ్చాం, హైదరాబాద్‌కు గోదావరి నదీ జలాలను తీసుకువచ్చాం. వాళ్లు ఏమి తెచ్చారు సార్? కేంద్రం నుండి ఏదైన ప్రత్యేక ప్యాకేజీ తీసుకువచ్చి ఇవ్వమనండి. దానికొరకు మాట్లాడితే, నేను సభను తప్పుదోవ పట్టిస్తున్నానని నామీద బండపెట్టి కొట్టేసి కూర్చుంటామంటే ఎలా అధ్యక్షా? నేను తప్పుదోవ పట్టించానా అధ్యక్షా? తప్పుదోవ పట్టిస్తే రికార్డ్స్ నుండి నా మాటలు తీసేయండి.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- Report of Fifteenth Finance Commission for 2021-26 ఇందులోని Table – IIలో "individual share States in the taxes devolved by the Centre out of 100, ఇందులో తెలంగాణకు అంతకుముందు 2.437 ఉండేది. తరువాత ఇప్పుడు 2.133 ఉంటుంది. వచ్చే సంవత్సరం 2.102 ఇది సెంట్రల్ థీమ్‌కు సంబంధించింది. మిగిలిందేమో మొత్తం కలిపితే వచ్చే డబ్బులోది. నా లెక్కప్రకారం 43, ఆయనేమో 52 అంటున్నాడు. అందులో ఏదైనా ఉంటే I stand to correct myself. కానీ, ఇది మాత్రం పక్కా, మనకి tax devolutionకి సంబంధించి 15th Finance Commission ఇచ్చిన కాగితం ఇది. అక్షరాల Official Report నాదగ్గర ఉంది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు రెవెన్యూను భట్టి ఆ పర్సంటేజీ వస్తుంది. వంద శాతం 48 శాతం నుండి 52 శాతానికి టాక్స్ డెవల్యూషన్‌ని పెంచి ఈరోజు రాష్ట్రాలకు 4 శాతం అధికంగా ఇస్తున్నది. ఆ విషయాన్ని చెబితే, దేశమంతా ఇస్తున్నది – మాకు కూడా ఇస్తున్నారు అంటున్నారు. ఎక్కడైతే వచ్చే దగ్గరనేమో అందరికీ ఇస్తున్నారు కదా అంటున్నారు. అవును దేశ వ్యాప్తంగా అందరికీ సమానంగా 52 శాతానికి టాక్స్ డెవల్యూషన్‌ని పెంచిన మాట వాస్తవం అని తెలియజేస్తున్నాను. రెవెన్యూ తగ్గినప్పుడు పర్సంటేజి తగ్గుతుంది. రాష్ట్ర రెవెన్యూను భట్టి ఆధారపడి ఉంటుంది. రెండవ అంశం ఏమిటంటే, ఏదైతే వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినారు మాకు ఇవ్వలేదని అంటున్నారు కదా. దానిమీద షార్ట్ డిస్కషన్ పెట్టమని అంటున్నాను. నేను అప్పుడు చెప్పాను, ఇప్పుడు చెప్పాను. Sir, we are ready for a debate. ఎప్పుడైనా తెలంగాణ రాష్ట్రంపై వివక్ష లేదు మాకు. తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక నిధులు ఇచ్చాం. లక్షల కోట్ల రూపాయల నిధులిచ్చాం, అభివృద్ధి జరుగుతా ఉన్నది. తెలంగాణ రాష్ట్రం మీద మాకు ప్రేమ ఉన్నది కాబట్టే, వేల కోట్ల రూపాయలు ఇచ్చినామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. మదన్‌మోహన్ రావు (ఎల్లారెడ్డి) :- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. Telangana is not just progressing, it is transforming, which is absolutely true Sir. ఎందుకంటే, "Mahatma Gandhi told the best way to find yourself is to loose yourself." అది ఈరోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అప్పులకి we are losing. ఎందుకంటే, ఇంతకు ముందు పెద్దలు సాంబశివరావు గారు కూడా చెప్పారు. వాళ్లు చేస్తే ఒక న్యాయం, మేము చేస్తే ఒకటి అని వాళ్లు మాట్లాడుతున్నారు. మీరు పని చేయడం లేదు, ఆయనకు స్టేచర్ లేదు. ఇలా చాలా

మాట్లాడుతున్నారు. వాళ్లు ప్రభుత్వంలో ఉన్నప్పుడు గవర్నర్ గారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ మాత్రం that is hundred percent perfect Statement, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు గవర్నర్ గారు స్టేట్‌మెంట్ ఇస్తే వాళ్లు నిన్న అంతా గవర్నర్ గారికి మర్యాద ఇవ్వకుండా, చిల్లరగా ఒక బజారులో మాట్లాడినట్లుగా మాట్లాడుతున్నారు. Very unfortunate situation, చాలా రన్నింగ్ కామెంటరీ. వాళ్లు పది సంవత్సరాలు పరిపాలించారు. It is showing absolutely perception, టీవీల్లో ప్రజలు చూస్తున్నారు. Perception create అవుతా ఉన్నది. అంటే, అధికారాన్ని పోగొట్టుకొని ఆగలేకపోతున్నామన్న ఒక ఆందోళన, డిప్రెషన్‌లో ఉన్నారు. ఆ విషయమై మానసిక నిపుణుల వద్దకు పోతే వాళ్లు చెబుతారు. కాబట్టి, కెటిఆర్ గానీ, హరీష్‌రావు గారు గానీ వాళ్ల దగ్గరకు వెళ్లి కొన్ని మెడిసన్స్ తీసుకోవాలని వాళ్లకు నేను పర్సనల్‌గా సజెస్ట్ చేస్తున్నాను. ఎందుకంటే, వాళ్లకి anxiety చాలా బిల్డ్ అవుతున్నది.

ఎందుకంటే, ఎప్పుడు అయిపోతుందా, ఎప్పుడు క్లోజ్ చేద్దామా. ఈరోజు మిమ్మల్ని కూడా.... కాంగ్రెస్ పార్టీ గౌరవించి మీకు ఒక హోదా కల్పించారు. ఆ Chair ని కూడా disrespect చేస్తూ, ఛైర్‌ని కూడా మాట్లాడేంత అహంకారాన్ని కూడా వాళ్లు ఈరోజు ప్రదర్శించారు, ప్రజలు కూడా చూస్తున్నారు. అయితే నేను చెప్పదలచుకున్నది ఏమంటే, కొన్ని, lot of things we have done just in 14 months. చాలా కార్యక్రమాలు జరిగాయి. మేము చేసినటువంటి చాలా పనులను కూడా ఈ బుక్‌లెట్‌లో మెన్షన్ చేయలేదు.

మహిళా సాధికారత అనేది ఈరోజుల్లో, Empowering Women is strength of Telangana. మహాలక్ష్మి పథకంలో భాగంగా దాదాపుగా రూ. 149కోట్ల బస్ ట్రిప్స్ అయిపోయాయి. They are saving almost Five thousand five crore rupees. ఇంతపెద్ద ప్రోగ్రాం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తెలంగాణ రాష్ట్రంలో గానీ జరగలేదు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని ఘంటాపథంగా చెబుతున్నాను. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద మహిళా స్వయం సహాయక బృందాలకు దాదాపుగా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయం చేయబడుతోంది. Landmark initiative కూడా జరిగింది. The State of Telangana has allocated 1000 Mega Watt Solar Power Project exclusively for women led Self-Help Groups (SHGs). నారాయణపేట్‌లో ఒక మహిళా పెట్రోల్ బంక్ నడిపిస్తోంది, which is the pride of Congress Party and the Telangana Government. Please note that point Sir. మహిళా పెట్రోల్ బంక్ నడిపిస్తోంది, this is the first time in the country.

Coming to Youth Empowerment, today this is Young India. If we look across the world, we are the highest and youngest population, with 40% young people in the country. Look at Japan and Russia, they are depleting and their age is depleting, because they are getting old. Today, India is a young country. తెలంగాణలో ఒకప్పుడు కాలం చెల్లిన ఐటిఐలు ఉండేవి. ఎందుకంటే, today, the emerging technologies are going up. Globalization is happening, and the world has become flat. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా Advanced Technology Centers(ATCs). అసలు ఈ బిఆర్ఎస్ వాళ్లు ఎప్పుడైనా ఊహించుకున్నారా సార్. Advanced Technology Centers ప్రతి నియోజకవర్గానికి వస్తున్నాయి, which is again one more a "feather in one's cap" of Congress Party. అధ్యక్షా, కెటిఆర్ గారు ఐటి అని మాట్లాడుతుంటారు. పది సంవత్సరాల్లో ఐటి గురించి చాలాసార్లు మాట్లాడారు. ఇప్పుడు ప్రజలు చూస్తున్నారు. ఒక ఉదాహరణ చెబుతాను. పది సంవత్సరాల్లో టెక్నాలజీని అభివృద్ధి చేశామనేది వంద శాతం సార్. Globalisation is happening, the world is becoming technology-driven and Artificial Intelligence is also coming. వెస్ట్‌లో మన హైదరాబాద్ అభివృద్ధి చెందింది. అదేదో టిఆర్ఎస్ వచ్చి, కెటిఆర్ వచ్చి, కెసిఆర్ వచ్చి అభివృద్ధి చేశారనేది కాదు సార్. Its a part of the Government, ఆరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రింగ్‌రోడ్డు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. ఎయిర్‌పోర్ట్ కూడా వై.ఎస్.ఆర్. గారు ఉన్నప్పుడే వచ్చింది. Part of లో అభివృద్ధి జరిగింది.

7.10 రా. నేను మీకొక బెస్ట్ ఎగ్జాంపుల్ చెప్తాను సార్. I am coming from Yellareddy, a very backward rural constituency. నేను మొన్న ఒక ఎమ్మెల్యేగా కారులో వెళ్తున్నాను. మా దగ్గరి గాంధారి మండలంలో ఒక తాండా నుండి వచ్చిన ట్రైబ్స్ అక్కడ మీసేవ కేంద్రం ముందు భోజనం చేస్తున్నారు సార్. నేను అడిగాను, మీరు ఎందుకు ఇక్కడ తింటున్నారు? అని. మేము పొద్దున్నే వచ్చాము, మా ఇంట్లో చనిపోయిన్రు, ఇన్సూరెన్స్ రావాలంటే డెత్ సర్టిఫికేట్ అడుగుతున్నారని చెప్పారు. మేము మీసేవ ఆపరేటర్‌ని పిలిపించాము. ఏమైంది? ఎందుకిస్తలేవు బాబూ? అనంటే, 7 గంటల నుండి సర్వర్ డౌన్ ఉంది సార్ అని చెప్పాడు. This is the infrastructure. పది సంవత్సరాల నుండి వీళ్ళు డెవలప్ చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సార్. టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాడు కదా సార్, కేటిఆర్. I wish KTR is here. I would have questioned. ఈరోజు మనకున్న కెపాసిటీ, అంటే టెన్ ఇయర్స్‌లో, మేమెప్పుడొచ్చాం సార్? మా ఐ.టి. మినిస్టర్ గారొచ్చి పద్నాలుగు నెలలవుతోంది. In 10 years, you have not developed the technology. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడుతోంది. మేము టెక్నాలజీ డెవలప్ చేశామని నేను మొన్నొక స్టేట్‌మెంట్‌లో చూశాను. మరి ఈరోజు మనం పూర్‌పీపుల్‌ని డెవలప్ చేయలేకపోతే, 60% – 70% of Telangana is a remote place Sir. పూర్‌పీపుల్ ఉన్నారు. Young India Skills University & Youn India Integrated Residential Schools, which is again a unique concept, రూ.200 కోట్లతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తోంది.

ముఖ్యంగా మనం ఈరోజు చెప్పుకోవలసింది, ensuring social justice and equal opportunities. 42% BC reservation ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఔట్‌రైట్‌గా అనౌన్స్ చేయడం జరిగింది, which is a biggest thing happened Sir. అది 42% సార్. ప్రజలు చూస్తున్నారు సార్, 42 శాతం బీసీలకి, మళ్ళా ఎస్సీ వర్గీకరణ అనేది, that is another milestone for the Congress Party Sir.

అధ్యక్షా, ఈరోజు మనం ఇండస్ట్రీ సర్వీసెస్ గురించి మాట్లాడుతున్నాం. నిన్ననే మా ఐ.టి. మినిస్టర్ గారు జి.సి.సి. సెంటర్‌ని (Global Capability Centre) లాస్ట్ నైట్ ఓపెన్ చేశారు. వాళ్ళ ఫ్రెండ్ అతను. ఈరోజు not only technology ఈరోజు ఫార్ములా వస్తోంది, సెమీకండక్టర్స్ పరిశ్రమలు వస్తున్నాయి. హయ్యస్ట్ జి.సి.సి.లు మొత్తం ఇండియాలో ఈరోజు తెలంగాణకు వస్తున్నాయి. ప్రైడ్‌గా చెప్తున్నాను. 14 నెలల్లో ఇది కాంగ్రెస్ పార్టీ చేసింది, ఈ Global Capability Centres (GCC). మరి వాళ్ళన్నారు, ఇప్పుడేం ఇండస్ట్రీలు వస్తలేవు, వెళ్ళిపోతున్నాయి, బెంగళూరుకి వెళ్ళిపోతున్నాయని మాట్లాడారు కదా! సార్. ఈరోజు హయ్యస్ట్ జి.సి.సి. లు వచ్చింది తెలంగాణాకు సార్, నేను ఆన్ రికార్డ్ చెప్తున్నాను సార్. Please note that point Sir.

Now a days, Micro, Small and Medium Enterprises (MSMEs) play a major and critical role in the Industry because, they are the one who build the economy. ఈరోజు మా ఐ.టి. మినిస్టర్ గారు ఎం.ఎస్.ఎం.ఈ. ల గురించి స్పెషల్ కాన్ఫరెన్స్‌లు పెట్టి, వాళ్ళతో మీటింగులు పెట్టి how do we operate MSMEs అని చేస్తున్నారు. In 10 years, I have not seen even a single conference or a meeting on MSMEs. వారు ఐ.టి. మినిస్టర్‌గా ఆరోజున్నారు.

World Economic Forum Sir. అంటే, ఆయన ఐ.టి. మినిస్టరు, కేసీఆర్ ఉన్నప్పుడే ఐ.టి. ఉంది, ఇప్పుడు లేదు అన్నట్లుగా ఒక పర్సెప్షన్ బిల్డ్ చేసినారు కదా సార్, మరి టెక్నలాజికల్ డేటా చూస్తే, వరల్డ్ ఎకానమీలో టూ రౌండ్స్ మనకి ఇన్వెస్ట్‌మెంట్స్ చేసినారు సార్. ఐ.టి. మినిస్టర్ గారూ, సీఎం గారూ ఇద్దరూ వెళ్ళినప్పుడు, in the first round we have secured investments of Rs. 48,000 Crores approximately and Rs. 1.78 lakh Crores worth of investments in the second round totaling to Rs. 2.2 lakh crores which is the highest in the entire 10 years of their tenure.

టూరిజం గురించి మాట్లాడితే, ఈరోజు "Unlocking the Telangana's Tourism. In their 10 years of tenure, they have not even created a Policy or a Document on Tourism. అసలొక డాక్యుమెంట్ కూడా, ఒక పాలసీ కూడా లేదు సార్. On an average growth of tourism world wide is around 16-18%. In India the rate of growth of Tourism is 11% where as in Telangana during the last 10 years, it is only 6.8% which means we have not even achieved our country's average growth rate in this sector. This is the

real data. అంటే, వీళ్ళు మాట్లాడతారు, పదేళ్ళలో బ్రహ్మాండమైన గ్రోత్ జరిగిందన్నారు కదా! సార్. మరి మనదగ్గర టూరిజంకు ఏమి తక్కువున్నాయి సార్? మా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో త్రిలింగేశ్వర స్వామి టెంపుల్ ఉన్నది, ఇంకా టెంపుల్స్ ఉన్నాయి, బ్యూటిఫుల్ కొండగట్టు ఉన్నది, మక్తల్‌లో beautiful tourism places ఉన్నాయి. కాకతీయులు వెయ్యేళ్ళ క్రితం బిల్డ్ చేసిన టెంపుల్స్ ఉన్నాయి. మరి, టూరిజం పాలసీ కాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ got the Tourism Policy. మొన్ననే కేబినెట్ అప్రూవల్ కూడా అయిపోయింది. మరి అదొక్కసారి కూడా నోట్ చేసుకోండి సార్, వీళ్ళు టూరిజం గురించి మాట్లాడుతున్నారు.

టూరిజంలో different tourisms ఉన్నవి సార్, Temple Tourism, Spiritual Tourism, Wellness Tourism, Tribal Tourism, Medical Tourism. For Medical Tourism, absolutely Telangana is a Hub. అపోలో హాస్పిటల్ దగ్గర గానీ, ఇంకో దగ్గర గానీ మీరు చూస్తే, ఆఫ్రికా నుంచి, సూడాన్ నుంచి, సౌత్‌ఆఫ్రికా వంటి దేశాల నుంచి మన దగ్గరకు వస్తున్నారు. Telangana is becoming another big Hub for Medical Tourism.

We are spreading IT Hubs not only in Hyderabad but also in districts and remote areas.

Hon'ble Governor had given a statement yesterday on Strengthening Land Governance.

"In a landmark move to streamline land administration and ensure land security for all citizens, my Government has introduced the Bhu Bharathi Act. This transformative legislation is designed to mitigate land disputes, enhance transparency in land records and protect rightful ownership. By leveraging modern technology and digital mapping, the Act will provide a robust legal framework to secure land rights and facilitate hassle-free transactions. In addition to land reforms, my Government has drawn up plans to reinstate the Village Revenue system".

సార్, ఇంతకుముందు అక్బర్ గారు మాట్లాడుతూ చెప్పారు, బీఆర్ఎస్ ధరణి వల్ల ఓడిపోయిందని చెప్పారు. నేను ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నాను సార్. ధరణిలో ఎన్ని అన్యాయాలు జరిగినాయంటే, పేద ప్రజలని పట్టి పీడించారు. నాదగ్గర ఎన్నో రికార్డులున్నాయి. ఈ రికార్డు కూడా ఒకటిస్తాను సార్. ఎంత అన్యాయమంటే, నా నియోజకవర్గంలోని రామారెడ్డి మండలం మోషంపూర్‌లో రాజేందర్ గౌడ్ అనే వ్యక్తి దగ్గర, ఆరోజు అన్యాయంగా, ఆయన భూమే ఉంటే, తీసేసి, ధరణిలోకి తీసేసుకుని ఛేంజ్ చేసుకున్నారు సార్. ఇదీ వీళ్ళు చేసిన భూదందా, భూస్కామ్ సార్. రిచ్ పీపుల్ దగ్గర కాకుండా, పూర్ ఫార్మర్స్ దగ్గర తీసుకున్నారు. మరి ఈ దరిద్రాన్ని... ఈరోజు నా కొలీగ్ ఎమ్మెలేలున్నారు, మినిస్టర్స్ ఉన్నారిక్కడ, మా టీం అంతా ఉంది. అందరికీ కూడా రోజు పొద్దున్న లేస్తే, మాకివే ప్రాబ్లమ్స్. అన్యాయంగా లాక్కున్నారు సార్. This is the best example Sir. ఇది రామారెడ్డి మండలంలోది. ఇట్లాంటివి.., పాపం వాళ్ళు లెటర్లు రాశారు సార్. వాళ్ళు తట్టుకోలేక, వాళ్ళేమీ చేయలేక నాకు లెటర్లు రాస్తున్నారు. అంత దరిద్రమైన మోడల్ సిస్టమ్‌ని తయారు చేసిను, టెక్నాలజీని తయారు చేసిను. ఈరోజు దాన్ని పొడగొట్టి, భూభారతిని తీసుకొచ్చి, new technology with new modern Modules తీసుకొచ్చి, ఉగాదికి ఓపెన్ అవుతుందని మా రెవిన్యూ మినిస్టర్ గారు చెప్పారు.

అంటే, కాంగ్రెస్ పార్టీ ఏంచేసింది? ఏం చేసిందని కేటీఆర్ అడుగుతున్నాడు కదా! సార్, కేసీఆర్ అడుగుతున్నాడు కదా! కేసీఆర్ అక్కడ కూర్చుండి, మొత్తం అయిపోయింది, కాంగ్రెస్ పార్టీ ఖతం అయిపోయింది, ఏమీ కాలేదు, ఇయాల ప్రజల్లో బాగా వ్యతిరేకత వచ్చింది... యాడొచ్చింది సార్? వ్యతిరేకత. ఎందుకాశపడుతున్నాడు సార్, కేసీఆర్. ఏమయింది? పది సంవత్సరాలుగా మాట్లాడుతున్నావు కదా! కేటీఆర్ మాట్లాడుతున్నావు కదా. ఇయాల ప్రజలకు తెలుస్తలేదా సార్? ధరణిలో ఎన్ని మోసాలు జరిగినాయి? లక్ష కోట్లు సంపాదించింది, ఒక్క ఫ్యామిలీ. నలుగురు కలిసి, మొత్తం ఫ్యామిలీ కలిసి, ఇయాల మీ అఫిడవిట్లో... ఎట్ల పెరిగినాయి సార్? ఎక్కడ్నుంచి వచ్చినయి సార్ మీకు ఆస్తులు? ల్యాండ్స్ ఎక్కడొచ్చినయి? ఎన్ని కంపెనీస్‌లో సంపాదించిను? మీరు ఏ బిజినెస్‌లు చేసినని జెప్పి నేనియాల కేటీఆర్‌ని, హరీష్‌ని అడుగుతున్నా. నువ్వేమి బిజినెస్ చేసినావు సార్? ఈరోజు హరీష్‌రావు మాట్లాడతా ఉన్నడు, కేటీఆర్ మాట్లాడతా ఉన్నడు, మొత్తం స్కాములైపోయినయి, కమీషన్లయిపోయినయి..., ఎక్కడ

కమీషన్లయినయి సార్ ఇయాల? పద్నాలుగు నెలల్లోనే కమీషన్లయినయా సార్? పది సంవత్సరాలలో మీరు చేసిన భూస్కామ్‌లు, భూదందాలు... హిస్టరీ సార్. It will be a record in the country. లక్ష కోట్ల స్కామ్ చేసింది సార్ ఈ ఫ్యామిలీ, ఈ నలుగురూ కలిసి.

ఈ భూదందాలు చేసుకుని, ధరణిని చేసి..., ఆ ధరణిని కూలగొట్టింది ఇయాల కాంగ్రెస్ పార్టీ. ఇయాల ప్రజలు హర్షిస్తున్నారు సార్. ఉగాది రోజు భూభారతి స్టార్ట్ చేస్తున్నాం సార్, న్యూ టెక్నాలజీతోని. ఏదైతే పద్దెనిమిది మాడ్యూల్స్‌తో పీక్కుతిన్నారు కదా సార్? ఆ పద్దెనిమిది మాడ్యూల్స్‌ని వ్యానిష్ చేసి, తగ్గించి నాలుగు మాడ్యూల్స్‌కి తీసుకొచ్చి ఈరోజు భూభారతిని కాంగ్రెస్ పార్టీ చేస్తోంది సార్. అది మైల్‌స్టోన్. అదే గవర్నరు స్టేట్‌మెంట్‌లో మాట్లాడడం జరిగింది సార్. మన తెలంగాణ ఫార్మర్స్ అంతా కూడా ల్యాండ్ మీదున్నారు.

ఇప్పుడు, coming to Future City Sir. Future City గురించి కూడా నిన్న కామెంట్ చేశారు సార్. ఫ్యూచర్ సిటీ అనేది.., నిన్న మా ఐ.టి. మినిస్టరు గారితోనే నేనున్నాను. లార్డ్ ఆఫ్ అమెరికన్ వాళ్ళు నిన్న వచ్చారు. ఏ.ఐ. సిటీ 200 ఎకరాలలో చేస్తున్నామని మా ఐ.టి.మినిస్టర్ గారు అనౌన్స్ చేయగానే, వాళ్ళ మొహంలో ఆనందంగానీ..., చప్పట్లు గానీ... ప్రత్యక్షంగా నేను చూశాను సార్, ఆ జి.సి.సి. సెంటర్‌లో. AI City in 200 Acres is the most innovative thinking which never happened before ఎంటైర్ ఇండియాలో గానీ, మొత్తం వరల్డ్‌లో గానీ తీసుకుంటే, ఎక్కడా కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు డెడికేటెడ్ 200 ఎకరాలు..., చేసింది మా ఐ.టి. మినిస్టర్ గారు, మా సీఎం, మా పార్టీ, మా ప్రభుత్వమని నేను చెప్తున్నాను.

7.20 రా. నెట్ జీరో అనే కాన్సెప్టే లేదు సార్. ఇవాళ రింగ్ రోడ్డు డెవలప్ చేసింది కాంగ్రెస్ పార్టీ. అదే కాంగ్రెస్ పార్టీ RRRను కూడా డెవలప్ చేస్తా ఉన్నది. Between Outer Ring Road and RRR this 30,000 acres of ఫ్యూచర్ సిటీ వస్తా ఉంది, total 765 sq. km.తో 56 గ్రామాలతో, 7 మండలాలలో ఇది AI City నో, ఫార్మా..సార్.. ఈరోజు GPUs వచ్చినాయి. వీడియో స్ట్రీమింగ్ వచ్చింది. కోవిడ్ తరువాత data utilization ఎక్కువైపోయింది. ఈరోజు GPCs రావాలంటే, semi conductor chips రావాలంటే semi conductors is the future because GPUs are the future. మొదలు మన తెలంగాణ ప్రభుత్వం thought about GPUs. ఈరోజు Pharma City తోబాటు, Semiconductor City కూడా తీసుకురావాలన్న ఆలోచన తీసుకువచ్చింది. Next 25 years generation కి ఆ GPU కాన్సెప్ట్‌ని future is about GPUs, Graphical Processing Unit, it is not anymore CPU Sir, it was CPU before, but now it is a GPU. ఆ GPU concept think చేసిన మొదటి ప్రభుత్వం భారత దేశంలో మన తెలంగాణ ప్రభుత్వం. అది కేటీఆర్‌కి కనిపిస్తలేదా అని నేను అడుగుతున్నాను. మరి semiconductor.. ఏమి చేస్తలేరు, ఏమి డెవలప్‌మెంట్ అవుతలేదు, కంపెనీలు వెళ్ళిపోతున్నాయి, అంటున్నారు. కంపెనీలు వస్తున్నాయి, పోతలేవు. కేటీఆర్.. ఇంకా psychological problems తో depressionలో ఉన్నావు. నీకు అర్థమవుతలేదు. నువు GPU కాన్సెప్ట్.. కంపెనీలు పోతలేవు బాస్. Companies are coming. I wish KTR would have been here. ఇప్పుడు దాని గురించి మాట్లాడను. ఈరోజు the strategic initiatives like the AI City and enhanced digital infrastructure will ensure that Telangana emerges as a beacon of modernity of opportunity. As we move forward, our unwavering dedication to democracy… Sir, this is the future because we are building the future city for this new generation. Upcoming new emerging technologies ఒక future city లాగా తయారు చేస్తున్నాం. ఏదైతే Financial district ఆరోజు రాజశేఖర్ రెడ్డిగారు డెవలప్ చేశారో, ఈరోజు 4th City develop అవుతోంది సార్, ఇది కాంగ్రెస్ పార్టీ. ఈరోజు బీఆర్ఎస్ గురించి మాట్లాడితే, మిషన్ భగీరథ, నాది ఎల్లారెడ్డి నియోజకవర్గం, మావాళ్ళు చాలామంది ఎమ్మెల్యేస్ ఇక్కడ రూలింగ్ నుంచి ఉన్నాం. ఎంత ఘోరమంటే..నేనివాళ 400 బోర్లు కొట్టినా.. పొద్దున 06.00 గంట్లకు లేస్తే బోరు కావాలి సార్.. అంటే..నువు చేసింది మిషన్ భగీరథ కమిషన్ భగీరథలాగా రూ. 44 వేల కోట్లు పెట్టి ఇవాళ గరీబోడు ఏమి అడుగుతున్నాడు, వజ్రాలు అడుగుతున్నాడా? బంగారం అడుగుతున్నాడా? నెక్లెసులు అడుగుతున్నాడా? ఊర్లలోకి మేము

ఎమ్మెల్యేలం పోతే, వారేమడుగుతున్నారు they are asking water. That is the basic need of a human being to live. వాళ్ళేమడుగుతున్నారు? మూడు అడుగుతున్నారు. ఇవాళ ప్రజలేమడిగారు? పది సంవత్సరాల బంగారు తెలంగాణ అని చెప్పి ఒక marketing word చేశారు కదా? ఎక్కడ బంగారు తెలంగాణ? మన్ను తెలంగాణ ఎక్కడ బంగారు తెలంగాణ. ఇవాళ గరీబోడు అడిగేదేమడుగుతున్నాడు? మూడు అడుగుతున్నాడు..తినడానికి మూడు పూట్ల తిండి అడుగుతున్నాడు. తాగడానికి మంచినీళ్ళు అడుగుతున్నాడు. ఉండడానికి ఇళ్ళు అడుగుతున్నాడు. వాళ్ళడిగేదేమిటి? పది సంవత్సరాలలో మీరది చేయలేదు. పది సంవత్సరాలలో మీరు చేయలేదు. ఇవాళ రూరల్ ఎల్లారెడ్డిలో త్రాగడానికి నీళ్ల లేవు. ఈరోజు బీజేపీ సభ్యులు మాట్లాడుతున్నారు. 41% of the people are without homes in the country. అంటే Telangana is also a part of the country. 30% of the population have no toilets. ఇదే బీజేపీ మోడీగారు చెబుతా ఉన్నారు 25 శాతాన్ని, 25 crores of people ని poverty నుంచి బయటకు తీసుకువచ్చినామని చెబుతున్నారు కదా, మరి 84 కోట్ల ప్రజలకు ఈ దేశంలో రేషన్ ఎలా ఇస్తున్నారు? When they are out of the poverty, how you are giving ration to them? That means, 25 శాతం కాలేదు. Unemployment అలాగే ఉంది. ఈరోజు కేటీఆర్‌గానీ, కేసీఆర్‌గానీ మాట్లాడుతున్నారు. ఈరోజు every year 20 lakhs Graduates are coming out without skills. They are accumulating every year. తెలంగాణలో unemployment accumulate చేసుకుంటూ పోతున్నాం. గత పది సంవత్సరాలలో 20 లక్షల ప్రజలను accumulate చేశాం. only 1 lakh people are employed. ఈరోజు మా మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచించి, Young India Skills University అనే ఒక యూనివర్సిటీని తీసుకువచ్చారు. వీళ్ళు మాట్లాడుతారు పదేండ్లలో never thought about this. Graduates చేసుకుంటూ, engineering colleges కి ఒక ఇండస్ట్రీ లాగా, ఒక ఫ్యాక్టరీలాగా స్టూడెంట్ ఫ్యాక్టరీని చేస్తే, unemployment Telangana లాగా పది సంవత్సరాలు మీరు చేశారు. నిరుద్యోగం అని చెప్పారు, నీళ్ళు అన్నారు. నిరుద్యోగాన్ని పెంచారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ Young India Skills University అని చెప్పి మహేంద్ర ఛైర్మన్‌గారిని తీసుకువచ్చి, ఇక్కడ చేసి, ఈరోజు University కూడా start అవుతోంది సార్. అంటే, స్కిల్స్ అనేది ఈ modernization concept లో, ఈ modern world లో డిజిటలైజేషన్ కాన్సెప్ట్‌లో you have to have skills. స్కిల్స్ గురించి ఆలోచించింది కాంగ్రెస్ పార్టీ. ఇవాళ సీ.యం.గారు, మా మినిస్టర్స్ స్కిల్ యూనివర్శిటీని ప్రారంభించారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ... కాంట్రాక్టర్స్‌కు పోడు భూములు ఇచ్చారు, చాలా వరకు పోడు భూములిస్తే, ఇవాళ పొద్దున లేస్తే మా ప్రజలు గ్రామాలలో చూస్తున్నారు. పోడు భూముల కాన్సెప్ట్ తీసుకువచ్చి, ఎలక్షన్స్‌కు ముందు వాళ్ళను వేసి, మా తాండాలలో ROFR చట్టం క్రింద పోడు భూములిచ్చారు. పోడు భూములిస్తారు, పట్టాలిస్తారు. దానికి authorization, regularization లేదు. Forest వాళ్ళు వస్తారు. వాళ్ళు దున్నుకుంటే లోపల వేస్తారు. ఇది ఈ పది సంవత్సరాలు చేసింది. ఈరోజు పోడు భూముల గురించి మా ఫారెస్టు మినిస్టరు, మా రెవెన్యూ మినిస్టర్ కలిసి ఈరోజు ఆర్డరు తీసుకువచ్చి మొత్తం తెలంగాణలో first time కాంగ్రెస్ పార్టీ ప్రతి జిల్లాలో District Committeeలు వేసి, ఈరోజు ఆ problem resolve చేసింది. మీరు చేసిన పాపానికి ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రాయశ్చిత్తం చేస్తా ఉన్నది.

Education system సార్. ఇక్కడ చాలా మంది మా రూరల్ ఎమ్మెల్యేస్ ఉన్నారు. Total collapse... devastation Sir. ఎందుకంటే, నేను కూడా ఒక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలుగు మీడియం స్కూల్‌లో చదువుకొని వచ్చాను. ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు, ఆరోజుల్లో చెన్నారెడ్డిగారి నుంచి మొదలు పెడితే అప్పుడు అంజయ్యగారు ఆ టైంలో education కు 16-17 శాతం బడ్జెట్‌లో పెట్టారు. కేసీఆర్ వచ్చిన తరువాత మొత్తం Government School System చేసి, 6-7 శాతం బడ్జెట్‌లో పెట్టారు. ఇవాళ టాయిలెట్స్ లేవు. గ్రామాలలోకి పోతే మన ఊరు, మన బడి అని పెట్టారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లతో కట్టుకున్నారు. నాశనం చేశారు. రోడ్డు మీదకు తీసుకువచ్చారు. ఇవాళ Government Schools are totally collapsed. పిల్లలు అంగన్‌వాడీ స్కూల్స్‌కు పోయి,

రోడ్డు మీదుంటున్నారు ఈరోజు. అట్లాంటి వ్యవస్థను పాడగొట్టడానికే సీ.యం.గారు ఆలోచించి, International Schools తీసుకురావడం జరిగింది. ఇవన్నీ మాట్లాడుకుంటూ పోతే, ఇన్ని బీఆర్ఎస్ ఫైల్యూర్స్ yes Sir, I am concluding... బీఆర్ఎస్ ఫైల్యూర్స్‌ను పెట్టుకొని వాళ్ళు మాట్లాడుతారు. ఈరోజు నేను వంద శాతం నిన్న గవర్నర్ స్టేట్‌మెంట్ ఏదైతే ఇచ్చారో, దానికి definitely I want to give more information but I want to conclude Sir. 100% ఈరోజు ప్రజలకి ఆ perception ఎదైతే బిల్డ్ చేస్తున్నారో, చేయలేదు అని బిల్డ్ చేస్తున్నారు కదా, ఎదైతే గవర్నర్ ప్రసంగం ఇచ్చారో, వంద శాతం ప్రతిదీ unique programme తీసుకొని మేము చేస్తా ఉన్నాం. ఇండస్ట్రీస్‌గానీ, సర్వీసెస్ గానీ, మహిళలకు గానీ, యువకులకు గానీ ప్రతి సెక్టార్‌లో categorically we are working towards it. ఇవాళ ప్రతి పేదవానికి కూడా ఫలాలు అందే విధంగా, సర్వీసెస్ అందే విధంగా, కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తా ఉన్నదని చెబుతూ, తప్పకుండా వంద శాతం మా ప్రభుత్వం 14 నెలల్లో we have done a very good job. ఇంకా రానున్న కాలంలో మరింత చేయగలగాలని కోరుకుంటూ ముగిస్తున్నాను. Thank you Sir.

(హర్షధ్వానాలు)

మిస్టర్ స్పీకర్:- రేపు సెలవున్నది కాబట్టి మిగతా సభ్యులకు ఎల్లుండి అవకాశమిస్తాం. The House is adjourned to meet again at 10.00 AM on Saturday, 15th March, 2025.

(The House then adjourned at 7.29 PM to meet again at 10.00 a.m. on 15th March,2025.)

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."